తెలుగు దినపత్రిక
ninadamnews.com
నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, ఆగస్టు 6, 2026 | సంపుటి - 22 | సంచిక 309 | వెల - 7 | పేజీలు - 12 - 8
Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

హర్మూజ్ తెరవకుంటే
# అంతే సంగతులు
## మరోమారు ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరిక

**వాషింగ్టన్,ఆగస్టు5(నినాదం):**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని సాధ్యమైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తమ చర్చలు సానుకూలంగా సాగుతున్నా.. వాటిని ఆ దేశం బహిరంగంగా ఖండించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు.



▸▸వివరాలు 2లో..

# ఎట్టకేలకు దిగివచ్చిన మెటా
- ప్రధాని మోడీకి జుకర్ బర్గ్ క్షమాపణలు
- కంటెంట్‌ల బూస్ట్‌కు డబ్బులు తీసుకున్నట్లు అంగీకారం




▸▸వివరాలు 2లో..

# తుమ్మడిహట్టి పెంపులో జోక్యం చేసుకోండి
## మహారాష్ట్రను ఒప్పించే బాధ్యత తీసుకోండి

అటవీ పర్యావరణ అనుమతులపై భూపేంద్రయాదవ్‌తో చర్చ

- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌కు సిఎం రేవంత్ వినతి
- ప్రధాని మోడీని తిడితే కేసు పెట్టమని వెల్లడి
- బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు పెట్టలేదని ప్రశ్న



*తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపునకు మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కోరారు. 148 మీటర్ల ఎత్తు నిర్మాణానికి గతంలోనే ఆ రాష్ట్రం అంగీకరించిన విషయాన్ని సీఎం వివరించారు.150 మీటర్ల ఎత్తుతో నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. 150 మీటర్లకు పెంచినా ముంపు 1000 హెక్టార్లలోపు ఉంటుందని తెలిపారు.*

2

**న్యూఢిల్లీ,ఆగస్టు5(నినాదం):**

తుమ్మిడిహెట్టి నిర్మాణంతో ఎత్తిపోతల ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని వివరించారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. బుధ వారం పలువురు కేంద్రమంత్రులను సీఎం కలవనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి షెడ్యూల్ బిజీబిజీగా ఉంది.

# డొనేషన్ నిజమేనా..?
## కలకలం రేపిన నినాదం కథనం | జగిత్యాలలో ఎస్ఐ ల బదిలీలు

**(కరీంనగర్ బ్యూరో-నినాదం):**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నినాదం కథనం కలకలం రేపింది. 'మ్యారేజ్ డే అకేషన్... పోలీస్ స్టేషన్ల డొనేషన్..' పేరిట వచ్చిన కథనం పై డిపార్ట్మెంట్లో తీవ్రంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఉన్నతాధికారులు చేసిన విచారణలో డొనేషన్ నిజమే అని తేలినట్లు తెలుస్తుంది ఈ విషయమై పై స్థాయిలో అధికారులు చర్యలకు కూడా సిద్ధమైనట్టు సమాచారం ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న అధికారులు ఉన్నతాధికారులకు వివరణ ఇచ్చేందుకు కూడా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది.




### ఈ బదిలీలు అందుకేనా..?

జగిత్యాల జిల్లాలో ముగ్గురు ఎస్ఐలు బదిలీ అయ్యారు. డీసీఆర్‌బీలో విధులు నిర్వహిస్తున్న ఎన్. సదాకర్‌ను ధర్మపురి పోలీస్ స్టేషన్ ఎస్ఐ-1 గా నియమించగా, ప్రస్తుతం ధర్మపురి ఎస్సై గా ఉన్న మహేష్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. జి.శ్యాంరాజ్‌ను కోరుట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా నియమిస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్(ఐపీఎస్) ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగిన ఈ 'డొనేషన్' వ్యవహారానికి జగిత్యాల జిల్లాలో బదిలీ అయిన ఎస్ఐలకు ఏమైనా సంబంధం ఉందా అని ప్రజలు చర్చించు కుంటున్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో.. అనగానే జగిత్యాలలో హడావిడి ట్రాన్స్ఫర్ల వెనుక మర్మం ఏమిటి అనేది తేలాల్సి ఉంది.

# సిఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన
## షరతులతో అనుమతిచ్చిన ఎసిబి కోర్టు

**హైదరాబాద్,ఆగస్టు5(నినాదం):**

2

సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ ప్రత్యేక కోర్టు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం, ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు యుకే, అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో పర్యటించేందుకు అనుమతించింది. ఇందుకోసం కోర్టు కస్టడీలో ఉన్న ఆయన పాస్‌పోర్టులను తాత్కాలికంగా విడుదల చేయాలని ఆదేశించింది. రాష్టానికి పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో విదేశీ పర్యటన చేపడుతున్నట్లు రేవంత్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పాస్‌పోర్టులను తాత్కాలిక కస్టడీకి ఇవ్వడంతో పాటు విదేశీ ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ



- నో అబ్జెక్షన్ ఫైర్ సర్వీస్ పత్రాలు ఇంటర్ బోర్టుకు సమర్పణ
- 8 ఇంటర్ కాలేజీలపై చర్యలకు ఆదేశం

▸▸వివరాలు 2లో..

# తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులు రద్దుచేసే కుట్ర
## గోదావరి రివర్ బోర్టు ఎజెండాలో ఎపికి అనుకూల నిర్ణయాలు
- 18న జరిగే భేటీ ఉన్నా ఎందుకు నోరు మెదపడం లేదు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీమంత్రి హరీష్ రావు

2



**హైదరాబాద్,ఆగస్టు5(నినాదం):**

ఒక ఉద్యమకారుడిగా ఈ పరిణామాలను చూస్తుంటే తనకు కడుపు రగులుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు ఇచ్చిన ప్రాజెక్టులు రద్దు చేయాలనే ధైర్యం ఏపీకి ఎక్కడిదని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో 7 ప్రాజెక్టులకు అనుమతులు తెస్తే.. ఆ అనుమతులు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తే, జీఆరఎంబీ ఎజెండాలో పెట్టాడు.కాళేశ్వరం, సీతారామ లాంటి 7 ప్రాజెక్టులు రద్దు చేయండి.. తెలంగాణ నోటికాడ ముక్క లాక్కొండని ప్రతిపాదించారు.

ప్రాజెక్టులకు అన్ని రకాల అనుమతులు లభించిన తర్వాత వాటిని సమీక్షించి రద్దు చేసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదని మాజీ మంత్రి, బీఆరఎస్ నేత తన్నీరు హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో సాధించిన తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేసే దిశగా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండా రూపొందుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానికి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు.

# కోడలు ఇంట్లో అత్తకు నివసించే హక్కు ఉంది
## హిమాచల్ హైకోర్టు సంచలన తీర్పు

*కోడలి ఇంట్లో అత్తగారు కూడా నివసించే హక్కు ఉంటుందని హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తన సొంత సంపాదనతో కట్టుకున్న ఇంటిలోంచి వెళ్లిపోవాలని అత్తమామలకు కోడలి ఆదేశించడంతో బాధిత అత్తగారు గృహ హింస కింద కేసు పెట్టింది.*

▸▸వివరాలు 2లో..




# జాతీయ రహదారులపై తగ్గిన ప్రమాదాలు
## దాదాపు 4 శాతం తగ్గిందన్న కేంద్రమంత్రి గడ్కరీ



**న్యూఢిల్లీ,ఆగస్టు5(నినాదం):**

జాతీయ రహదారులపై ప్రమాదాల తగ్గినట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. కోవిడ్ తర్వాత నేషనల్ హైవేలపై మరణాల సంఖ్య దాదాపు 4 శాతం తగ్గిందని బుధవారం పార్లమెంటులో వెల్లడించారు. హైవేలపై యాక్సిడెంట్స్ లలో చనిపోయే వారి సంఖ్య 2025లో 62 వేల 122 కు తగ్గినట్లు చెప్పారు. 2024లో 64 వేల 772 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతే.. 2023లో 63 వేల 112 మంది చనిపోయినట్లు తెలిపారు. ప్రతి ఏటా మరణాల సంఖ్య పెరుగుతూ వస్తుండేదని.. కానీ కరోనా తర్వాత తొలిసారి 2025లో మృతుల సంఖ్య తగ్గినట్లు చెప్పారు. అదే సమయంలో 2025లో రోడ్డు యాక్సిడెంట్ల సంఖ్య 5.30 శాతం పెరిగినట్లు చెప్పారు.

▸▸తరువాయి 2లో..




# తెలంగాణలో డయల్ 112 సేవలు ప్రారంభం
- పోలీస్,ఫైర్, అంబులెన్స్‌కు ఇక ఒక్కటే నంబర్
- సేవలను ప్రారంభించిన డిజిపి సివి ఆనంద్

2 వివరాలు

# 22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు
- కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు
- అర్హులైన వారి హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
- 22ఏ దరఖాస్తులు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలి
- కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు

2 వివరాలు



జార్ఖండ్ నిరుద్యోగులకు
# సిజెపి మద్దతు
- దేశంలో ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తాం
- రాజకీయ పార్టీగా మారే ఆలోచన లేదు
- సిజెపి నేత అభిజిత్ దీప్కే స్పష్టీకరణ




▸▸వివరాలు 2లో..

# ఇంటర్ కాలేజీలకు ఎన్‌వోసి తప్పనిసరి
- ఎన్‌వోసిలను పరిశీలించగా నకిలీవని తేలింది
- వీటిపై విచారణ కొనసాగుతుందన్న బోర్డు సెక్రటరీ




▸▸వివరాలు 2లో..

# ఎట్టకేలకు దిగివచ్చిన మెటా




**న్యూఢిల్లీ,ఆగస్టు5(నినాదం):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంబంధించిన వీడియో తొలగింపుపై మెటా దిగొచ్చింది. ఈ మేరకు మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్.. ప్రధాని మోదీకి బహిరంగ క్షమాపణలు చెప్పారు. సీఎసఏఎమ్, డీప్‌ఫేక్ కంటెంట్ వ్యాప్తిపై విచారం వ్యక్తం చేసిన మెటా.. కొన్ని రకాల కంటెంట్‌ను బూస్ట్ చేయడానికి భారీగా డబ్బులు తీసుకున్నట్లు అంగీకరించింది. అంతే కాకుండా తమ ప్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన పొరపాట్లను కూడా అంగీకరించింది. ప్రధాని మోదీకి సంబంధించిన జులై 23 నాటి వీడియోను తొలగించడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని మెటాను పార్లమెంటరీ కమిటీ బుధవారం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం సహా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మూడు రోజుల అల్టిమేటం జారీ చేసింది. ఈ మేరకు దిగొచ్చిన మెటా.. మోదీకి క్షమాపణలు చెప్పింది. ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ పోస్టు తాత్కాలికంగా తొలగించిన వ్యవహారం మెటాకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం సమన్లు జారీ చేయడంతో మెటా గ్లోబల్ బృందం బుధవారం కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ ఉన్నతాధికారులతో సమావేశమైంది. దాదాపు 45 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మెటా గ్లోబల్ వ్యవహారాల అధికారి జోయెల్ కాప్లన్ నేతృత్వంలోని బృందం ఐటీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్‌తో సమావేశమైంది. అలాగే కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కూడా మెటా బృందం కలిసింది. జూలై 23న ప్రధాని నరేంద్ర మోదీ యువతను ఉద్దేశించి పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పిన వీడియోను ఫేస్‌బుక్ కొంతసేపు పరిమితం చేసింది. అనంతరం అది సాంకేతిక లోపం వల్ల జరిగిందని మెటా వివరణ ఇచ్చి పోస్టును పునరుద్ధరించింది. అయితే ఈ వివరణను కేంద్ర ప్రభుత్వం సరిపోదని స్పష్టం చేసింది. సమావేశంలో ప్రధాని పోస్టు వ్యవహారంతో పాటు ఇన్‌స్టాగ్రామ్‌లో పిల్లలపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్, ప్రకటనలు, కృత్రిమ మేధతో రూపొందించిన తప్పుడు సమాచార నియంత్రణ వంటి అంశాలపై కూడా కేంద్రం ప్రశ్నలు సంధించింది. ప్రముఖ వ్యక్తుల ధృవీకరించిన ఖాతాల్లోని పోస్టులను తొలగించే ముందు మరింత భద్రతా వ్యవస్థ ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. మెటా అల్గోరిథమ్ ఎలా పనిచేస్తోంది? పోస్టులు ఏ ప్రాతిపదికన తొలగించబడుతున్నాయి? భారత చట్టాలకు అనుగుణంగా వ్యవస్థ ఎలా పనిచేస్తుంది? వంటి అంశాలపై కూడా ప్రభుత్వం వివరణ కోరింది. దేశ భద్రత, ప్రజా శాంతి వంటి అంశాలకు సంబంధించిన విషయాల్లో సోషల్ మీడియా వేదికలు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ వీడియో తొలగింపును తీవ్రంగా పరిగణించిన పార్లమెంటరీ స్థాయి సంఘం మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. నిర్దేశిత గడువులో స్పందించకపోతే భారతదేశంలో మెటాకు లభిస్తున్న 'సేఫ్ హార్బర' రక్షణను పునఃపరిశీలించే అవకాశం ఉందని హెచ్చరించింది. సోషల్ మీడియా సంస్థలు భారత చట్టాలను పూర్తిగా పాటించాల్సిందేనని కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా మెటా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రం ఆదేశించినట్లు సమాచారం.

## తుమ్మడిహట్టి పెంపులో జోక్యం చేసుకోండి

కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో.. సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రహదారులకు శాఖాపరమైన అనుమతులపై కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. పాలమూరు`రంగారెడ్డి, సీతమ్మ సాగర్, ఎసఆర్వీ ఆర్ డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు పాల్గొన్నారు. ఇకపోతే ప్రధాని మోదీని తిడితే భాజపా రాష్టాల్లో ఒక్క కేసు అయినా పెట్టారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధానిని దూషిస్తే తమ ప్రభుత్వం కేసు నమోదు చేసిందని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఒక డీఎస్పీని బదిలీ చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని.. అధికారిని బదిలీ చేయడం ప్రభుత్వానికి ఉన్న అధికారమని పేర్కొన్నారు. తన పరిధిలో ఉంది కాబట్టే బదిలీ చేశానని చెప్పారు. భాజపా నేతలు కూడా అసభ్యంగా దూషిస్తున్నారని సీఎం విమర్శించారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ

**హైదరాబాద్,ఆగస్టు5(నినాదం):**
హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. దాదాపు ఎనిమిది ప్రైవేటు కాలేజీలు.. రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేశాయి. హైడ్రా పేరును దుర్వినియోగం చేస్తూ నకిలీ ఫైర్ ఎన్‌వోసీలను సృష్టించిన కళాశాలలు.. వాటిని ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పించాయి. ఈ విషయం గుర్తించిన అధికారులు దీనిపై విచారణ చేపట్టగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ చేసినట్లు నిర్ధారించారు. దీంతో నకిలీ పత్రాలు సమర్పించిన ఎనిమిది ప్రైవేట్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే ఈ ఘటనపై లేక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఫోర్జరీ, నకిలీ పత్రాల సృష్టి తదితర కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హైడ్రా పేరుతో నకిలీ ఫైర్ నో అబజెక్షన్ సర్టిఫికెట్లు సృష్టించి ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పించిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు గుర్తించిన అధికారులు 8 ప్రైవేటు జూనియర్ కాలేజీలపై కేసు నమోదు చేశారు. ఈ పత్రాల ఆధారంగా గుర్తింపు పొందేందుకు ప్రయత్నించినట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఫిర్యాదు చేయడంతో లేక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తులో తెల్లాపూర్, చిక్కడపల్లి, ఎసఆర్ నగర్, మెహిదీపట్నం, బర్కత్‌పురా ప్రాంతంలోని 8 ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు ఈ ఫోర్జరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఆయా కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డుకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఇదే తరహాలో సమర్పించిన మరో 60 ప్రైవేటు కాలేజీ ఫైర్ ఎనఓసీలను కూడా అధికారులు స్క్రూటినీ చేస్తున్నారు. వాటి ప్రామాణికతపై విచారణ కొనసాగుతోందని, దర్యాప్తులో మరిన్ని అక్రమాలకు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## సిఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన

దీనిపై విచారణ జరిపిన ఏసీబీ కోర్టు పిటిషన్‌ను పాక్షికంగా అనుమతించింది. విదేశీ పర్యటనకు అనుమతి ఇస్తూనే కోర్టు పలు షరతులు విధించింది. లక్ష వ్యక్తిగత బాండ్‌తో పాటు ఒక ష్యూరిటీ సమర్పించాలని ఆదేశించింది. విదేశీ పర్యటనకు సంబంధించిన పూర్తి ప్రయాణ వివరాలు, అక్కడ బస చేసే చిరునామాలు, సంప్రదింపు ఫోన్ నంబర్లు కోర్టుకు అందజేయాలని పేర్కొంది. అలాగే, సెప్టెంబర్ 18లోగా పాస్‌పోర్టులను తిరిగి కోర్టులో జమ చేస్తానని అఫిడవిట్ దాఖలు చేయాలని రేవంత్ రెడ్డిని ఆదేశించింది. ఆ అఫిడవిట్ సమర్పించిన అనంతరం ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారికి లేఖ రాసి పాస్‌పోర్టులను తాత్కాలికంగా అప్పగించాలని కోర్టు ఆదేశాల్లో పేర్కొంది.

## కోడలు ఇంట్లో అత్తకు నివసించే హక్కు ఉంది

**సిమ్లా,ఆగస్టు5(నినాదం):**
కోడలి ఇంట్లో అత్తగారు కూడా నివసించే హక్కు ఉంటుందని హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తన సొంత సంపాదనతో కట్టుకున్న ఇంటిలోంచి వెళ్లిపోవాలని అత్తమామలకు కోడలి ఆదేశించడంతో బాధిత అత్తగారు గృహ హింస కింద కేసు పెట్టింది. విచారణ సందర్భంగా ఇల్లు కోడలి పేరు మీద ఉన్నప్పటికీ.. అక్కడ నివసించే హక్కు అత్తగారికి కూడా పూర్తిగా ఉంటుందని న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. మండి జిల్లాల్లోని రామ్‌నగర్‌కు చెందిన వ్యక్తితో 2013, మే నెలలో వివాహం జరిగింది. 2014 వరకు అత్తమామలతోనే కోడలి నివసించింది. అయితే ఇంతలో వివాదాలు తలెత్తడంతో అత్తమామలను ఇంట్లో నుంచి గెంటేసింది. 2025, నవంబర్ 7న ఇంట్లో నుంచి పంపేసి అదెకు ఇచ్చేసింది. దీంతో అత్తగారు గృహ హింస కేసు పెట్టింది. అయితే తన సొంత సంపాదనతో నిర్మించుకున్న ఇల్లు అని దిగువ కోర్టులో కోడలు పిటిషన్ వేసింది. అయితే ఈ పిటిషన్‌ను న్యాయమర్తి రాకేష్ కాంతాలా విచారించి కొట్టేశారు. ఉమ్మడి ఇంట్లో అత్తగారికి హక్కు ఉంటుందని తెలిపింది. అయితే కోడలిపై అత్తగారు పెట్టిన గృహ హింస కేసు తాజాగా హైకోర్టులో విచారణ రాగా.. కోడలి ఇంట్లో అత్తగారికి నివసించే హక్కు ఉంటుందని.. ట్రయల్ కోర్టు తీర్పును సమర్థించింది. ఇరుపక్షాలు కలిసి నివసించినప్పుడు అందరికీ హక్కులు ఉంటాయని తెలిపింది. అత్తమామలు బయటకు పంపేసి అదదెకు ఇవ్వడం ఏ మాత్రం సరైందని కాదని పేర్కొంది. గృహ సంబంధంలో నివసిస్తున్న ప్రతి మహిళకు, ఆమె కుమార్తె, సోదరి, భార్య, కోడలు, అత్త అయినా సరే.. ఉమ్మడి గృహంలో నివసించే చట్టపరమైన హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. ఇల్లు కోడలి పేరు మీద ఉన్నప్పటికీ.. అక్కడ నివసించే హక్కు అత్తగారికి ఉంటుందని హైకోర్టు తేల్చి చెప్పింది.

## జాతీయ రహదారులపై తగ్గిన ప్రమాదాలు

అంటే 5.13 లక్షల యాక్సిడెంట్స్ జరిగినట్లు చెప్పారు. సరాసరిగా గంటకు 21 మంది చనిపోయినట్లు వెల్లడించారు. నేషనల్ హైవేస్ పై 2025లో లక్షా 43 వేల 526 ప్రమాదాలు జపగగా.. ఈ ఏడాది జులై 27 వరకు 77 వేల 234 ప్రమాదాలు జరిగినట్లు చెప్పారు. జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాల్లో తమిళనాడులో ఎక్కువగా జరుగుతున్నట్లు గడ్కరీ చెప్పారు. 71 వేల 387 యాక్సిడెంట్స్ తో తమిళనాడులో ముందంజలో ఉన్నట్లు చెప్పారు. అదేసమయంలో రోడ్డు ప్రమాద మృతులలో ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. 2025లో ఆ రాష్ట్రంలో 27 వేల 550 మంది చనిపోయినట్లు గణాంకాలు పార్లమెంటుకు తెలిపారు.

## ఇంటర్ కాలేజీలకు ఎన్‌వోసి తప్పనిసరి

హైదరాబాద్,ఆగస్టు5(నినాదం): ఇంటర్మీడియట్ కాలేజీలకు ఎన్‌వోసి కంపల్సరీ చేశామని ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ అభిలాష అభినవ్ తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డుకు వచ్చిన కొన్ని ఎన్‌వోసి లను హైడ్రాతో సంప్రదించి పరిశీలించగా, కొన్ని సర్టిఫికెట్లు బోగస్‌గా ఉన్నట్లు గుర్తించామన్నారు. హైడ్రాకు వచ్చిన దరఖాస్తుల వివరాలు ఇంటర్మీడియట్ బోర్డుకు అందడంతో నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చిందని ఆమె చెప్పారు. ప్రస్తుతం ఫేక్ ఎన్‌వోసిల వ్యవహారంపై విచారణ కొనసాగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత ఎన్ని నకిలీ సర్టిఫికెట్లు సమర్పించారనే విషయం స్పష్టమవుతుందని తెలిపారు. నకిలీ ఎన్‌వోసి ల విషయంలో హైడ్రా, ఇంటర్మీడియట్ బోర్డు సీరియస్‌గా ఉన్నాయని అభిలాష అభినవ్ వెల్లడించారు. ఈ వ్యవహారంపై ఇంటర్మీడియట్ బోర్డు స్థాయిలో అంతర్గత విచారణ కూడా చేపడుతున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫేక్ ఎన్‌వోసి ల వ్యవహారంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసింది. కాలేజీల అనుమతులకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు ఏవైనా సందేహాలు ఉంటే వెబ్‌సైట్ ద్వారా తనిఖీ చేసుకోవచ్చని సూచించారు.

# 22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు

**హైదరాబాద్,ఆగస్టు5(నినాదం):**



రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, ఏ నిజమైన భూహక్కు దారుడికీ అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులను కాపాడటం, అదే సమయంలో ప్రభుత్వ భూములను రక్షించడం అనే రెండు లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగా ఒక్క సెంటు భూమిని కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఎన్నడూ లేదని, వివాదాలు లేని ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో క్యూర్ పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి వివిధ మాధ్యమాల్లో వచ్చిన కథనాలు, ప్రజల ఫిర్యాదులు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ సమావేశం క్యూర్ పరిధి జిల్లాలకు సంబంధించినదైనా, ఇందులో ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. 22ఏ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు, సూచనలు అనుగుణంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని అధికారులు పూర్తిగా అర్థం చేసుకుని అదే స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన వ్యక్తికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో ప్రభుత్వ భూములు కాపాడటం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత అని అన్నారు.నిషేధిత జాబితాలో ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి, చట్టబద్ధంగా, నిబంధనల మేరకు అర్హత ఉన్న భూములను గుర్తిస్తూ, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసును వాస్తవాలు, రికార్డులు, చట్టపరమైన అంశాల ఆధారంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. 22ఏకు సంబంధించిన దరఖాస్తులు, ఫిర్యాదులు ఏ స్థాయిలో వచ్చినా పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. తహసీల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో వచ్చే ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని సూచించారు. ప్రజావాణిలో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను కూడా ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే విచారణ పూర్తి చేసి విధిగా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి హైకోర్టు నిర్దేశించిన 45 రోజుల గడువులోనే అన్ని ప్రక్రియలు పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 22ఎ కు సంబంధించిన కేసులలో కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరించాలని ప్రజలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ లావాదేవీలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. 22ఏ జాబితాలో ఉన్న భూములపై సమగ్ర పరిశీలన చేసి తుది నిర్ణయం తీసుకునే అధికారం జిల్లా కలెక్టర్లకు ఉందని గుర్తుచేస్తూ, ప్రజల హక్కులు ? ప్రభుత్వ ప్రయోజనాలు రెండింటినీ సమతుల్యం చేస్తూ పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

# డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్`2026' గ్లోబల్ సమ్మిట్

<u>సమ్మిట్‌కు విస్తృత ఏర్పాట్లు చేయాలి</u>

<u>సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి</u>

<u>భారీ పెట్టుబడుల ఆకర్షణకు గ్లోబల్ సమ్మిట్ వేదికగా నిలవాలి</u>

<u>ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు</u>

**<u>హైదరాబాద్ :</u>**
డిసెంబర్‌లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్`2026' గ్లోబల్ సమ్మిట్ విజయవంతం అయ్యేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై నిర్వహించిన సవి క్ష సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్?2047 లక్ష్య సాధనలో భాగంగా రాష్టానికి భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థల సహకారం అత్యంత అవసరమని అన్నారు. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధికి గ్లోబల్ సమ్మిట్ కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. లంగాణను అభివృద్ధి, పెట్టుబడులు, పారిశ్రామిక వృద్ధి, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, ఉపాధి కల్పన, సంక్షేమం వంటి అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ' కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా స్కిల్ యనివర్సిటీ భవన సముదాయాలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే రహదారులు, విద్యుత్, తాగునీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలను సకాలంలో సిద్ధం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. రాష్టానికి పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధిని మరింత వేగవంతం చేయడం, యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను విస్తరించడం, ఉపాధి కల్పనను పెంపొందించడం, డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించడం వంటి అంశాలపై సమావేశంలో అధికారులు విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్`అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, టీజీఐఐసీ ఎండీ శశాంక, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో డయల్ 112 సేవలు ప్రారంభం

హైదరాబాద్ : తెలంగాణలో డయల్ 112 సేవలు అందుబాటగులోకి వచ్చాయి. ఏ ఫిర్యాదుకైనా ఇక 112 ద్వారా సమాధానం వస్తుంది. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్‌సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఒకే వ్యవస్థలోకి పోలీస్, ఫైర్, అంబులెన్స్ సేవలు, టిజిఐసిసి నుంచి డయల్ 112 సేవలను పర్యవేక్షి స్తామని డీజీపీ తెలిపారు. ప్రజల భద్రత, అత్యవసర స్పందన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. డయల్ 112 ఫోన్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ ఆల్స్ వాడుతున్నామని పేర్కొన్నారు. డ్రోన్ బెస్ట్ టెక్నికల్ సిస్టంను త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగిస్తారని వివరించారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయబోతున్నామని చెప్పుకొచ్చారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుందని తెలిపారు. యువ ఏపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయబోతున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. బేసిక్ పోలీసింగ్ లాగా టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తీసుకువస్తున్నామని వ్యాఖ్యానించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్‌లో రెండు ఫ్లోర్‌లను డయల్ 112కి కేటాయించామని తెలిపారు. డయల్ 100ను 2013లో కొంపల్లిలో జివికె వారి సాయంతో ప్రారంభించామని ప్రస్తావించారు. వివిధ అత్యవసరాలకు ఒకే నంబర్ ఉండాలని గతంలో కేంద్రప్రభుత్వం సూచించిందని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టెక్నికల్ డెవలప్‌మెంట్ చేస్తూ వచ్చామని అన్నారు. ఇటీవల ఏఐ వచ్చాక అనేక పనులు సులువుగా అయిపోతున్నాయని డీజీపీ ఆనంద్ వెల్లడించారు.

## జార్ఖండ్ నిరుద్యోగులకు సిజెపి మద్దతు

ముంబై : జార్ఖండ్ ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ నిరసనలు తెలుపుతున్న అభ్యర్థులకు కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) మద్దతు ప్రకటించింది. అవసరమైతే రాంచీకి వెళ్లి ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే వెల్లడించారు. మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో వి డియాతో మాట్లాడిన దీప్కే, జూలై 29 నుంచి రాంచీలో జరుగుతున్న నిరవధిక ఆందోళనకు తమ సంఘీభావం ఉంటుందని చెప్పారు. తాము తప్పకుండా జార్ఖండ్ వెళ్తామని, అక్కడి విద్యార్థుల ప్రతీ డిమాండ్‌కు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ప్రస్తుతం సీజేపీ రాజకీయ పార్టీగా కాకుండా, ప్రెజర్ గ్రూప్‌గా పనిచేస్తుందని దీప్కే వెల్లడించారు. న్యాయవ్యవస్థ, రాజకీయాలు, వి డియా, ఎన్నికల సంఘం వంటి సంస్థలపై ప్రజల విశ్వాసం తగ్గుతోందని, వీటిలో జవాబుదారీతనం తీసుకురావడమే తమ ఉద్యమ లక్ష్యమని చెప్పారు. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు ఇతర నియామక పరీక్షల్లో జరిగిన అక్రమాలపై రిటైర్డ్ హైకోర్టు న్యాయమ ర్తులతో స్వతంత్ర దర్యాప్తు జరపాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులు రద్దుచేసే కుట్ర

దీన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలన్నారు. ఈనెల 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశం అజెండాపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని జిఆరఎంబి సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు. అజెండా వచ్చి వారం రోజులు గడిచినా ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏడు ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం అడిగితే అజెండాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఏపీ కోసమే అజెండా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించడం లేదని ఏపీ ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ ఇటీవల తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసిందని హరీశ్ తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీఆరఎంబీలో రెండు రాష్ట్రాలుంటాయి. కేంద్రప్రభుత్వం చైర్మన్‌గా ఉంటే.. ఓవైపు తెలంగాణ ఇంజనీర్లు, మరోవైపు ఏపీ ఇంజనీర్లు ఉంటారు.. జీఆరఎంబీలో ఈ ఎజెండా తయారవుతుంటే తెలంగాణ ఇంజనీర్లు ఏం చేస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఒకవేళ తెలంగాణ ఇంజనీర్లు రేవంత్ రెడ్డికి చెప్పినా ఆయన పట్టించుకోలేదా..? అసలు ఈ ఎజెండా ఎట్లా వచ్చింది. ఇచ్చిన ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని అడిగే ధైర్యం ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కడిది. ఇది ఎజెండాలో పెట్టే జీఆరఎంబీకి ఎక్కడిది..? అని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ అంటే ఎట్లా కనబడుతుంది వి కు. త్యాగాల పునాదుల మీద, పోరాటాల మీద సాధించుకున్న ఈ తెలంగాణ నీళ్ల కోసం జరిగిన ఈ ఉద్యమంలో కేసీఆర్ కష్టపడి 383 టీఎంసీల గోదావరి జలాలను మేం అనుమతులు తెచ్చినమన్నారు. తెచ్చిన అనుమతులు రద్దయితయా..? అని హరీశ్ రావు అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 ఏండ్లలో ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతి తేలేదు.. ఒక్క టీఎంసీకి కూడా మీకు క్లియరెన్స్‌లు తేలేదు. మీరొచ్చిన తర్వాత డీపీఆర్‌లు రిటర్న్ వచ్చినయి. సమ్మక్క బ్యారేజ్, పాలమూరు ఎత్తిపోతల పథకం డీపీఆర్ రిటర్న్ వచ్చింది. వార్ధా డీపీఆర్ రిటర్న్ వచ్చింది ఒక్కో ప్రాజెక్టు వాపసు వస్తున్నాయి. పైగా బీఆరఎస్ తెచ్చిన అనుమతులు రద్దు చేయాలనే ఎజెండా వచ్చింది. ఎంత చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ఇదని హరీశ్ రావు మండిపడ్డారు. బీఆరఎస్ ప్రభుత్వం 2022 ఆగస్టు 25న ఎంతో కష్టపడి సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు సాధించిందని హరీశ్ రావు గుర్తుచేశారు. అయితే ఇప్పుడు ఆ సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఉరి వేసేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటకలో ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ సందర్భంగా 47 టీఎంసీల సమ్మక్క సాగర్ ప్రాజెక్టును వదులుకోవాలని ఆంధ్రప్రదేశ్ కోరగా, తెలంగాణ ప్రభుత్వం దానికి అంగీకరించిందన్నారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు నీళ్లు వాస్తవానికి ప్రస్తుత ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గమైన హుజూర్ నగర్‌కు వెళ్తాయని, అయినా కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తాము ఈ అంశాన్ని లేవనెత్తిన రెండు రోజులకే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయడం వారి దివాలాకోరుతనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన ఏడు అనుమతులను రివ్యూ చేస్తామని కేంద్రం చెబుతున్నప్పటికీ బీజేపీ నేతలు ఏమాత్రం స్పందించకపోవడాన్ని హరీశ్‌రావు తప్పుబట్టారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి భయపడి కేంద్ర మంత్రులు పెదవులు మ సుకుంటున్నారని, దీనిపై బీజేపీ వెంటనే స్పందించకపోతే తెలంగాణ ప్రయోజనాల కోసం మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. తెలంగాణలో ప్రస్తుతం చంద్రబాబు బంటు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే జీఆరఎంబీ అజెండాలో ఇలాంటి ప్రతిపాదనలు వస్తున్నాయని, ఒకవేళ కేసీఆర్ సీఎంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ లేదా కేంద్రానికి ఇంత ధైర్యం వచ్చేదా అని ప్రశ్నించారు. ఏపీ మ లాలు ఉన్న అధికారులు తెలంగాణ ఇరిగేషన్ శాఖలో బాధ్యతలు వహిస్తుండటం వల్లే ఇలా జరుగుతోందని ఆరోపించారు. జీఆరఎంబీ సమావేశ అజెండా నుంచి గోదావరి, బనకచర్ల అంశాలను తొలగించాలని, ఈ అజెండాను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై పార్లమెంట్‌లో ఉన్న కాంగ్రెస్ ఎంపీలు గళం విప్పాలని కోరారు. ఇరిగేషన్ విషయంలో ప్రభుత్వం రిట్, సూట్ పిటిషన్ల పేరుతో ఏడాది కాలంగా సమయం వృథా చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందాలతో గోదావరి, బనకచర్ల ప్రాజెక్టులకు ఒప్పుకున్నారని ఆరోపించారు. గోదావరి జలాల్లో తెలంగాణకు చట్టబద్ధంగా 960 టీఎంసీల నీటి కేటాయింపులు ఉన్నప్పటికీ, రాష్ట్ర హక్కులు కాలరాస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తూ బొమ్మలాగా కూర్చున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతులు తీసుకురాలేదని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు తాగు, సాగునీరు దూరం చేసే కుట్ర జరుగుతోందని హరీశ్ ఆరోపించారు. రాష్టానికి ద్రోహం జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. గురు దక్షిణ చెల్లించడం కోసం రేవంత్ మౌనంగా ఉన్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో చేతగాని ప్రభుత్వం ఉందని విమర్శించారు. నీటి విషయంలో అన్యాయం జరిగితే తెలంగాణ ఊరుకోదని హెచ్చరించారు. కాళేశ్వరం అనుమతులు రద్దు చేయడమంటే సగం తెలంగాణకు అన్యాయం చేయడమే అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనలో కృష్ణా జలాలను కూడా సరిగా వాడటం లేదని మాజీ మంత్రి విమర్శించారు. గోదావరిపై ఉన్న నీళ్లను ఎత్తిపోయడం లేదన్నారు. తెచ్చిన అనుమతులు కూడా ఇప్పుడు రద్దయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. సమ్మక్క బ్యారేజీకి అనుమతి ఇవ్వొద్దని ఏపీ చెబితే ఉఖీఓఃలో పెట్టారని మండిపడ్డారు. బనకచర్ల, మల్లన్నసాగర్ కడతారు కానీ.. సమ్మక్క బ్యారేజీ ఎందుకు వద్దని హరీశ్ రావు ప్రశ్నించారు.



# గాంధీ జయంతి నాటికి మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

● జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ (ప్రతినిధి, ఆగస్టు 5(నినాదం):** గాంధీ జయంతి నాటికి మిర్యాలగూడ మున్సిపాలిటీని చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మున్సిపల్ సమావేశ హాలులో మిర్యాలగూడ మున్సిపాలిటీ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి సమీక్షించారు. చెత్త పేరుకు పోవడం వల్ల దోమలు, కుక్కల బెడద, వ్యాధులు పెరుగుతాయని, తద్వారా ప్రజలు ఇబ్బందులు పడతారని, అందువల్ల మున్సిపల్ అధికారులు ,సిబ్బంది పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. శానిటేషన్ సిబ్బంది తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తీసుకెళ్లి అక్కడ వెంటనే మైనింగ్ చేయాలని ఆదేశించారు. జవాన్లు, సిబ్బంది ఐకపై ఆన్లైన్ అటెండెన్స్ ఇవ్వాలని, ఎవరు విధులకు హాజరు కాకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని, మున్సిపల్ కమిషనర్,వార్డు అధికారులు తప్పనిసరిగా వార్డులలో పర్యటించాలని,ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చూడాలని ,ప్రత్యేకించి మున్సిపాలిటీలో చెత్త వేసే ప్రదేశాలు ఉండరాదని, ప్రస్తుతం 30 చోట్ల చెత్త వేసే ప్రదేశాలను గుర్తించినట్లు అధికారులు తెలుపగా వాటి సంఖ్యను పూర్తిగా తగ్గించి అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత మున్సిపాలిటీగా చేయాలన్నారు. ఇవే కాక ప్రదేశాలు చికెన్ షాపులు, చేపల మార్కెట్ ద్వారా వచ్చే వ్యర్థాలను బయట వేయకుండా, వ్యర్థాలన్నింటిని క్రమ పద్ధతిలో డిస్పోజ్ చేసేందుకు మున్సిపల్ కమిషనర్ చర్యతీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా చెత్త బయట వేస్తే పెనాల్టీ విధించాలని, చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో శానిటేషన్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇందుకు మున్సిపల్ ఆటో ద్వారా ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ప్రతిరోజు మున్సిపాలిటీ పరిధిలో ఫాగింగ్ నిర్వహించాలని, ఈ శుక్రవారం నుండి "ఫ్రైడే డ్రైడే" చేపట్టాలని ఆదేశించారు. అక్టోబర్ 2 నుండి ప్రతి ఇంటి నుండి చెత్తను నాలుగు రకాలుగా సేకరించేందుకు చెత్త బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వాడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలు హాని కలిగించే ప్లాస్టిక్ ను వినియోగించవద్దని చెప్పాలని, బయోడిగ్రేడబుల్ కవర్లు లేదా బట్ట సంచులు వాడేలా షాపులలో యజమానులకు సూచించాలని, ఒకవేళ ఒకటికి రెండు సార్లు చెప్పినప్పటికీ వినకపోతే సదరు షాపులను సీజ్ చేయాలని ఆదేశించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో పైలెట్ పద్ధతిలో నిర్వహిస్తున్న" నక్ష "కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ముఖ్యంగా వారంలోపు ఆర్ ఓ ఆర్ ఎంట్రీలను పెంచాలని, ఏ రోజుకు ఆరోజు డేటా ఎంట్రీ ని పూర్తి చేయాలని, భూములకు సంబంధించి సర్వే మాత్రం మిగిలి పోయి ఉన్నందున సర్వే నిర్వహించే విషయాన్ని ముందే సంబంధిత వ్యక్తులకు తెలియజేయాలని చెప్పారు. మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీటి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో కామాటీలను, జవాన్లను తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం వారిలో కొంతమందికి వయస్సు మళ్ళీనందున కమాటిల ఏర్పాట్లపై చర్య తీసుకోవాలని కలెక్టర్ తో కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో హాస్పిటల్ ,బస్టాండ్, కూరగాయల మార్కెట్, వైకుంఠధామం, తదితర ప్రదేశాల వద్ద ప్రజలకు ఇబ్బంది కలగకుండా పారిశుధ్యాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. శానిటేషన్ పైనే ప్రజల ఆరోగ్యం ఆధారపడి ఉందని , ఇందుకు ప్రజాప్రతినిధులుగా తాము కూడా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు . ప్రాంతీయ వైద్యశాలలో వికలాంగుల ప్రత్యేక వైకల్య నిర్ధారణ కేంద్రాన్ని ,ఊయల కేంద్రాన్ని ,డేటా ఎంట్రీ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వివిధ రోగాలతో వచ్చిన పేషంట్లతో మాట్లాడుతూ వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈఓ, ప్రేమ్ కరణ్ రెడ్డి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ ,డిసిహెచ్ఎస్ డాక్టర్ మాత్రు, ఆర్డీఓ రమణారెడ్డి ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ సర్రా శ్రీజ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# హర్ ఘర్ తిరంగా అభియాన్‌ను విజయవంతం చేయాలి

● బిజెపి రాష్ట్ర నాయకురాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంటెస్టెడ్ కాండిడేట్ రావు పద్మ రెడ్డి




**హన్మకొండ, ఆగస్టు5, (నినాదం):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపడుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంటెస్టెడ్ కాండిడేట్ రావు పద్మ రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది . ఈ సమావేశానికి హాజరైన రావు పద్మ రెడ్డి హర్ ఘర్ తిరంగా కార్యక్రమ విశిష్టతను నాయకులకు, కార్యకర్తలకు సమగ్రంగా వివరించారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఈ దేశభక్తి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ బిజెపి కార్యకర్తలు చేరువ కావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై మువ్వన్నెల జెండాను రెపరెపలాడించి, ఈ అభియాన్‌ను ఘన విజయం చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ టి. రాజేశ్వర్ రావు, బిజెపి రాష్ట్ర నాయకులు పులి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవనూరి మేఘనాథ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందగట్ల సత్యనారాయణ, హర్ ఘర్ తిరంగా కార్యక్రమ కో-కన్వీనర్లు అరణ్యారెడ్డి, కవిత, జిల్లా పదాధికారులు, డివిజన్, మండల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం):** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సూరారం డివిజన్ కు చెందిన ఇద్దరు నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను బుధవారం చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కుటుంబసభ్యులకు అందజేశారు. అందులో భాగంగా129 - జీడిమెట్ల డివిజన్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన రాజేంద్రన్ దివ్యాన తండ్రి శ్రీధరన్ రాజేంద్రన్ కు రూ. 2.75 లక్షలు, జీడిమెట్ల డివిజన్ విశ్వకర్మ కాలనీ అశోక్ కుమార్ పండిత్ తండ్రి సీతారామ్ పండిత్ కు రూ. 3.5 లక్షలు మంజూరు కాగా వాటికి సంబంధించిన పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కొండకల్లా శ్రీనివాస్ రెడ్డి, జీవన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జీవన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**చింతపల్లి, ఆగస్టు 5 (నినాదం):** సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని గొడకొండ్ల గ్రామ పరిధిలోని వి టి. నగర్‌లో ఉన్న శాంతినికేతన్ పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలపై స్థానిక ఎస్ఐ. ముత్యాల రామ్మూర్తి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ స్టాకింగ్, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల గురించి వివరించి, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీలు వెల్లడించకూడదని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, ఏదైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, అలాగే జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు."సురక్షా కా తిరంగా -- సైబర్ నేర రహిత తెలంగాణ దిశగా" అనే అంశంతో విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూమి హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగస్టు 05(నినాదం):** భూమి హక్కుల చట్టం--2025 అమలు నేపథ్యంలో ప్రజలకు పారదర్శక, వేగవంతమైన సేవలు అందించేందుకు సిబ్బంది అవగాహన సమగ్ర అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో భూ భారతి పోర్టల్ వినియోగంపై రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఎల్ఏ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుండగా, ఆగస్టు 7 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. భూ భారతి చట్టం--2025 ప్రకారం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, పరిశీలన, డాక్యుమెంట్ స్క్రూటినీపై సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వారసత్వ మాడ్యూల్ ద్వారా ప్రజలకు వేగంగా సేవలు అందేలా సిబ్బంది సన్నద్ధంగా సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజా సేవలకు అంతరాయం లేకుండా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఐటి సిబ్బంది ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతోందని శిక్షణ ఇచ్చేందుకు సీనియర్ టెక్నికల్ మేనేజర్లు గా జీవన్, రమేష్ లను నియమించినట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా సిబ్బంది సామర్థ్యం పెరిగి, భూ సంబంధిత సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈ సెక్షన్ పర్యవేక్షకులు హరి హర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు నిత్యజీవితంలో భాగం కావాలి







● ఆరిజిన్ పాఠశాల వేదికగా సౌత్ జోన్--1 తైక్వాండో పోటీలు
● ఐదు రాష్ట్రాల నుండి 3000 మంది క్రీడాకారుల హాజరు
● పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు, ఆగస్టు 05 (నినాదం):** క్రీడలు ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో భాగం కావాలని.. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆరిజిన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సీబీఎస్ఈ పాఠశాలల సౌత్ జోన్--1 తైక్వాండో పోటీలను ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై.. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా ప్రతిరోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన క్రీడా మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. పటాన్చెరు మైత్రి మైదానం వేదికగా ఏడాది పొడవునా వివిధ క్రీడా అంశాలలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, యువకులు తమ ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి పటాన్చెరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఐదు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పోటీలలో పాల్గొనడం పట్ల అభినందనలు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల క్రీడలకు వేదికగా నిలిచిన ఆరిజిన్ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీబీఎస్ఈ అబ్జర్వర్ దురై, ఆల్ఫా స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్లు వెంకటేష్, రాంబాబు, ఆరిజిన్ పాఠశాల చైర్మన్ ప్రమోద్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద లింకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి

● ఏసీపీ యాదగిరి రెడ్డి
● ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ జాగృతి దివస్ నిర్వహణ





**మల్కాజిగిరి, ఆగస్టు 5 (నినాదం):** మల్కాజిగిరి ఆదేశాల మేరకు ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగృతి దివస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మల్కాజిగిరి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏసీపీ యాదగిరి రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఎ. వెంకటయ్య, ఎస్ఐ సాయి అవినాష్, సైబర్ వారియర్స్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ కాంతయ్య గారు, డబ్ల్యూపీసీ స్వాతి హాజరై విద్యార్థులకు సైబర్ భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా డిజిటల్ అరెస్ట్ మోసాలు, పెట్టుబడి మోసాలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, ఓటీపీ మోసాలు, క్యూ ఆర్ కోడ్ మోసాలు, యుపీఐ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, మార్ఫింగ్, సెక్స్టార్షన్, ఫిషింగ్ వంటి సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహనను కల్పించారు. సైబర్ ఆర్థిక మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ కు, కాల్ చేసి, జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఓటీపీ, పిన్, సీవీవీ, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ తెలియజేయ రాదని, అనుమానాస్పద లింకులు, క్యూ ఆర్ కోడ్‌లు, మొబైల్ యాప్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాల నివారణపై, పలు సందేహాలను నివృత్తి చేసుకొని, సైబర్ భద్రత నియమాలను పాటిస్తామని తెలిపారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని, సకాలంలో స్పందించడం ద్వారా ఆర్థిక నష్టాన్ని నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్గొండ ఇంట్రా క్రికెట్ లీగ్స్‌కు కోదాడ క్రికెట్ అకాడమీ క్రీడాకారుల ఎంపిక..




**కోదాడ, ఆగస్టు 5 (నినాదం):** 2026--27 సీజన్‌లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిర్వహించే అండర్-16 తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టు ఎంపికలో నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ లీగ్‌లలో ఆర్. వరుణ్ సందేశ్ రెడ్డి, గొర్రె చాణక్య, షేక్ అర్హాన్, కెలోతు సాయి సుహాస్, వొరుగంటి శ్రీ నాగ సాయిశ్, కె. వినీల్ జట్టుకు ఎంపికయ్యారు. చెరుకుపల్లి చైతన్య రిజర్వ్ ఆటగాడిగా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ సిద్ధిక్ అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## బీసీల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలి



**మిర్యాలగూడ ఆగస్టు 5( నినాదం):** బీసీల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలనీ బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్,గుడిపాటి కోటయ్య, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు అన్నారు. బుధవారం మిర్యాలగూడ లో ఈనెల 9న నల్గొండలో జరుగనున్న బీసీల న్యాయ పోరాట సభ. పోస్టర్ కరప త్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని, బీసీ ఉద్యోగుల కు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో గుడిపాటి కోటయ్య మెండె వెంకట్ మాలి సైదులు అంబటి శ్రీను గోశిక దయాకర్ బంటు నాగేందర్ పసుల కాశి యాదవ్ అనంతుల అంజయ్య జెల్లా సత్యనారాయణ రాములు గౌడ్ పున్న రాములు తోట వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**Chola** Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, టి.ఎన్.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద

చట్టం క్రింద మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు మరియు సహ-రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | Loan A/C. No(S). : HL30HAD000115494 1. భూక్య సురేష్ 2. భూక్య సునీత క్ర.సం. 1 & 2 కోసం చిరునామా : ఇం.నం. 4-17 కె జి తండా జాఫర్‌గఢ్, జనగామ పాఠశాల, వరంగల్, తెలంగాణ-506 316; మరియు: సర్వే నం. 35 మరియు సర్వే నం. 35/ఎ/3, ఎన్ ఎ, కె జి తండా, జాఫర్‌గఢ్, జనగామ, తెలంగాణ, 506 316.. | Rs. 15,80,000/- | 28.07.2026 తేది: 28.07.2026 నాటికి రూ. 20,27,641/- (రూపాయలు ఇరవై లక్షల ఇరవై ఏడు వేల ఆరు వందల నలభై ఒకటి మాత్రమే) | జనగామ జిల్లా (ఇంతకముందు వరంగల్ జిల్లా), జాఫర్‌గఢ్ (గ్రామం, (గ్రామపంచాయతి మరియు మండలం, ఇం.నం.3-129/1 సమీపాన గల సర్వే నం.35/ఎ/3 లో 363.00 చ.గ.లు లేదా 303.50 చ.మీ.ల విస్తీర్ణానికి ఓపెన్ ప్లాట్‌లో 363 చ.గ.ల భూమి కోసం, సరిహద్దులు: రిజిస్టర్ సేల్ డీడ్స్ (డాక్యుమెంట్ నెం.71/2024 ప్రకారం) ప్రకారం దిగువ తెలిపిన మరియు జనగామ జిల్లా (ఇంతకముందు వరంగల్ జిల్లా), జాఫర్‌గఢ్ (గ్రామం (గ్రామపంచాయతి మరియు మండలం, ఇం.నం.3-129/1 సమీపాన గల సర్వే నం.లు 35 & 35/ఎ/3 లలో 607.22 చ.గ.ల విస్తీర్ణానికి ఓపెన్ ప్లాట్ మరియు **సరిహద్దులు: తూర్పు:** ఠాకూర్ హరిసింగ్ వ్యవసాయ భూమి, **పడమర:** జాఫర్‌గఢ్ నుండి ఘన్‌పూర్ (స్టేషన్) ఆర్ & బి రోడ్డు, **ఉత్తరం:** భూక్య సురేష్ ప్లాట్, **దక్షిణం:** బైరు రాజ్‌కమల్ ప్లాట్ (డాక్యుమెంట్ నెం.369/2020 ప్రకారం). జనగామ జిల్లా, జాఫర్‌గఢ్ (గ్రామం, (గ్రామపంచాయతి మరియు మండలం, ఇం.నం.3-129/1 సమీపాన గల సర్వే నం.35లో 244.22 చ.గ.లు లేదా 204.19 చ.మీ.ల విస్తీర్ణానికి ఓపెన్ ప్లాట్‌లో 244.22 చ.గ.ల భూమి కొరకు సరిహద్దులు: |
| 2 | Loan A/C. No(S). : LAP1MO0000138655 1. సంధ శివ 2. సంధ ఆంజనేయులు 3. సంధ మనీషా క్ర.సం. 1 నుండి 3 కోసం చిరునామా: ఇం.నం. 5-89, కొత్తకోట మండలం, గోవిందహల్లి, కొత్తకోట, దేవాలయం దగ్గర, మహబూబ్‌నగర్, తెలంగాణ-509381; మరియు: ఇం.నం. 5-89, గోవిందహల్లి (గ్రామం, మదనాపురం మండలం, వనపర్తి జిల్లా, తెలంగాణ-509 381. | Rs. 18,00,000/- | 28.07.2026 తేది: 28.07.2026 నాటికి రూ. 20,23,926/- (రూపాయలు ఇరవై లక్షల ఇరవై మూడు వేల తొమ్మిది వందల ఇరవై ఆరు మాత్రమే) | ఆత్మకూర్ ఎస్ఆర్ఓ పరిధిలో డాక్యుమెంట్ నెం.1269 ఆఫ్ 2024 ప్రకారం తెలంగాణ రాష్ట్రం, వనపర్తి జిల్లా, మద్నాపూర్ మండలం లోని గోవిందహల్లి గ్రామం వద్ద ఆర్‌సిసి ఆస్తి, 397.28 చ.అ.ల ప్లింత్ ఏరియా, 509.10 చ.గ.ల విస్తీర్ణానికి ఇం.నం.5-89, సర్వే నం.119 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 03 అడుగుల కామన్ సేరి & వి నరేష్ బేస్‌మెంట్, ఉత్తరం: 03 అడుగుల కామన్ సేరి & వడ్డే శంకర్ ఇల్లు, దక్షిణం: 03 అడుగుల కామన్ సేరి & తెలుగు మణెమ్మ ఇల్లు. |
| 3 | Loan A/C. No(S). : LAP3WGL000166509 1. నోముల సందీప్ 2. నోముల యాదగిరి 3. నోముల మమత క్ర.సం. 1 నుండి 3 కోసం చిరునామా: ఇం.నం.2-7-23 కూర్మవాడ, జనగామ, ఫంక్షన్ హాల్, వరంగల్, తెలంగాణ-506 167; మరియు: సర్వే నం. 27, ఇం.నం. 13-99/1/3, ప్లాట్ నెం. హెచ్-3, మెయిన్ రోడ్, పెంబర్తి, జనగామ, తెలంగాణ-506 201. | Rs. 15,00,000/- | 28.07.2026 తేది: 28.07.2026 నాటికి రూ. 20,28,440/- (రూపాయలు ఇరవై లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల నలభై మాత్రమే) | వరంగల్ రిజిస్ట్రార్ జిల్లా మరియు జనగామ సబ్ రిజిస్ట్రార్ పరిధిలలో జనగామ జిల్లా, జనగామ మండలం, పెంబర్తి గ్రామం & గ్రామపంచాయతి వద్ద ప్లాట్ నం.హెచ్-3 లో సర్వే నం.27 లో 139.34 చ.మీ.ల విస్తీర్ణానికి 166.66 చ.గ.ల విస్తీర్ణానికి ఇం.నం.13-99/1/13 గల ఆస్తి ఓపెన్ pLakhse తో ఇల్లు. **166.66 చ.గ.ల భూమి కొరకు సరిహద్దులు: తూర్పు:** హైదరాబాద్ నుండి జనగామ వరకు 200 వెడల్పు గల ఎన్.హెచ్.202 రోడ్డు, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 9 అడుగుల లేన్, **దక్షిణం:** ప్లాట్ నం.హెచ్-2. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు** వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏదేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైనా సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

ప్రదేశం : జనగామ / వనపర్తి, తెలంగాణ
తేది: 28.07.2026

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: 8/596 ఎ, పద్మప్రభ బిల్డింగ్, శ్రీరామ స్వామి టెంపుల్ దగ్గర, చెర్ప్పు- త్రిప్రయార్ రోడ్, త్రిప్రయార్, త్రిస్సూర్, కేరళ-680567

**డిమాండ్ నోటీసు**

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E) తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టముగా వ్యవహరించబడును) లోని సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్(1)లోని క్లాజ్ (m)లో సబ్-క్లాజ్ (iv) పరిధిలో ఆర్థిక సంస్థగా మరియు కంపెనీల చట్టము 1956 క్రింద నమోదైన కంపెనీగా భారత దేశములోని వివిధ ప్రదేశాల వద్ద బ్రాంచీలు మరియు నమోదిత కార్యాలయము, 8/596 ఎ, పద్మప్రభ బిల్డింగ్, శ్రీరామ స్వామి టెంపుల్ దగ్గర, చెర్ప్పు-త్రిప్రయార్ రోడ్, త్రిప్రయార్, త్రిస్సూర్, కేరళ-680567, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి ఇతర విషయాలతో పాటు నివాస యూనిట్ల కొనుగోలు మరియు/లేదా నిర్మాణం కొరకు ... [illegible]

| క్ర. సం. | ... | ... | ... | ... |
|---|---|---|---|---|
| 1 | ... శాంత మంతెన, మంతెన బానయ్య/ MLAP0149055000/ మంచిర్యాల | ... మరియు శివారులో 363.00 చ.గ.లు లేదా 303.51 చ.మీ.ల విస్తీర్ణము భూమిలో నిర్మించిన 493.17 చ.అ.ల ఏసి షీట్ ప్లింత్ ఏరియా గల ఇ.నెం. 4-89/1 (అసెస్‌మెంట్ నెం. 400) గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఇతరుల భూమి, పడమర: దుర్గం బాపు ఖాళీ భూమి, దక్షిణం: 10 అడుగుల రోడ్డు, ఉత్తరం: రత్నం లింగయ్య ఖాళీ భూమి. | 10-06-2026 | 09-07-2026 & Rs.604837/- |

కావున ఈ నోటీస్ ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావలసిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. ... SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

ప్రదేశం: తెలంగాణ, తేది: 06.08.2026
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

IN THE COURT OF THE HON' BLE PRINCIPAL JUNIORCIVL JUDGE CUMXLADDL JUDICIAL MAGISTRATE OF THE FIRST CLASS AT RAJENDERNAGAR
O.SNo. 402 OF 2026

Between:
Uppuleethi venkatesh ....... Plaintiff
AND
The Thasildar Rajendernagar & Others ... Defendants

To,
ALL CONCERNED
Whereas the above named Plaintiffs has instituted the above suit **OS No. 402/2026** for declaration to declare them as the legal heirs of **Uppuleethi Narsimha.**
You the defendant No. 2 in the above suit are hereby summoned to appear before the court in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 17thday of **August, 2026 at 10.30 A.M**, if you fail to appear before the court, the suit will be heard and determined your absence.
TAKE notice that in default of your appearance the suit will be heard and determined your absence.
(BY THE ORDER OF THE COURT)
Sd/-
G.BANDAIAH, Advocate
#19-5-479/3/1/c, SP NAGAR NM GUDAKISHANBAGH, BAHADURPURA, HYDERABAD
Dated 05th August 2026

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICTAT: HAYATHNAGAR.
O.S. NO. 428 OF 2026

Between:
Badam Jhansi Lakshmi Bai, &Others. .......Plaintiffs.
AND
The Thahasildhar & All Concerned, ...... Defendants.

To,
All Concerned:
1.Please take Notice that above named Plaintiffs are filed Suit for Declaration of legal heirs to declare that the Plaintiffs are the only Legal heirs of the deceased Late Badam Naga Subrahmanyam, was died intestate on **1.04.2025**, in respect of the estate i.e., (1). All that piece and parcel of the open land bearing Plot No.151 (Northern Part), admeasuring 201 sq. yards, or 168.36 Sq meters, in Survey No. 193 situated at **TARAMATHIPET**, Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy Dist, Under Registration Sub Dist Pedda Amberpet, having purchased the same through Regd. Sale Deed, Document No. 8127/2007, dated **5.07.2007** from original owner, (Suit Schedule property-I). boundaries, North:Plot No.150, (Southern part)South:Plot No.151, East: 33' Wide Road, West: Plot No.112, hereinafter called the suit schedule property. (2). All that piece and parcel of the open land bearing Plot No.151(Southern Part), admeasuring 200 sq. yards, or 167.23 Sq meters, in Survey No. 193 situated at **TARAMATHIPET**, Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy Dist, Under Registration Sub Dist Pedda Amberpet, having purchased the same through Regd. Sale Deed, Document No. 8126/2007, dated **5.07.2007** from original owner, (Suit Schedule property-II). boundaries, North:Plot No. 151(Northern part), South: 40' Wide Road, East: 33' Wide Road, West: Plot No.112, hereinafter called the suit schedule property.
The above suit is posted to **2.09.2026** for your appearance. Any persons intend to oppose either in person or through a pleader with your defense if any at **10.30 A.M.** on the above said date before the Hon'ble, Court, failing which the Suit will be heard and determined exparty.
(BY ORDER OF THE HON'BLE, COURT)
K. MADHAVA REDDY,
ADVOCATE
Plot No. 3, Above Union Bank of India, B.N. Reddy Nagar, Vanasthalipuram, Hyderabad-70.
9948334249, 9440434249.
email:madhava.advocate@gmail.com

## అండర్- 16 క్రికెట్ మ్యాచ్‌లను ప్రారంభించిన మేయర్



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 5 (నినాదం) :** యువత క్రీడా పోటీలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నల్లగొండ నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మేకల అభినవ్ నల్లగొండలో అండర్-16 క్రికెట్ లీగ్ మ్యాచ్‌ల ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువ క్రికెటర్లలో ప్రతిభను వెలికితీసి, రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ లీగ్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. మ్యాచ్‌ల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు, క్రీడా ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సయ్యద్ అమీనుద్దీన్, డీకేఎస్‌వో అక్బర్, అసోసియేషన్ సభ్యుడు షఫీయుద్దీన్ తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

# సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహనే ప్రధాన ఆయుధం








**జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 5, (నినాదం):** సైబర్ నేరాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, అవి జరగకుండా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే అత్యంత ప్రభావవంతమైన మార్గమని నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ పేర్కొన్నారు. "సురక్ష కా తిరంగా – సైబర్ జాగృత్ దివస్" సందర్భంగా డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (D4C) ఆధ్వర్యంలో స్థానిక అభినందన్ గార్డెన్స్‌లో నిర్వహించిన భారీ సైబర్ అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

**గ్రామస్థాయిలో అవగాహన**

ప్రతి గ్రామపంచాయతీ సమావేశం, మహిళా సంఘాలు, వీఓలు, స్వయం సహాయక సంఘాల భేటీల్లో సైబర్ భద్రతను ప్రత్యేక అజెండాగా చేర్చాలని సర్పంచులకు, అధికారులకు కలెక్టర్ సూచించారు.

**బాధితుల అనుభవాలు, హెచ్చరికలు**

'డిజిటల్ అరెస్ట్' పేరిట రిటైర్డ్ ఉపాధ్యాయుడి నుంచి రూ.75 లక్షలు, అలాగే రైతు బీమా సొమ్మును ఆన్‌లైన్ మోసగాళ్లు కాజేసిన ఘటనలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

**ఆశ, భయమే ఆయుధాలు**

సైబర్ నేరగాళ్లు భయం, ఆశ అనే ఆయుధాలతోనే అమాయకులను మోసం చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. గుర్తుతెలియని లింకులు ఓపెన్ చేయవద్దని, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని హెచ్చరించారు.

**పిల్లల పర్యవేక్షణ**

ఆన్‌లైన్ గేమింగ్, సోషల్ మీడియా పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వినియోగాన్ని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే భయపడకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

**మన ఊరు - మన పోలీస్**

గ్రామపంచాయతీల్లో పోలీసు సమాచార గోడలు, ఫిర్యాదు పెట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సైబర్ అవగాహన వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. సుమారు 5,000 మంది హాజరైన ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## చిన్నారుల భవిష్యత్తుకు చట్టపరమైన రక్షణ అవసరం

**గద్వాల బ్యూరోఆగస్టు 5 ( నినాదం )** జాతీయ న్యాయ సేవా సంస్థ (NALSA) అమలు చేస్తున్న చిన్నారుల సంక్షేమం మరియు రక్షణకు సంబంధించిన పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా న్యాయ సేవా సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో బుధవారం ఎం.జే.పి.టి.బి.సి.డబ్ల్యూ. ఆర్.ఈ.ఐ.ఎస్. (బాలుర) విద్యాలయం, కేటీదొడ్డి మండలంలో ప్రత్యేక న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ రాజేందర్ ముఖ్య వక్తగా పాల్గొన్నారు. చిన్నారులకు చట్టం కల్పించిన హక్కులు, నల్సా ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం, పోక్సో చట్టం–2012 (POCSO Act), బాల్య వివాహాల నిషేధ చట్టం–2006, బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, విద్యా హక్కు చట్టం–2009 (Right to Education Act), జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం–2015, సైబర్ భద్రతతో పాటు చిన్నారుల రక్షణకు సంబంధించిన ఇతర చట్టాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్నారులు ఎలాంటి వేధింపులు, దుర్వినియోగం లేదా హింసకు గురైన వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించాలని, అలాగే ఉచిత న్యాయ సహాయం అవసరమైన ప్రతి ఒక్కరూ నల్సా టోల్ ఫ్రీ నంబర్ – 15100కు కాల్ చేసి న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ప్రతి చిన్నారికి సురక్షితమైన వాతావరణంలో జీవించే హక్కు, విద్యను అభ్యసించే హక్కు, హింస మరియు దుర్వినియోగం నుండి రక్షణ పొందే హక్కును భారత రాజ్యాంగం మరియు వివిధ బాలల సంక్షేమ చట్టాలు కల్పించాయని వివరించారు. విద్యార్థులు సోషల్ మీడియా, ఇంటర్నెట్‌ను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి (DWO) సునంద, జిల్లా బాలల పరిరక్షణ అధికారి (DCPO) నరసింహ, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, చైల్డ్‌లైన్ ప్రతినిధులు సురేష్ మరియు జయన్న, ఎం. వి. ఫౌండేషన్ హనిమిరెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు 5 (నినాదం ):** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనీ ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి గోడౌన్ రూం సీల్ ను, సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం



సూపరింటెండెంట్ రాజు, డిటి అన్సారీ, ఆర్ అండ్ బి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు మంచి మార్గంలో ముందుకు సాగాలి

**విద్యార్థులకు సామాగ్రి అందజేసిన వెంకట చెల్మరెడ్డి**



**కల్వకుర్తి ఆగస్టు 5 (నినాదం)** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల, మరియు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థుల చదువుకు అవసరమైన సామగ్రిని అందజేసి వారి విద్యాభ్యాసానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఉన్నత విద్యను అభ్యసించి నీ జి వితంలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్, రాంరెడ్డి, వార్డు సభ్యులు సికిందర్ ,మాజీ వార్డు సభ్యులు దున్న భాస్కర్,యువజన కాంగ్రెస్ నాయకులు పక్రుద్దిన్ పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు: కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, ఆగస్టు 5(నినాదం)** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.కలెక్టర్ వెల్లడించిన వివరాల ప్రకారం, 2014 నుంచి 2026 జూలై వరకు జిల్లాలో మొత్తం 1,104 అట్రాసిటీ కేసులు నమోదుకాగా, వాటిలో 908 కేసులు నిజమైనవిగా, 196 కేసులు తప్పుడు కేసులుగా తేలాయి. 859 కేసుల్లో చార్జిషీట్లు, 12 కేసుల్లో శిక్షలు నమోదవగా, 472 కేసులు కోర్టు విచారణలో, 49 కేసులు దర్యాప్తు దశలో ఉన్నాయి.పెండింగ్ కేసులను చట్టపరమైన గడువులోపు పూర్తి చేసి, బాధితులకు ప్రభుత్వం అందించే పరిహారం, పునరావాసం, న్యాయ సహాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, మండల స్థాయిలో ఎస్సీ, ఎస్టీ హక్కులు,




అట్రాసిటీ నిరోధక చట్టంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, పెండింగ్ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. మూడు దశల పరిహార విధానం కింద అధిక శాతం బాధితులకు పరిహారం అందించామని, పోక్సో కేసులను కూడా అత్యంత ప్రాధాన్యతతో విచారిస్తున్నామని చెప్పారు. అలాగే సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేసి సమీప పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# ప్రతి పాఠశాల పురోగతే జిల్లా విజయానికి పునాది

**పీజీఐలో రాష్ట్రంలో తొలి స్థానం లక్ష్యం.. వచ్చే విద్యా సంవత్సరంలో నాగర్‌కర్నూల్‌ను రాష్ట్రంలో నంబర్–1 జిల్లాగా నిలపాలి**

**పీజీఐలో 445 పాయింట్లు సాధించడమే లక్ష్యం.. విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ దిశానిర్దేశం**




**నాగర్ కర్నూల్ ఆగస్టు 5 (నినాదం)** కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం విద్యారంగంలో రాష్ట్రాలు, జిల్లాల పనితీరును సుమారు 70 కీలక సూచికల ఆధారంగా అంచనా వేసి ప్రకటించే పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ)లో తెలంగాణ రాష్ట్రం దేశవ్యాప్తంగా 18వ స్థానంలో నిలిచిందని, రాష్ట్రంలో నాగర్‌కర్నూల్ జిల్లా 333 పాయింట్లతో 9వ స్థానంలో ఉందని జిల్లాను రాష్ట్రంలో తొలి స్థానంలో నిలిపేందుకు అధికారులు లక్ష్యబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో విద్యాశాఖ పనితీరు, పీజీఐలో జిల్లాకు వచ్చిన మార్కులు, వివిధ సూచికల్లో సాధించిన పురోగతి, మెరుగుపరచాల్సిన అంశాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో విద్యారంగ ప్రగతిని వివరించగా, ప్రతి సూచికను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. గత 2025–26 విద్యా సంవత్సరంలో 600 పాయింట్లకు గాను జిల్లా 333 పాయింట్లు మాత్రమే సాధించిందని పేర్కొన్న కలెక్టర్, 2026–27 విద్యా సంవత్సరంలో కనీసం 445 పాయింట్లు సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచేలా సమగ్ర కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత, మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంచడం, బోధనలో నాణ్యతను మెరుగుపరచడం, ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను బలోపేతం చేయడం, పాఠశాలల్లో ఉత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే తరగతి గదులు, తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్, డిజిటల్ బోధనా సదుపాయాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. పీజీఐలో మెరుగైన ఫలితాలు సాధించాలంటే ఒకటి లేదా రెండు అంశాలపై కాకుండా అన్ని సూచికల్లో సమానంగా పురోగతి సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల హాజరు, అభ్యాస ఫలితాలు, ఉపాధ్యాయుల సామర్థ్యాభివృద్ధి, పాఠశాలల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, విద్యా పరిపాలన, పర్యవేక్షణ, సమగ్ర ప్రణాళిక వంటి అన్ని రంగాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రతి మండలం, ప్రతి ప్రభుత్వ పాఠశాలను లక్ష్యంగా చేసుకుని కార్యాచరణ రూపొందించాలని, వెనుకబడిన పాఠశాలలను గుర్తించి ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేయాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు తరచూ పాఠశాలలను సందర్శిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రతి నెలా పురోగతిని సమీక్షించి లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో 600 పాయింట్లకు గాను కనీసం 445 పాయింట్లు సాధించడం లక్ష్యంగా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమిష్టి కృషితో నాగర్‌కర్నూల్ జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంతో పాటు ఆదర్శ జిల్లాగా నిలవడం సాధ్యమేనని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌గా విద్యారంగ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చిన ఆయన, అధికారులు క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పాఠశాలల పనితీరును పర్యవేక్షించాలని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి కిరణ్ కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ నూరుద్దీన్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి మాధవరెడ్డి, వెంకటేశ్వర్ల శెట్టి, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక చట్టాల అమలుతో కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం: సీఐటీయూ

**ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు**

**గద్వాల ప్రతినిధి ఆగస్టు 5 (నినాదం)** కార్మిక చట్టాల అమలు వల్ల దేశంలోని కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలుగుతుందని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ, వీవీ నరసింహ పేర్కొన్నారు.ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం గద్వాల మండలంలోని మదనపల్లి, శెట్టి ఆత్మకూరు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మిక చట్టాల అమలు వల్ల కార్మికులు, ఉద్యోగులపై పని భారం పెరుగుతుందని, జీతభత్యాలు పెరగవని, ఉద్యోగ భద్రతకు భంగం కలుగుతుందని, కార్మిక సంక్షేమ పథకాల అమలు నీరుగారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక చట్టాల వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టాలు జరుగుతున్నందునే దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు కార్మిక చట్టాల సవరణలు, అమలును వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు.బీజేపీ పాలనలో వ్యవసాయ కార్మికుల ఉపాధి పూర్తిగా దెబ్బతిన్నదని, ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో ప్రజల ఆదాయం గణనీయంగా పడిపోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ పెద్ద ఎత్తున పెరిగిందని, దీని వల్ల దేశంలో సామాజిక న్యాయం పూర్తిగా అంతరించిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, వ్యవసాయ, ఉపాధి కూలీల అణచివేత విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న జైల్ భరో కార్యక్రమానికి గ్రామ గ్రామం నుంచి కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సీతారాముడు, కార్మికులు ఆనంద్, రామకృష్ణ, స్వేపర్లు భాగ్యమ్మ, అంజిలమ్మ, ఆశా కార్యకర్త రత్నమ్మ, ఆంజనేయులు, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు**



**గద్వాల బ్యూరో ఆగస్టు 5 (నినాదం )** విద్యార్థినులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు ఆదేశించారు. బుధవారం ఎర్రవల్లి మండలంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న విద్యా బోధన,వసతి,భోజన సౌకర్యాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, తరగతి గదులు, హాస్టల్ గదులు, వంటశాల, భోజనశాల తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, బోధన విధానం, ఆరోగ్య పరిరక్షణపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు, పరిశుభ్రమైన మరియు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి అధికారి బాధ్యతని అన్నారు.విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఆహార పదార్థాల నాణ్యతను ప్రతిరోజూ పరిశీలిస్తూ, సమయానికి పోషకాహారంతో కూడిన భోజనం అందించాలన్నారు. తాగునీరు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినుల హాజరు,విద్యా ప్రమాణాలు,క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల ఆవరణ, మరుగుదొడ్లు, హాస్టల్ గదులు, వంటశాలలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని,విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పాఠశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులు,హాజరు నమోదులు, భోజన మెనూ, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత 4 వీలర్ సర్వీస్ టెక్నీషియన్ శిక్షణ

**కొత్తగూడెం, ఆగస్టు 5(నినాదం)** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో వీవీసీ మోటార్స్ ఆధ్వర్యంలోని వి టు సీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఉచిత 4 వీలర్ సర్వీస్ టెక్నీషియన్ శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.18 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువకులు ఈ శిక్షణకు అర్హులు. కొత్తగూడెంలోని శిక్షణ కేంద్రంలో 30 రోజులపాటు పూర్తిగా ఉచితంగా శిక్షణ అందించనున్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కోర్సుకు కేవలం 30 మంది అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయనున్నందున ఆసక్తి గల యువత వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. శిక్షణ ఆగస్టు 10 నుంచి ప్రారంభం కానుంది.శిక్షణ వివరాలు కోర్సు: 4 వీలర్ సర్వీస్ టెక్నీషియన్( 30 రోజులు), వయస్సు: 18–28 సంవత్సరాల,ప్రారంభ తేదీ: 10-08-2026,సీట్లు: 30 మాత్రమే,ఫీజు: పూర్తిగా ఉచితం.శిక్షణ కేంద్రం: వి టు సీ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్,)1వ అంతస్తు, టాటా మోటార్స్,లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం.సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 8885352258.నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకుని మెరుగైన ఉపాధి అవకాశాలు పొందాలని నిర్వాహకులు కోరారు.

## నేడు టీవీయువీ అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ ప్రధానం



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 5 (నినాదం): తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా టీవీయువీ అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ పురస్కార ప్రదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక జిల్లా అధ్యక్షులు రాంపూర్ అజయ్ తెలిపారు. ఆగస్టు 6న గిరిరాజ్ కళాశాల ఆడిటోరియంలో విద్య, క్రీడలు, కళలు, ఇతర రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డులతో సత్కరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జల సంరక్షణ కోసం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

కొడవటంచ ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు





**భూపాలపల్లి ప్రతినిధి, ఆగస్టు 05(నినాదం):** ఎల్ నినో ప్రభావం కారణంగా ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి ప్రతి రైతు జల సంరక్షణ కోసం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం రేగొండ మండలం గూడెపల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ రైతు సంతోష్ రావు తన వ్యవసాయ క్షేత్రంలో నిర్మించిన ఫామ్ పాండ్‌ను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల సంరక్షణ అత్యంత కీలకమని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి, నీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు. సంతోష్ రావు చేసిన ఈ ప్రయత్నం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. వర్షాభావ సమయంలో ఫామ్ పాండ్స్‌లో నిల్వ ఉన్న నీరు పంటలను రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఫామ్ పాండ్స్ ద్వారా చేపల పెంపకం చేపట్టడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు విబిజి రాంజీ పథకం మరియు ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, భూగర్భ జలాల పెంపులో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. విబిజి రాంజీ పథకం ద్వారా ఫామ్ పాండ్స్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని డిఆర్డీఓకు సూచించారు. అలాగే, ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన పథకం కింద జిల్లాకు మొత్తం 214 ఫామ్ పాండ్స్ మంజూరు కాగా, అందులో 170 పనులు ప్రారంభమై, 131 నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. విబిజి రాంజీ పథకం కింద 372 ఫామ్ పాండ్స్ మంజూరు కాగా, వాటిలో 78 గ్రౌండింగ్ దశలో ఉన్నట్లు వెల్లడించారు. ఫామ్ పాండ్స్ నిర్మాణంలో మన జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కలెక్టర్‌కు దేవస్థానం అధికారులు, పూజారులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. కలెక్టర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై కలెక్టర్ ఆరా తీశారు. నిర్మిస్తున్న ప్రధాన ఆర్చ్ పనులు, అతిథి గృహాన్ని పరిశీలించారు. ప్రతి రోజు ఎంత మంది భక్తులు వస్తున్నారు, వసతి సౌకర్యాలు కల్పన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం సజావుగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భక్తుల వసతులు, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ బాలకృష్ణ, ఎంపిడిఓ వేంకటేశ్వర్లు, నయాబ్ తహసీల్దార్ రజాక్, డిఆర్డీఏ ఎపిడి సంతోష్‌రెడ్డి, సర్పంచ్ రాజేశ్వరరావు, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్, ఎంపిడిఓ వేంకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ రజాక్ పురోహితులు, తదితరులు పాల్గొన్నారు.

# కోవర్టు రాజకీయాలు చేస్తే చర్యలు తప్పవు

ఈటెల తో టచ్ లో ఉంటే పార్టీని వీడండి..

"గోపి" లకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వార్నింగ్





**జమ్మికుంట, ఆగస్టు5 (నినాదం) :** బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవిస్తూ, లోపాయి కారీగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తో రహస్య రాజకీయాలు నడుపుతున్న కోవర్టుల పై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవిస్తూ, లోపాయికారీగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్తో రహస్య రాజకీయాలు నడుపుతున్న కోవర్టులపై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "కోవర్టు రాజకీయాలకు స్వస్తి చెప్పండి... లేదంటే వెంటనే బీఆర్ఎస్ ను వీడి వెళ్లిపోండి!" అంటూ సొంత పార్టీలోని నమ్మకద్రోహులకు స్పష్టమైన అల్టిమేటం జారీ చేశారు. బుధవారం హుజూరాబాద్లోని కే.సీ. క్యాంపులో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు ఇటీవల మృతి చెందిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డికి మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం సమావేశానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీకి వెన్నుపోటు పొడిచే వారి వైఖరిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**కోవర్టు నేతల జాతకాలు నా దగ్గరే ఉన్నాయి..**

బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉంటూనే రహస్యంగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్న ద్రోహుల పూర్తి వివరాలు తన వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు నచ్చని వ్యకులతో చేతులు కలిపి తొత్తులుగా మారితే ఎంతటి వారినైనా సహించబోమని హెచ్చరించారు. గతంలో ఈటల రాజేందర్ వెంట వెళ్లి బీజేపీలో చేరిన కార్యకర్తలను బూత్ స్థాయిలో గుర్తించి, వారిని తిరిగి గౌరవంగా గులాబీ గూటికి తీసుకురావాలని పార్టీ నాయకులకు సూచించారు.

**రాబోయేది గులాబీ రాజ్యమే..**

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అంతర్గతంగా నిర్వహించిన సర్వే ల్లో కూడా రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ 70కి పైగా స్థానాలు గెలిచి మరోసారి ముఖ్యమంత్రి అవుతారని తేలిందని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి కట్టుబడి, నిబద్ధతతో పనిచేసే నాయకులు, కార్యకర్తలకే హుజూరాబాద్ బీఆర్ఎస్లో ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ప్రత్యర్థి ఈటల భజన చేస్తూ పార్టీకి నష్టం చేకూర్చే 'శకుని' పాత్ర పోషిస్తున్న వారికి గులాబీ దళంలో ఏమాత్రం చోటు లేదని, వెంటనే తమ వైఖరి మార్చుకోకపోతే బహిరంగంగా చర్యలు తీసుకుంటామని కౌశిక్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండా శ్రీనివాస్ జమ్మికుంట హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్లు తక్కల్లపల్లి రాజేశ్వరరావు గందె రాధిక శ్రీనివాస్ సీనియర్ నాయకులు తక్కల పల్లి సత్యనారాయణ రావు మాజీ ఎంపీపీ లు సరిగోమ్ముల పావని వెంకటేష్ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి రాణి సురేందర్ రెడ్డి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ ఎడవెల్లి కొండల్ రెడ్డి తో పాటు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు సొసైటీ చైర్మన్లు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రులను కలిసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**హన్మకొండ, ఆగస్టు5 (నినాదం):** ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. బుధవారం కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి అనంతరం కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి వెంట నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర ఎంపీలు ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పర్యావరణ అనుమతులు, అటవీ సంరక్షణ, ప్రజా ప్రాధాన్యత కలిగిన అభివృద్ధి ప్రాజెక్టులతో సహా తెలంగాణకు సంబంధించిన కీలక అంశాలకు సంబంధించిన వినతి పత్రం సమర్పించారు. అలాగే తెలంగాణలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి, తక్షణ నిధుల విడుదల కోసం కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి వినతి పత్రాలు అందజేశారు. ప్రత్యేకించి, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తును 150 మీటర్లకు పెంచేలా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగస్టు5(నినాదం):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ మధుసూదన్ సూచించారు. బుధవారం మొగుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఏఏఎం పెడిసిల్ల, మోట్లపల్లి ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలో ఫార్మసీ అధికారులు, నర్సింగ్ అధికారులు, వైద్యాధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో జ్వరాలపై నిరంతర నిఘా ఉంచి అనుమానిత కేసులను వెంటనే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. తనిఖీల సందర్భంగా సిబ్బంది హాజరు పట్టికలు, వైద్య రికార్డులు పరిశీలించిన ఆయన, చిన్నారులకు అందిస్తున్న టీకాల (వ్యాక్సినేషన్) కార్యక్రమం పురోగతిని సమీక్షించి సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రజలకు నాణ్యంగా అందించేలా ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని డీఎంహెచ్‌వో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ నాగరాణి, వైద్యాధికారులు, ఫార్మసీ అధికారులు, నర్సింగ్ అధికారులు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకరూపం.. బహుదూరం

సర్కారు బడులు పునఃప్రారంభమై నెలన్నర రోజులు

ఇంకా విద్యార్థులకు అందని దుస్తులు

పంపిణీలో తీవ్ర జాప్యం




**వెల్గటూర్,ఆగస్ట్ 05(నినాదం):** సర్కారు బడులను బలోపేతం చేసేందుకు పాఠశాలలకు సంబంధించిన సంక్షేమ పథకాలతో ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం,సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు బడి బాట లాంటి కార్యక్రమాలతో విశేషంగా కృషి చేస్తున్నారు. పాఠశాల ప్రారంభం రోజునే పుస్తకాలు,ఏకరూప దుస్తులు ఇవ్వాలని ఆదేశాలు ఉన్నా.. కానీ ఉమ్మడి వెల్గటూర్ మండలంలో బడులు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా కూడా విద్యార్థులకు పూర్తి స్థాయిలో పంపిణీ కాలేదు. ఉచితంగా పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, తదితర సౌకర్యాలు ఉండడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు పేద,మధ్యతరగతి పిల్లలు ఇష్టపడుతుంటారు. పేద, ధనిక తేడా లేకుండా పిల్లల్లో అసమానతలకు తావివ్వకుండా ఏటా పాఠశాలల్లోనే ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తుంటారు. దీని వలన క్రమశిక్షణతో పాటు అందరూ సమానమనే భావనను పెంపొందిస్తుంటారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఒకటి నుంచి పదవ తరగతి వరకు చదువుకునే పిల్లలకు ఏటా రెండు జతల ఏకరూప దుస్తులు ఇస్తుంటారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలు కేజిబివి,ఆదర్శ,గురుకుల పాఠశాలలు అన్నీ కలిపి 52 వరకు ఉన్నాయి. వీటిలో సుమారు 4000 పైచిలుకు విద్యార్థులు ఉన్నారు. ఈ ఏడాది మండలంలో ఎక్కడ కూడా విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇంతవరకూ అందలేదు. గతేడాది మరీ ఘోరంగా డిసెంబర్ నెల వరకు కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందకపోవడం శోచనీయం. విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో అందకపోవడంతో కొందరు విద్యార్థులు గతేడాది ఇచ్చినవి, ఇంకొందరు మామూలు దుస్తులు ధరించి పాఠశాలకు వస్తున్నారు. వస్త్రం సరఫరా లో ఆలస్యం అవడం వల్ల విద్యార్థులకు సకాలంలో ఏకరూప దుస్తులు సిబ్బంది అందించలేకపోతున్నారు. ప్రభుత్వమే టెస్కో నుంచి వస్త్రాన్ని సరఫరా చేస్తోంది. రెండు జతలకు కుట్టేందుకు ప్రభుత్వమే నిధులు చెల్లిస్తుంది. ఈ వస్త్రమే ఆలస్యంగా రావడంతో కుట్టు పనుల్లో కూడా జాప్యం జరుగుతోంది. వేసవి సెలవుల్లో నే వస్త్రం అందించినట్లయితే పాఠశాల ప్రారంభానికి కుట్టించి ఇచ్చేవారు. సకాలంలో రాకపోవడంతో పంపిణీ ఆలస్యమవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఎదుగుతున్న పిల్లలు కావడంతో గతేడాది ఇచ్చిన దుస్తులు చిన్నవిగా మారాయి. కొందరివి చిరిగిపోయిన అవే వేసుకుని పాఠశాల కు వెళుతున్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు మరింత ఇబ్బందికి గురవుతున్నారు. వెంట తెచ్చుకున్న ఒకటి రెండు జతల తోనే కాలం వెళ్లదీస్తున్నారు. స్వాతంత్ర దినోత్సవం కు మరికొద్ది రోజులే ఉన్నందున అప్పటి వరకైన విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రూ.100కోట్లతో సంగారెడ్డిలో 83 కిలోమీటర్ల

# రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు

జగ్గారెడ్డి, నిర్మల

83 కిలోమీటర్ల మేర అందుబాటులోకి రానున్న కొత్త రోడ్లు

29 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రోడ్లు

54 కిలోమీటర్లు పంచాయతీరాజ్ రోడ్లు

త్వరలోనే పనులు ప్రారంభించేందుకు కసరత్తు

అధికారులతో సమీక్షించిన జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 5 (నినాదం):** సంగారెడ్డి నియోజకవర్గంలో 83కిలోమీటర్ల పొడవున రోడ్లను నిర్మించేందుకు రూ.100 కోట్ల నిధులు మంజూరయ్యాయని జగ్గారెడ్డి, నిర్మల తెలిపారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. ఈ అంశమై ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖలకు చెందిన అధికారులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కనీసం పాడైపోయిన రోడ్లను బాగు చేసేందుకు రెన్యువల్ కూడా చేయించలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో వేసిన రోడ్లనే ఇప్పటికీ ప్రజలు ఉపయోగిస్తున్నారని, మరమ్మతులకు గురికావడంతో పదేళ్లుగా పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రధాన మార్గాలను, గ్రామాలను, మండల కేంద్రాలను, పట్టణాలను కలిపేలా రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొత్తగా కావాల్సిన కొన్ని రోడ్లు, గతంలో పూర్తి చేసి పెండింగులో ఉన్న బిల్లులకు సంబంధించిన అంశాలపై చర్చ జరిగింది. పెండింగ్ బిల్లులను వెంటనే ఇప్పించేలా తాను సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిసి మాట్లాడతానని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

**ఆర్ అండ్ బీ రోడ్లను బాగు చేయనున్నారిలా..**

జాతీయ రహదారి 65 నుంచి వయా లక్డారం, బ్యాతోల్ మీదుగా ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామం వరకు 6.20 కిలోమీటర్ల మేర కొత్త రోడ్డు వేయనున్నారు. జాతీయ రహదారి 65 నుంచి పరివార్ దాబా వద్ద ప్రారంభమై ఇస్మాయిల్ ఖాన్ పేట వరకు 6.50 కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. పెద్దాపూర్ నుంచి అనంత్ సాగర్ వయా తొగర్ పల్లి, అలియాబాద్, కొండాపూర్, మారేపల్లి వరకు 16.10కిలోమీటర్ల మేర రోడ్డును బాగు చేయనున్నారు.

**పంచాయతీ రాజ్ శాఖ నుంచి బాగు చేయనున్న రోడ్లు ఇలా..**

జాతీయ రహదారి 65 నుంచి చిమ్నాపూర్ తండా వరకు 6.67కిలోమీటర్ల మేర రోడ్డు బాగు చేయనున్నారు. సంగారెడ్డి పట్టణంలోని జేసీ బంగ్లా నుంచి మల్కాపూర్ ఎక్స్ రోడ్డు వరకు వయా రాజంపేట వరకు 3.73కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. సంగారెడ్డి నుంచి తాళ్లపల్లి వరకు 1.64కిలోమీటర్ల మేర రోడ్డు బాగు చేయనున్నారు. శంకర్ పల్లి రోడ్డు నుంచి చేర్యాల వరకు 1.97కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. కంది మండలం మామిడిపల్లి నుంచి తున్కిల తండా వయా గొల్లగూడెం తండా వరకు 1.73కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. కంది మండలం ఎర్దనూరు నుంచి ఇస్మాయిల్ ఖాన్ పేట వరకు 1.58కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. శంకర్ పల్లి రోడ్డు నుంచి కంది మండలంలోని కలివేముల, చెర్లగూడెం వరకు 2.76కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. సదాశివపేట మండలంలోని జాతీయ రహదారి 65 నుంచి మెలిగిరిపేట వరకు వయా ఆరూరు మీదుగా 2.95కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. సదాశివపేట మండలం సదాశివపేట నుంచి మాచిరెడ్డిపల్లి వరకు వయా వెంకటపూర్ వరకు 5.72కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. అనంత్ సాగర్ నుంచి సదాశివపేట పట్టణం, వయా రేజింతల్ మీదుగా 3.63కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. సదాశివపేట మండలంలోని మోమిన్ పేట రోడ్డు నుంచి అనంత్ సాగర్ వరకు 4.52కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. కొండాపూర్ మండల కేంద్రం నుంచి ఎదురుగూడెం వరకు 2.35కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. కొండాపూర్ మండలం గొల్లపల్లి నుంచి పరమేశ్వర గుట్ట వరకు 2.87 కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. కొండాపూర్ మండల కేంద్రం నుంచి నాగ్ సాన్ పల్లి వరకు 1.15కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. కొండాపూర్ మండలం మారేపల్లి నుంచి సీహెచ్ కోనాపూర్ వరకు 10.5కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు.

# రేషన్ షాప్ తనిఖీ చేసిన ప్రణవ్..

సన్న బియ్యం తో మా ఆకలి తీరుతుంది లబ్ధిదారులు



**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం) :** జమ్మికుంట పట్టణ పరిధిలోని 11 వార్డులో రేషన్ డీలర్ షాపు ను ఆకస్మికంగా తనిఖీ చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.. షాపులో ఇస్తున్న సన్న బియ్యం గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం ఇస్తే వాటిని ఇతరవాటికి ఉపయోగించే వెళ్లమని, ఇప్పుడు మూడు పూటల కడుపునిండా సన్న బియ్యంతో అన్నం తింటున్నామని ఇలాంటి సన్నబియ్యం ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పొనగంటి విష్ణువర్ధన్, స్థానిక కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షుడు రమేష్, పొనగంటి మల్లయ్య మొలుగూరి సదయ్య వార్డు అధ్యక్షులు, మండల అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 5 ( నినాదం):** బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాదులో బుధవారం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కలిశారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై వారిద్దరి మధ్య చర్చించిన తెలియజేశారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. తానూర్ మండలంలోని బోసి బీసీ సంక్షేమ వసతి గృహ నిర్మాణానికి తక్షణమే కోటీ 70 లక్షల నుంచి రెండు కోట్ల రూపాయల వరకు మంజూరు చేస్తున్నట్లు మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు. అదేవిధంగా పలు పనులకు సంబంధించిన అంశాలను తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ ఏడుకొండలు



**కోదాడ/అనంతగిరి, ఆగస్టు 5 (నినాదం):** సాంకేతికత పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఏడుకొండలు సూచించారు. అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 'సురక్ష కా తిరంగా–టువర్డ్స్ ఎ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఏడుకొండలు మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, విద్యార్థులు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా ఖాతాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఓటీపీలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వవద్దని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. అలాగే మహిళలు, బాలికల భద్రత, ఆన్‌లైన్ మోసాల నివారణ, బాధ్యతాయుతమైన డిజిటల్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారుపేరు శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

పాఠశాలను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్





**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయాన్ని బుధవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయా లను సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, క్రమశిక్షణకు మారుపేరు శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం అని ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థితిలో ఉన్నారని విద్యతో పాటు క్రమశిక్షణను అందించడం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయానికి సాధ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు అధ్యాపకులు చెప్పిన పాఠాలను వింటూ క్రమశిక్షణతో ఉండాలని ఎదుటి వ్యక్తులకు గౌరవం ఇస్తూ పాఠశాల సిద్ధాంతాలను గౌరవించాలని వారికి సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, మీకు సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు తెలపాలని పరిష్కారం కాకపోతే మీ తల్లిదండ్రులకు తెలుపుతూ మా దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. అనంతరం అధ్యాపకులతో మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరైన ఈ పాఠశాలకు ఎలాంటి చెడు పేరు తీసుకురాకుండా నాణ్యమైన విద్యను అందిస్తూ ముందుకు వెళ్లాలని సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతకాల అనిల్ శంకర్ విద్యార్థి సంఘ నాయకులు కొమ్ము నరేష్ శ్రీనివాస్ అనిల్ కౌశిక్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఉదయనిధి బరితెగింపు విమర్శలు !

Editorial

అధికారంలో ఉంటే పెసరం మాటలు..రెచ్చగొట్టే ప్రసంగాలు..సనాతన ధర్మంపై అవాకులు చెవాకులు పేలడం వంటివన్నీ చూశాం. డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ నేపథ్యం ఇది. ఏదిపడితే అది మాట్లాడిన తీరుపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. డిప్యూటి సిఎంగా అధికారం వెలగబెడుతూనే సనాతన ధర్మంపై నోరు పారేసుకున్నాడు. ఇలాంటి వారికి నటుడు ప్రకాశ్ రాజ్ లాంటి వారు చెంచాలుగా ఉన్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు తమిళనాట రచ్చరేపాయి. త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యలకు అరెస్టయి, కోర్టు తీర్పుతో బెయిల్‌పై బయటకు వచ్చాడు. అయినా తన పెడసరం మాటలాను తగ్గించుకుంటా నని అనడం లేదు. డిప్యూటి సిఎంగా పనిచేసిన వ్యక్తి కొంత సంయమనంగా ఉండాలి. అంత మాత్రాన నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేస్తానంటే కుదరదు. తాత కరుణానిధి, తండ్రి స్టాలిన్ సంపాదించిన పొలిటికల్ క్రెడిబిలిటీని వివాదాస్పద వ్యాఖ్యలతో మంటకలిపేయడం లక్ష్యంగా ఉదయనిధి రాజకీయాలు సాగుతున్నాయి. తమిళనాడు రాజకీయ చరిత్రలో నాయకుల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణం. అయితే రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లడం ఆందోళన కలిగించే విషయం. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన ఇమేజ్‌ను దిగజార్చే అవకాశాలున్నాయి. శశికళ నుంచి నేటి త్రిష కామెంట్స్ వరకు ఆయన వ్యవహార శైలి రాజకీయాల్లో నైతికతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. నిరసనల్లో పొలిటికల్ పాయింట్లు మాట్లాడకుండా వ్యక్తిగత దాడులకు దిగడం సరైన పద్ధతి కాదన్నది అందరూ ముక్త కంఠంతో విమర్శించారు. ఈ తరహా వివాదాస్పద వ్యాఖ్యలు రాబోయే రోజుల్లో డీఎంకే పార్టీకి ఎలాంటి రాజకీయ మూల్యాన్ని చెల్లించేలా చేస్తాయో వేచి చూడాలి. అయితే రాజకీయాల్లో విమర్శలు సహజమే.. కానీ వ్యక్తిగత స్థాయికి దిగజారి మహిళలపై నోరు పారేసుకోవడం ఉదయ్ నిధి స్టాలిన్ వంటి నేతలకు మాత్రమే సాధ్యమని రుజువు చేసుకున్నారు. నటి త్రిషపై ఆయన చేసిన వ్యాఖ్యలతో తమిళనాడు ఒక్కసారిగా భగ్గుమంది.. అయితే ఇలాంటి మాటలు మాట్లాడటం ఆయనకు కొత్తేమీ కాదు. సనాతన ధర్మంపై ఆ మధ్య నోరు పారేసుకున్న ఉదయనిధి స్టాలిన్, గతంలోనూ నోటికి ఎంతొస్తే అంత మాట్లాడేవారు. తంజావూరులో కావేరి నీటి పంపకాల అంశంపై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడిన సందర్భంగా ప్రభుత్వ తీరును, ముఖ్యమంత్రి విజయ్‌ను తీవ్రంగా విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం మానేసి డీఎంకేపై రాజకీయ కక్షసాధింపులకు విజయ్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఉదయనిధి ప్రసంగిస్తున్న సమయంలో డీఎంకే కార్యకర్తలు నటి త్రిష పేరును నినాదాలుగా చేయడం ప్రారంభించారు. దానికి స్పందించిన ఉదయనిధి మన ప్రాంతానికి నీళ్లు రాకపోయినా పర్లేదు అక్కడ నీళ్లు చేరాలనేది ఆయన ఆలోచన అని డబుల్ మీనింగ్ వచ్చేలా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సహా పలువురు రాజకీయ నాయకులు దీనిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నీచమైన మాటలతో మహిళలను కించపరిచా రని విమర్శిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ మహిళలను ప్రత్యర్థుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఆయన ఎమ్మెల్యే కాకముందు నుంచి కూడా వరుస వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. 2021 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి ముఖ్యమంత్రి పళనిస్వామిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శశికళ కాళ్లను పట్టుకోవడానికి పళనిస్వామి శవంలా పాకారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రసంగం వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అన్నాడిఎంకె నాయకులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆయనపై డిఫమేషన్ కేసు కూడా నమోదు చేశారు. మహిళా నాయకులను, రాజకీయ ప్రత్యర్థులను దిగజార్చేలా మాట్లాడటం ఆయన శైలిగా మారిందనే విమర్శలు వచ్చాయి. విజయ్ నేతృత్వంలోని టీవీకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయనిధి తన వ్యాఖ్యల జోరు తగ్గించలేదు. దీనికితోడు అధికారం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నాడు. మీడియా సమావేశంలో,తన ఎక్స్ ఖాతా పోస్ట్ ద్వారా ముఖ్యమంత్రి విజయ్‌ను సూటిగా లక్ష్యంగా చేసుకున్నారు. అసెంబ్లీ గౌరవానికి భంగం కలిగించేలా కుట్టి స్టోరీ చెప్పడం తగదని వ్యాఖ్యానించారు. చెంగల్పట్టు కోర్టులో భర్త కోసం వెతుకుతున్న భార్య కథ తమిళనాడు అంతటికీ తెలుసంటూ వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు. విజయ్, ఆయన భార్య సంగీత మధ్య ఉన్న వివాదాలను ఈ రకంగా ప్రస్తావించడంపై టీవీకే శ్రేణులు భగ్గుమన్నాయి. మరో సందర్భంలో మాట్లాడిన ఉదయ్ నిధి త్వరలోనే టీవీకే ఎమ్మెల్యేలు అసెంబ్లీ ప్రాంగణంలో ఐటమ్ పాటలకు డాన్సులు చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలు శాసనసభ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. డిఎంకె అధినేత స్టాలిన్ తన కుమారుడిని కంట్రోల్ చేసుకోవాల్సిందే. లేకుంటే ఈ విపరీతాలు ఎంతకైనా దారితీస్తాయి. విమర్శలకు అలవాటు పడ్డ ఉదయనిధి ఇకముందు వివాదాలు సృష్టించేలా మాట్లాడకుండా ఉండలేడు. అందువల్ల డిఎంకె అధినేత స్టాలిన్‌ను అదుపులో పెట్టుకోకుంటే మూల్యం చెల్లించడం ఖాయం.

## హర్మూజ్ తెరవకుంటే అంతే సంగతులు

### మరోమారు ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరిక



**వాషింగ్టన్,ఆగస్ట్ 5 ( నినాదం):** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని సాధ్యమైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తమ చర్చలు సానుకూలంగా సాగుతున్నా.. వాటిని ఆ దేశం బహిరంగంగా ఖండించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈసారి చర్చల నుంచి వెనక్కి తగ్గితే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయని టెహ్రాన్‌ను హెచ్చరించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతి పెద్ద దాడికి అమెరికా సిద్ధమవుతున్న సమయంలో ఇరాన్ తమను సంప్రదించి చర్చలకు రావాలని కోరిందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై మరో 48 గంటల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. టెహ్రాన్ అణ్వాయుధాలు కలిగి ఉండేందుకు అమెరికా ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోదని అధ్యక్షుడు పునరుద్ఘాటించారు. హర్మూజ్ జలసంధిలో నౌకల స్వేచ్ఛాయుత రాకపోకలకు సంబంధించి ఇరాన్, ఒమన్‌తో కలిసి తాము చర్చలు జరుపుతున్నామని అగ్రరాజ్యం వెల్లడించింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. అయితే ఈ ప్రకటనను ఇరాన్ ఖండించింది. ఒమన్‌తో తాము జరుపుతున్న చర్చల్లో అమెరికా భాగస్వామ్యం ఏమాత్రం లేదని తెలిపింది. తమ సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను కాపాడే కొత్త సముద్ర రవాణా విధానాన్ని ఏర్పాటు చేయడంపైనే ఈ చర్చలు సాగుతున్నాయని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ తాజా హెచ్చరికలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏ మలుపు తిరుగుతాయన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## సాగు 'బాట'.. రైతుకు 'భరోసా'!

### సకాలంలో పామాయిల్ మొక్కలు అందించాలి
### అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు
### ఆయిల్ ఫెడ్ ప్రత్యేక అధికారితో మంత్రి సమీక్ష



**దమ్మపేట, ఆగష్టు 5(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో పామాయిల్ (ఆయిల్ పామ్) సాగు విస్తీర్ణం గణనీ యంగా పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుం డా సకాలంలో మొక్కలను అందిం చాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలోని వారి నివాసం నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆయిల్ ఫెడ్ ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న పరిస్థితులపై మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు.

**లక్ష్యానికి అనుగుణంగా అడుగులు..**

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అందుకు తగ్గట్టుగానే రైతులు కూడా భారీగా ముందుకు వస్తున్నారని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా రైతులకు నాణ్యమైన మొక్కలను సకాలంలో పంపిణీ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆయిల్ ఫెడ్ పరిధిలోని ప్రభుత్వ నర్సరీలలో ఒకవేళ మొక్కల కొరత ఉంటే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రైవేట్ నర్సరీల నుంచి నాణ్యమైన పామాయిల్ మొక్కలను సేకరించి రైతులకు సరఫరా చేయాలని స్పష్టం చేశారు. సాగు విస్తీర్ణం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని, మొక్కల పంపిణీలో ఎక్కడా జాప్యం జరగడానికి వీల్లేదని నిరూపించారు. లాభదాయకమైన పామాయిల్ సాగుతో రైతుల ఆర్థిక స్థితిగతులను మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని, అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

# పెన్సిలిన్ ఆవిష్కర్త ఫ్లెమింగ్

## నేడు అలెగ్జాండర్ ఫ్లెమింగ్ జయంతి



వెయ్యేళ్ల కాలంలోనే అతి గొప్ప ఆవిష్కరణగా, కోట్లాది మంది ప్రాణాలకు రక్షణగా గుర్తింపు పొందింది 'పెన్సిలిన్'. వైద్యశాస్త్రంలో అద్భుతమైన యాంటీ బయాటిక్ మందుగా పేరుపొందిన పెన్సిలిన్ పేరు చెప్పగానే వెంటనే స్ఫురించే పేరు అలెగ్జాండర్ ఫ్లెమింగ్. తొలి యాంటీ బయోటిక్‌గా పేరొందిన ఆ మందును కనిపెట్టిన శాస్త్రవేత్త అలగ్జాండర్ ఫ్లెమింగ్. ప్రపంచంలో అత్యంత విస్తృతంగా ఉపయోగించే యాంటీ బయాటిక్.

వేరే ప్రయోగం చేస్తుండగా జరిగిన చిన్న పొరపాటు వల్ల ఇది బయట పడడం విశేషం. పెన్సిలిన్ వల్ల క్షయ, న్యూమోనియా, టైఫాయిడ్ లాంటి ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుంచి మానవాళికి రక్షణ కలుగుతోంది. దీన్ని కనిపెట్టినందుకు ఫ్లెమింగ్ 1945లో నోబెల్ బహుమతిని పొందారు.

సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ (ఆగస్టు 6, 1881 – మార్చి 11, 1955) స్కాట్లాండుకు చెందిన జీవ శాస్త్రవేత్త, వైద్యుడు. 1923 లో కనుగొన్న ఎంజైములు, లైసోజైములు, 1928 లో కనుగొన్న ప్రపంచ మొట్ట మొదటి యాంటీ బయోటిక్ పెన్సిలిన్ ఆయన పరిశోధనల్లో ముఖ్యమైనవి. పెన్సిలిన్ కనుగొన్నందుకు ఆయన 1945లో హోవర్డ్ ఫ్లోరే, ఎర్నెస్ట్ బోరిస్ చైన్ లతో కలిసి వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్నాడు. బ్యాక్టీరియాలజీ, ఇమ్యునాలజీ, కీమోథెరపీ మీద అనేక వ్యాసాలు రాశారు.

స్కాట్లాండ్‌లో 1881 ఆగస్టు 6న రైతు కుటుంబంలో పుట్టిన ఫ్లెమింగ్, ఏడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మధ్యలోనే ఆపేసి షిప్పింగ్ కంపెనీలో గుమాస్తాగా చేరాల్సి వచ్చింది. అనుకోకుండా ఆస్తి కలిసి రావడంతో తిరిగి ఇరవయ్యేళ్ల వయసులో చదువును కొనసాగించడం ప్రపంచానికెంతో మేలు చేకూర్చింది. సెయింట్ మేరీస్ కాలేజీలో వైద్యవిద్యలో చేరి చురుగ్గా చదువుతూనే రైఫిల్ షూటింగ్, ఈత, వాటర్‌పోలో క్రీడల్లో బహుమతులు పొందుతూ ఉండేవారు. మేరీ మెడికల్ కాలేజీ నుంచి 1906 లో ఈయన డిగ్రీ తీసుకున్నారు. డిగ్రీ పొందాక పరిశోధనల్లో నిమగ్నమయ్యారు.

మొదటి ప్రపంచ యుద్ధం ఫలితంగా 1918 లో మళ్ళీ సెయింట్ మేరీ మెడికల్ కాలేజీకి చేరారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలవడంతో సైనికులకు చికిత్సలు చేసే బృందానికి నాయకత్వం వహించారు. గాయాలకు సూక్ష్మజీవుల వల్ల ఇన్ఫెక్షన్ సోకి చాలా మంది సైనికులు చనిపోవడాన్ని గమనించిన ఫ్లెమింగ్, యుద్ధానంతరం బ్యాక్టీరియాపై పరిశోధనలు చేయసాగాడు. లండన్ లోని సెయింట్ మేరీస్ హాస్పిటల్‌లోని ప్రయోగశాలలోని ఇన్‌క్యులేషన్ విభాగంలో ఫ్లెమింగ్ ఇన్ఫ్లుఎంజా వైరస్‌తో ప్రయోగాలు చేశారు. వాటిలో భాగంగా 'స్టెఫైలో కోకి' సూక్ష్మజీవులపై పరిశోధన చేస్తుండగా ఓ రోజున చిన్న పొరపాటు జరిగింది. ఆ బ్యాక్టీరియా ఉన్న పాత్రలను బల్లపై పెట్టి మర్చిపోయి ఇంటికి వెళ్లిపోయారు. ఆ మర్నాడు వచ్చి చూస్తే బయటి వాతావరణం ప్రభావం వల్ల ఓ పాత్రలో నీలిరంగులో బూజులాంటి తెట్టు (ఫంగస్) కట్టి ఉండడం గమనించారు. చిత్రంగా ఆ బూజు ఆశించినంత మేరా పాత్రలో సూక్ష్మజీవులు నాశనమై కనిపించాయి. అంటే ఆ బూజులో సూక్ష్మజీవులను చంపే పదార్థమేదో ఉందని తెలుసు కున్నారు.

దాంతో ఫ్లెమింగ్ దానిపై పరిశోధనలు చేసి చిన్న కుంచెలాగా ఉండే పదార్థాన్ని వేరుచేయ గలిగారు. లాటిన్‌లో పెన్సిలియమ్ అంటే చిన్న కుంచె అనే అర్థం ఉండడంతో దానికి 'పెన్సిలిన్' అని పేరు పెట్టారు. దాన్ని 1928లో కనిపెట్టగా, మరిన్ని పరిశోధనలు చేసి ఓ మందుగా మార్చి వాడుకలోకి తీసుకు రావడానికి 17 సంవత్సరాలు పట్టింది. దీంతో యాంటీ బయాటిక్ యుగానికి నాంది పలికినట్టయింది.

ప్రచురించిన నివేదికలలో ఫ్లెమింగ్ ఇలా అంటారు: ఒకరు కొన్నిసార్లు తాను వెతకని దాన్ని కనుగొంటారు. నేను సెప్టెంబర్ 28, 1928 న తెల్లవారు జామున మేల్కొన్నప్పుడు, ప్రపంచం లోని మొట్టమొదటి యాంటీ బయాటిక్ లేదా బ్యాక్టీరియా కిల్లర్‌ను కనుగొనడం ద్వారా ఔషధం మొత్తాన్ని విప్లవాత్మకంగా మార్చాలని నేను ఖచ్చితంగా అనుకోలేదు. కానీ నేను సరిగ్గా అదే చేశానని అనుకుంటున్నాను.

1942 లో యునైటెడ్ స్టేట్స్‌లో స్ట్రెప్టోకోకల్ సెప్టిసిమియాకు మొదటి రోగికి విజయ వంతంగా చికిత్స అందించబడింది.

రెండవ ప్రపంచ యుద్ధంలో సైనికుల మరణాలు మరియు విచ్ఛేదనం సంఖ్యను తగ్గించడానికి పెన్సిలిన్ సహాయ పడింది. రికార్డుల ప్రకారం, 1943 మొదటి ఐదు నెలల్లో 400 మిలియన్ యూనిట్ల పెన్సిలిన్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసే సమయానికి, అమెరికా కంపెనీలు నెలకు 650 బిలియన్ యూనిట్లను తయారు చేస్తున్నాయి.

అలెగ్జాండర్ ఫ్లెమింగ్ స్కాటిష్ జీవశాస్త్రవేత్త, వైద్య రసాయన శాస్త్రవేత్త (ఫార్మకాలజిస్ట్) కాగా, ఆయన కనిపెట్టిన "ఎంజైము లైసోజైము(1923 ), అంటి బయోటిక్ ' పెన్సిలిన్(1928 )' ముఖ్యమైనవి. 1945లో వైద్యశాస్త్రానికి నోబెల్ బహుమానం ఈ పెన్సిలిన్ కనుగొన్నందుకు ఫ్లెమింగ్ తో పాటు హెవార్డ్ ఫ్లోరె, ఎర్నెస్ట్ చెయిన్ అనే మరో ఇద్దరు శాస్త్రవేత్తలకు కూడా ఇచ్చారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

## మోదీ ఓటమి ఎరుగని ధీరుడా?

### ప్రజా నిరసన తుఫానులో భగ్నమైన కమలనాథుల అజేయ కోటలు!



నరేంద్ర మోదీ రాజకీయం అంటేనే ఓటమెరుగని అజేయ ఆధిపత్యం, ఉత్తరాది గుండెకాయలో చెక్కుచెదరని అధికార పక్ష కోటలు అనే అభిప్రాయం గత దశాబ్ద కాలంగా భారత రాజకీయాల్లో బలంగా పాతుకుపోయింది. కానీ, ఇటీవల వెలువడిన బీహార్‌లోని బాంకీపూర్, మధ్యప్రదేశ్‌లోని దాటియా అసెంబ్లీ నియోజకవర్గాల ఉపఎన్నికల ఫలితాలు ఆ రాజకీయ రథచక్రాల వేగానికి అత్యంత గట్టి బ్రేకులు వేశాయి. సోమవారం అధికారికంగా వెలువడిన ఈ ఎన్నికల తీర్పు కేవలం రెండు అసెంబ్లీ స్థానాల గెలుపోటములకు మాత్రమే పరిమితమైన సాధారణ అంశం కానే కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యక్తిగత బ్రాండ్ ఇమేజ్‌పై, అలాగే దశాబ్దాలుగా అధికార పార్టీ నిర్మించుకుంటూ వచ్చిన సంస్థాగత బలమైన ఆధిపత్యంపై క్షేత్రస్థాయి ప్రజల్లో రూపుదిద్దుకుంటున్న తీవ్ర అసంతృప్తికి, నిరసనకు స్పష్టమైన నిదర్శనం. సొంత పాలనలో ఉన్న రాష్ట్రాల్లో, పార్టీకి అత్యంత సురక్షితమైనవిగా భావించే సొంత కోటల్లోనే ఎదురైన ఈ ఘోర పరాభవం కమలనాథుల అధిష్టానానికి ఒక భయంకరమైన స్వప్నంలా మారింది. 1995 నుంచి వరుసగా విజయం సాధిస్తూ, చివరికి పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కుటుంబానికి అత్యంత బలీయమైన పట్టున్న బాంకీపూర్ వంటి పక్కా పట్టణ కోటలో జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ చేతిలో అధికార పక్షం ఘోరంగా ఓడిపోవడం సామాన్యమైన విషయమేమీ కాదు. అక్కడ 19,324 ఓట్ల భారీ మెజారిటీతో ప్రశాంత్ కిశోర్ విజయం సాధించడం, మరోవైపు మధ్యప్రదేశ్ లోని దాటియా స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఘనశ్యామ్ సింగ్ నెగ్గడం గమనిస్తే.. కమలనాథులకు ఏమాత్రం తిరుగులేదనుకున్న ఓటర్ల మనోభావాలలో ఎంతటి గుణాత్మకమైన మార్పు వచ్చిందో స్పష్టంగా అర్థమవుతోంది.

గత దశాబ్ద కాలంగా ప్రచార సాధనాలు, అధికార పక్ష నాయకులు కలసి ఎంతో కష్టపడి నిర్మించిన 'అజేయమైన నాయకుడు' అనే ప్రధాని మోదీ ఇమేజ్‌ను ఢిల్లీ కేంద్రంగా సాగిన యువజన నిరసనలు, వీధి పోరాటాలు క్షేత్రస్థాయిలో తీవ్రంగా దెబ్బతీశాయి. ఒకప్పుడు ప్రజల్లో ప్రధాని మోదీ పట్ల ఉన్న గౌరవ భావం స్థానంలో నేడు తీవ్రమైన విమర్శలు, పరిహాసాలు చోటుచేసుకున్నాయి. అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణల సంస్థ బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం అధికార పార్టీ సాధించే మొత్తం ఓటు షేర్‌లో మోదీ వ్యక్తిగత ప్రజాదరణ వాటానే దాదాపు 40 శాతం వరకు ఉంటుంది. మరి అలాంటి అత్యంత కీలకమైన నాయకుడి వ్యక్తిగత బ్రాండ్ ఇమేజ్ క్రమంగా మసకబారడం, ప్రచారంలో వాడుకునే 56 ఇంచుల నాయకుడి ప్రతిష్ఠపై క్షేత్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతుండటం అనేది రాబోయే రోజుల్లో అధికార పార్టీ భవిష్యత్తు ప్రచార వ్యూహాలకు తీవ్రమైన గొడ్డలిపెట్టు లాంటిదే అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఫలితాల వెనుక కేవలం భావోద్వేగ లేదా ముందస్తు సైద్ధాంతిక విజ్ఞప్తుల కంటే ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న భౌతిక, ప్రాథమిక సమస్యలే అత్యంత కీలక పాత్ర పోషించాయి. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, విద్యా వ్యవస్థలో తీవ్రమైన లోపాలు, పదేపదే జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలు, తమ హక్కుల కోసం నిరసన తెలుపుతున్న విద్యావంతులైన విద్యార్థులపై ప్రభుత్వం ప్రయోగిస్తున్న తీవ్ర పోలీసు అణచివేత వంటి అంశాలు సామాన్య ప్రజల్లో మోదీ సర్కారుపై ఉన్న ఆగ్రహానికి తీవ్రంగా ఆజ్యం పోశాయి. బాంకీపూర్ ఏమీ వెనుకబడిన గ్రామీణ ప్రాంతం కాదు, అది పాట్నా నగర పరిధిలోని విద్యావంతులు, ఎగువ మధ్యతరగతి, అగ్రకులాల జనాభా ఎక్కువగా ఉండే పట్టణ నియోజకవర్గం. ఇన్నాళ్లూ అధికార పక్షానికి అత్యంత సానుకూలమైన అండగా ఉండే ఇలాంటి వర్గాలు కూడా ప్రభుత్వ ప్రచార ఆర్భాటాలను పూర్తిగా తిరస్కరించి, ప్రజా సమస్యల ఆధారంగానే తీర్పు ఇచ్చాయని ఈ ఓటమి స్పష్టంగా రుజువు చేసింది.

అన్నింటికంటే ముఖ్యంగా, మోదీకి వ్యతిరేకంగా ఓటర్లందరూ ఒకే సమర్థుడైన అభ్యర్థి వెనుక ఏకమవుతున్నారనే సరికొత్త రాజకీయాన్ని ఈ ఫలితాలు చాటిచెప్పాయి. ఇప్పటివరకు ప్రతిపక్షాల మధ్య ఉండే అంతర్గత విభేదాలు, ఇతర పార్టీల పోటీల వల్ల అధికార పార్టీ వ్యతిరేక ఓట్లు చీలిపోయి అంతిమంగా అధికార పక్షం లబ్ధి పొందేది. కానీ బాంకీపూర్, దాటియా ఫలితాలు అందించిన పాఠాలు పూర్తిగా వేరుగా ఉన్నాయి. ప్రజలు తమ పాత రాజకీయ అనుబంధాల కంటే అధికార పక్షాన్ని ఓడించగల బలమైన ప్రత్యామ్నాయ అభ్యర్థికే ఓటేస్తున్నారని స్పష్టమవుతోంది. ఇది భవిష్యత్తులో రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ లాంటి ప్రతిపక్ష శక్తులు ఏకమై పోరాడటానికి, నియోజకవర్గ స్థాయిలో వ్యూహాత్మకంగా అధికార పక్షాన్ని దెబ్బతీయడానికి ఒక పెద్ద ఊపును, మార్గాన్ని ఇస్తుంది.

అంతేకాకుండా, ఒక బలమైన నాయకుడి రాజకీయాధిపత్యం బలహీనపడే కొద్దీ ప్రజాస్వామ్య వ్యవస్థల్లో గుణాత్మక మార్పులు రావడం సైజం. ప్రధాని రాజకీయ ఇమేజ్ దెబ్బతింటే, ఇన్నాళ్లూ ప్రభుత్వ ఒత్తిడికి లోనైన వార్తా సాధనాలు, న్యాయస్థానాలు వంటి రాజ్యాంగ వ్యవస్థలు కూడా పునరుజ్జీవనం పొందేందుకు నూతన స్థలం ఏర్పడుతుంది. అధికార పార్టీపై తీవ్రస్థాయిలో నిష్పాక్షికమైన నివేదికలు, క్రియాశీలక న్యాయ సమీక్షలు పెరిగే కొద్దీ ప్రభుత్వానికి మునుపటి లాంటి కవచాలు కరువవుతాయి. కనుక, ఈ ఉపఎన్నిక ఫలితాలను కేవలం రెండు నియోజకవర్గాల సాధారణ ఓటమిగా భావిస్తే కమలనాథులకు మున్ముందు మరిన్ని భయంకరమైన రోజులు తప్పవు. కేవలం భావజాల ప్రచారాల కంటే ప్రజా సమస్యలే ముఖ్యమని భావిస్తున్న ఓటర్ల మనోభావాలలో వచ్చిన మార్పును అంగీకరించి, తీరు మార్చుకోకపోతే అధికార పార్టీ తన సొంత గడ్డపైనే మరింత ప్రజాదరణను కోల్పోక తప్పదు.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

అవసరమైతే వందసార్లయినా

## అరెస్ట్ అవుతా

### ఎవరి బెదిరింపులకు లొంగేది లేదు: ఉదయనిధి



**చెన్నై,ఆగస్ట్5(నినాదం):** సినీ నటి త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యల వివాదంలో అరెస్టయి, విడుదలైన.. డీఎంకే సీనియర్ నేత, తమిళనాడు ప్రతిపక్ష నాయకుడు ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విడుదల అనంతరం తన తండ్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌తో ఉన్న ఫొటోను సోషల్ మీడి యా 'ఎక్స్'లో షేరే చేసిన ఆయన.. రాజకీయ ఒత్తిళ్లకు తాను భయపడబోనని స్పష్టం చేశారు. 'నేను కలైంజర్ మనవడిని.. ఎంకే స్టాలిన్ కుమారుడిని.. డీఎంకే కార్యకర్తను. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదు. రైతుల కోసం పోరాడే క్రమంలో ఒక్కసారి కాదు.. అవసరమైతే వందసార్లు అరెస్ట్ అయ్యేందుకైనా సిద్ధమే. ప్రజాసేవను ఎలాంటి అణచివేత ఆపలేదు' అని ఉదయనిధి స్టాలిన్ తన ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. అంతకుముందు.. త్రిషా కృష్ణన్‌పై ఉధయనిధి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. దీంతో మంగళవారం(ఈనెల 4న) పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం సాయంత్రం విడుదల చేశారు. ఆ తర్వాత అధికార పక్షాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారాయన. రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం.. ప్రజల దృష్టిని మళ్లించేందుకే తనను అరెస్ట్ చేయించిందని ఆరోపించారు. తంజావూరులో తాను చేసిన ప్రసంగాన్ని వక్రీకరించి అసత్య ప్రచారం చేశారని, తప్పుడు కేసులు బనాయించి రాజకీయంగా వేధించేందుకు యత్నించారన్నారు. అరెస్ట్ చేసిన సమయంలో తానేమాత్రం భయపడలేదని, మీడియా ఎదుట ఈ చర్యను హాస్యాస్పదంగా భావిస్తున్నానని చెప్పి మరీ పోలీసులతో వెళ్లానని తెలిపారు. తానెప్పుడూ పారిపోలేదని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గబోనని చెప్పుకొచ్చారు ఉదయనిధి. లాగే గతంలో కరూర్ తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ.. అధికార పక్షంపై ఉధయనిధి విమర్శలకు దిగారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించకుండా రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. తన అరెస్ట్‌ను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన డీఎంకే కార్యకర్తలు, మిత్రపక్ష, ఇతర రాజకీయ పార్టీల నేతలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## దుబాయ్‌లో పాతబస్తీ యువతి మిస్సింగ్

### నాలుగు నెలలుగా సమాచారం లేక ఆందోళన
### శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

**హైదరాబాద్,ఆగస్ట్5(నినాదం):** దుబాయ్‌లో హైదరాబాద్ యువతి మిస్సింగ్ కలకలం రేపుతోంది. గత కొద్ది నెలలుగా ఆమె నుంచి ఎటువంటి ఫోన్ కాల్స్ కానీ.. సమాచారం కానీ లేకపోవడంతో ఆందోళన చెందిన ఆమె కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు ఆర్జీఐఏ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతబస్తీకి చెందిన ఓ కుటుంబ పెద్ద మృతిచెందడంతో ఆ కుటుంబం ఆర్థికంగా బాగా చితికిపోయింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తన కుటుంబాన్ని పోషించేందుకు వైద్య విద్య పూర్తి చేసిన ఓ యువతి (24) ఉపాధి కోసం దుబాయ్‌కు వెళ్లింది. గత ఏడాది ఆగస్టులో దుబాయ్‌కు వెళ్లిన ఆమె అక్కడి ఓ ఆస్పత్రిలో విధుల్లో చేరింది. దుబాయ్ వెళ్లిన తర్వాత సదరు యువతి కొంత కాలం పాటు కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడేది. అయితే గత నాలుగు నెలలుగా ఆమె నుంచి ఎటువంటి సమాచారం లేదు. ఆమె రెండు ఫోన్లకు కాల్ చేసినా పనిచేయడం లేదు. దీంతో కంగారుపడిపోయిన కుటుంబసభ్యులు దుబాయ్‌లో ఉన్న తెలిసి వారి ద్వారా ఆరా తీశారు. అయినప్పటికీ యువతి ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలోనే యువతి కుటుంబసభ్యులు శంషాబాద్‌లోని ఆర్జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## తమిళనాట తొలి బడ్జెట్ ప్రవేశ పెట్టిన విజయ్ ప్రభుత్వం

### 'అన్నన్ సీర్ తిట్టమ్'నకు బడ్జెట్‌లో రూ.812 కోట్లు కేటాయింపు.. పథకంకింద వధువుకు 8 గ్రాముల బంగారం, ఒక పట్టుచీర

**చెన్నై,ఆగస్ట్5(ఆర్ఎన్ఎ):** తమిళనాడు ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టింది. సీఎంగా విజయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకొచ్చిన తొలి బడ్జెట్ కావడంతో సర్వత్రా ఆసక్తి వ్యక్తమైంది. ఆర్థిక మంత్రి ఎన్. మేరీ విల్సన్ దీనిని సభ ముందుంచారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, మహిళా సంక్షేమం, మౌలిక సదుపాయాలపై విజయ్ సర్కార్ ఈ పద్దులో ప్రధానంగా దృష్టిసారించింది. ఎన్నికల హామీల్లో భాగమైన 'అన్నన్ సీర్ తిట్టమ్'ను టీవీకే ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో ప్రకటించింది. దానికింద వధువుకు 8 గ్రాముల బంగారం, ఒక పట్టుచీరను అందిస్తారు. ఈ పథకం కోసం రూ. 812 కోట్లు కేటాయించారు. 2031 నాటికి ఐదు లక్షల మందికి కృత్రిమ మేధలో శిక్షణ ఇస్తామని ప్రకటించింది. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులకు ఈ శిక్షణ అందనుంది. వెట్రిథిరన్ ట్రైనింగ్ స్కీమ్ కింద దశలవారీగా లక్షమంది ఉద్యోగార్థులు నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందనున్నారు. రూ. 2వేల కోట్లతో విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్స్ అందించేందుకు వెట్రి ల్యాప్‌టాప్ స్కీమ్‌ను బడ్జెట్‌లో ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకీకరణ కోసం ఈ ఏడాదికి రూ. 300 కోట్లు కేటాయించారు. 'పుతియా పయనం–పుతియా వేగం' పథకం కింద 11వ తరగతి చదివే 5.3 లక్షల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందించనున్నారు. వాటితో పాటు హెల్మెట్లు, వాటిల్ బాటిళ్లు ఇవ్వనున్నారు. కుటుంబ పెద్దగా ఉన్న మహిళకు ప్రతినెలా రూ. 2,500, ఏడాదికి ఉచితంగా 6 వంటగ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగ యువతకు ఆర్థిక సాయం, మహిళలకు అన్ని ప్రభుత్వ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం వంటి హామీలపై మాత్రం బడ్జెట్లో ప్రకటన రాలేదు.



# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

## జిల్లాలో ఇప్పటివరకు 86.98 శాతం ఓటర్ల వివరాలు డిజిటలైజ్

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం, ఆగస్టు 05(నినాదం ):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ★జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ★ ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 86.98 శాతం ఓటర్ల వివరాలు డిజిటలైజ్ అయ్యాయని, పోలింగ్ స్టేషన్ వారీగా డిజిటలైజేషన్ నివేదికను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేస్తామని చెప్పారు. ప్రత్యేక పరిశీలనలో జిల్లాలో 95,740 మంది ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారినట్లు, 33,134 మంది మరణించినట్లు గుర్తించామని తెలిపారు. 42,814 మంది ఓటర్లు మ్యాపింగ్ పూర్తి కాలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమానికి భారత ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసిందని తెలిపారు. ఆగస్టు 10, 2026 నాటికి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌తో పాటు పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 19 క్రొత్త పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించనున్నట్లు తెలిపారు. కొత్త పోలింగ్ స్టేషన్లను వీలైనంత వరకు ప్రభుత్వ భవనాల్లోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని, సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరిస్తామని, వాటిని అక్టోబర్ 15 నాటికి పరిష్కరించి, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్‌డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఏ.గోపాల రావు,జి.సూర్య నారాయణ, బీ.ఆర్.ఎస్. ప్రతినిధులు ఎం.రమేష్, బి వేణుగోపాల్, సిపిఎం డి.తిరుపతి రావు, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, ఆప్, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదంతో ఆరోగ్యం



**ఆరోగ్యంగా ఉండాలంటే ఆయుర్వేద ప్రకారం ఎవరు ఎలాంటి ఆహారం తీసుకోవాలి..? ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం మంచి ఆహారం తీసుకోవడం మాత్రమే కాదు, ఆ ఆహారం శరీరంలో సరిగ్గా జీర్ణమై పోషకాలుగా మారడం కూడా అంతే ముఖ్యమని ఆయుర్వేదం చెబుతోంది. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ వైద్య విధానం ప్రకారం ప్రతి వ్యక్తి శరీర తత్వం భిన్నంగా ఉంటుంది.**

ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం మంచి ఆహారం తీసుకోవడం మాత్రమే కాదు, ఆ ఆహారం శరీరంలో సరిగ్గా జీర్ణమై పోషకాలుగా మారడం కూడా అంతే ముఖ్యమని ఆయుర్వేదం చెబుతోంది. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ వైద్య విధానం ప్రకారం ప్రతి వ్యక్తి శరీర తత్వం భిన్నంగా ఉంటుంది. అందువల్ల అందరికీ ఒకే రకమైన ఆహారం సరిపోదని, వ్యక్తిగత శరీర స్వభావానికి అనుగుణంగా ఆహారాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచిస్తోంది. ఆయుర్వేదం ప్రకారం మంచి ఆరోగ్యానికి మూలం బలమైన జీర్ణవ్యవస్థ. ఆహారం సక్రమంగా జీర్ణమై శరీరానికి అవసరమైన శక్తిని అందించినప్పుడు జీవక్రియలు సమతుల్యంగా పనిచేస్తాయి. వ్యక్తి శారీరక అవసరాలకు అనుగుణంగా తీసుకునే ఆహారం ఔషధంలా పనిచేసి జీవక్రియలను సమతుల్యం చేయడంతోపాటు శరీరానికి ఉత్సాహాన్ని, చైతన్యాన్ని అందిస్తుందని ఆయుర్వేదం పేర్కొంటోంది.

**మూడు ప్రధాన దోషాలు..**

మనిషి ప్రకృతిలో భాగమేనని భావించే ఆయుర్వేదం శరీరాన్ని మూడు ప్రధాన దోషాల ఆధారంగా వివరిస్తుంది. అవే వాత, పిత్త, కఫ. ఈ మూడు శక్తులు ప్రతి వ్యక్తిలో వేర్వేరు నిష్పత్తుల్లో ఉంటాయని, వాటి ఆధారంగానే ఆహార అవసరాలు కూడా మారుతాయని చెబుఓంది. అందుకే ఒకరికి అనుకూలమైన ఆహారం మరొకరికి తప్పనిసరిగా సరిపోవాల్సిన అవసరం లేదని వివరిస్తోంది. వాత దోషం అధికంగా ఉన్నవారికి ఉడికించిన ధాన్యాలు, వెన్న, పాల పదార్థాలు, గింజలు, ఉడికించిన కూరగాయలు అనుకూలంగా ఉంటాయి. అయితే పచ్చి సలాడ్లు, ఎక్కువ పండ్లు, బీన్స్ వంటి ఆహారాలను పరిమితంగా తీసుకోవడం మంచిది. పిత్త దోషం ఎక్కువగా ఉన్నవారికి పచ్చి సలాడ్లు, ఉడికించిన ధాన్యాలు, పాలు, విత్తనాలు అనుకూలమైన ఆహారాలు కాగా ఎక్కువ కారం, వేడి పదార్థాలు, పులుపు ఎక్కువగా ఉన్న ఆహారాలు, డీప్ ఫ్రై చేసిన వంటకాలు, పెరుగు, వెనిగర్ వంటి పులియబెట్టిన పదార్థాలను తగ్గించాలి.

**కఫ దోషం ఉంటే..**

కఫ దోషం అధికంగా ఉన్నవారు సలాడ్లు, ఉడికించిన కూరగాయలు, మసాలా ఆహారం, క్వినోవా, మిల్లెట్స్, మొక్కజొన్న పిండి, బక్‌వీట్ వంటి ఆహారాలను తీసుకోవడం మంచిది. పాల పదార్థాలు, మాంసాహారం, చీజ్, గింజలు, గోధుమలు, బియ్యం వంటి ఆహారాలను పరిమితంగా తీసుకోవాలి. ఆయుర్వేదం సూచించే సాధారణ ఆహార నియమాల్లో తాజా ఆహారానికి మొదటి ప్రాధాన్యం ఉంటుంది. సీజన్‌కు అనుగుణంగా స్థానికంగా పండిన తాజా ఆహారాల్లోనే అధిక పోషకాలు లభిస్తాయి. ప్రాసెస్ చేసిన ఆహారాల కంటే సహజమైన సంపూర్ణ ధాన్యాలు, సంపూర్ణ పండ్లు, కాలానుగుణ కూరగాయలను ఎక్కువగా తీసుకోవడం మంచిది.

# ములుగులో కేంద్ర బృందం అధ్యయనం

## గ్రామీణ పారిశుద్ధ్య సేవలపై రెండు రోజుల క్షేత్రస్థాయి పరిశీలన

## చల్వాయి, మేడారం గ్రామాల ఎంపిక

## జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 (నినాదం):** గ్రామీణ పారిశుద్ధ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వ బృందం ములుగు జిల్లాలో రెండు రోజుల పాటు క్షేత్రస్థాయి అధ్యయనం నిర్వహించనుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు బుధవారం తన కార్యాలయంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ (ఐఈజీ) బృందం, యూనిసెఫ్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) కింద గ్రామీణ పారిశుద్ధ్య ఆస్తుల నిర్వహణ, సేవల కొనసాగింపుకు భవిష్యత్తులో అవసరమయ్యే నిధులను అంచనా వేయడమే ఈ అధ్యయనం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, యూనిసెఫ్ సహకారంతో ఆగస్టు 5, 6 తేదీల్లో జిల్లాలోని చల్వాయి మరియు మేడారం గ్రామ పంచాయతీల్లో కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనుంది. పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల నిర్వహణ, నిర్వహణ వ్య యాలు, భవిష్యత్ అవసరాలపై వివరాలను సేకరించనుంది. దేశవ్యాప్తంగా తెలంగాణ, అసోం, గుజరాత్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈ అధ్యయనం నిర్వహిస్తుండగా, తెలంగాణ నుంచి ములుగు, నారాయణపేట జిల్లాలను ఎంపిక చేశారు. అధ్యయనం అనంతరం సమగ్ర నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖల అధికారులు కేంద్ర బృందానికి అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం. సంపత్‌రావు, ఐఈజీ బృంద సభ్యులు డాక్టర్ నితీష్ ఖన్నా, అనుకేత్, యూనిసెఫ్ రాష్ట్ర సమన్వయకర్త శ్రీహరి నక్క, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి. రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, ఏడీపీ ఎం. వెంకటనారాయణ, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్లు మైమున్నిస్సా, షర్ఫున్నిస్సా పాల్గొన్నారు.

## ఒత్తిడి, నిద్రలేమి సమస్యలకు

# హెర్బల్ టీతో చెక్



ఒత్తిడి, ఆందోళన నేటి జీవనశైలిలో సర్వసాధారణ సమస్యలుగా మారాయి. ఇలాంటి సమయంలో చాలామంది మందులపై ఆధారపడుతుంటారు. అయితే కొన్ని సహజ మూలికలతో తయారుచేసిన హెర్బల్ టీలు మనసుకు ప్రశాంతతను అందించడంలో, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. ఒక కప్పు వేడి హెర్బల్ టీ శరీరంతో పాటు మనసుకు కూడా సేదతీరే అనుభూతిని కలిగిస్తుంది. గ్రీన్ టీ ఒత్తిడిని తగ్గించేందుకు ఎక్కువగా ఉపయోగించే హెర్బల్ పానీయాల్లో ఒకటి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం, శరీరంలోని మలినాలను తొలగించడంలో సహాయపడటమే కాకుండా, ఇందులో ఉండే పాలీఫినాల్స్ ఆందోళనను తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయని పేర్కొంటున్నారు. రోజ్ టీ కూడా నరాలను ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడే పానీయంగా గుర్తింపు పొందింది. ముఖ్యంగా రాత్రి నిద్రకు ముందు దీనిని తీసుకుంటే మంచి నిద్రకు దోహదపడుతుందని చెబుతున్నారు. ఎండబెట్టిన గులాబీ రేకులను నీటిలో మరిగించి, అవి ముదురు రంగులోకి మారిన తర్వాత వడగట్టి తాగవచ్చు.





# లాభాల్లో ముగిసిన మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ప్రతికూల పరిస్థితులు, చమురు ధరలు పెరగడం మార్కెట్‌పై ప్రభావం పడింది. మరోవైపు, ఆర్‌బీఐ రెపో రేటు 5.25 శాతం వద్దే యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించడంతో మదుపర్లు ఆచితూచి వ్యవహరించారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో లాభనష్టాల్లో ఊగిసలాడిన సూచీలు ఆఖర్లో కొలుకుని లాభాల్లో ముగిశాయి. ఉదయం సెన్సెక్స్ 79,055.38 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,428.95) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 79,055.38 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకొని 78,285.74 పాయింట్ల వద్ద కనిష్ఠానికి పడిపోయింది. చివరికి సెన్సెక్స్ 152.05 పాయింట్లు లాభపడి 78,581 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 9.75 పాయింట్లు పెరిగి 24,624.65 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.13 వద్ద ఉంది. సెన్సెక్స్ 30లో అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ, ఎస్‌బీఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండిగో, కోటక్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టీసీఎస్, హెచ్‌సీఎల్‌టెక్, రిలయన్స్, బీఈఎల్, సన్‌ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ షేర్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 80.69 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# వడ్డీరేట్లను మరోసారి యథాతథం

## నాలుగోసారీ.. వడ్డీరేట్లను మార్చని ఆర్‌బీఐ




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది నాలుగోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్, జూన్‌లో జరిగిన సమీక్షల్లోనూ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ యథాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది మాత్రం వీటిని పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఆ తర్వాత డిసెంబరులో మరో పావుశాతం తగ్గించింది. దీంతో గతేడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్‌లో నౌకల రాకపోకలకు అంతరాయాలు కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి. అయితే బలమైన డిమాండ్ ఆర్థిక వృద్ధికి మద్దతు ఇస్తోంది. చమురు, ఆహారధాన్యాల అధిక ధరల కారణంగా ద్రవ్యోల్బణం పెరగనుంది. మూడో త్రైమాసికంలో గరిష్ఠస్థాయికి చేరి, తర్వాత నుంచి కాస్త దిగిరానుంది.

# వాట్సప్ గ్రూప్ వినియోగదారుల కోసం కొత్త అప్‌డేట్స్



ప్రముఖ మెసెజింగ్ ప్లాట్‌ఫాం వాట్సప్.. గ్రూప్‌లు వినియోగదారుల కోసం కొత్త అప్‌డేట్లు తీసుకొచ్చింది. పోల్స్‌ను మరింత సులభం చేసింది. గ్రూప్ సభ్యులందరినీ ట్యాగ్ చేయడానికి @all అనే కొత్త ఆప్షన్‌ను పరిచయం చేసింది. గ్రూప్‌లోని సభ్యులతో మరో గ్రూప్‌నూ క్రియేట్ చేసే సదుపాయాన్నీ తీసుకొచ్చింది. ఇప్పటికే ఈ ఫీచర్లు చాలా మందికి అందుబాటులోకి వచ్చాయి. ఓసారి ప్రయత్నించండి. వాట్సప్ గ్రూపులో ఏదైనా విషయంపై ఓటింగ్ కోసం పోల్స్ పెడుతుంటాం. ఆ పోల్స్ మనం డిలీట్ చేసేంతవరకు అలానే ఉంటాయి. ఇకపై ఆ పోల్స్ ఎప్పుడు ముగియాలో టైమ్ సెట్ చేసుకోవచ్చు. ఆ సమయం పూర్తికాగానే ఓటింగ్ ఆటోమెటిక్‌గా లాక్ అవుతుంది. పోల్స్‌కి ఎంత మంది ఓటు వేశారో, ఎవరెవరు స్పందించారో ఇకపై గ్రూప్ సభ్యులకు తెలియకుండా చేయొచ్చు. పోల్ పట్టిన వ్యక్తికి మాత్రమే కనిపిస్తుంది. దీంతో గ్రూపు సభ్యులు వారి భావాలను ఎలాంటి మొహమాటం లేకుండా చెప్పొచ్చు. పోల్ క్రియేట్ చేసిన తర్వాత 15 నిమిషాలలోపు ఎడిట్ చేసే ఆప్షన్ కూడా తెచ్చింది. ఏదైనా ముఖ్యమైన విషయాన్ని గ్రూప్‌లో పంచుకున్నప్పుడు అందరినీ ఒకేసారి ట్యాగ్ చేసేలా @all ఆప్షన్‌ను వాట్సప్ తీసుకొచ్చింది. ఇలా మెన్షన్ చేసినప్పుడు ఒకేసారి అందరికీ నోటిఫికేషన్ వెళ్తుంది. 32 కంటే ఎక్కువ మంది ఉన్న గ్రూప్‌లకు మాత్రమే ప్రస్తుతం ఈ ఫీచర్ అందుబాటులో ఉంది. ఈ ఆప్షన్ కేవలం అడ్మిన్లకే. గ్రూప్ చాట్‌లను మ్యూట్ చేసినా @all ఆప్షన్‌తో నోటిఫికేషన్ వస్తుంది. అది కూడా వద్దనుకుంటే అలర్ట్‌లను ప్రత్యేకంగా మ్యూట్ చేయొచ్చు. ప్రస్తుతం ఉన్న గ్రూప్‌ల్లో కొంతమంది సభ్యులతో కలిసి సింగిల్ ట్యాప్‌తో వెంటనే ఇంకో గ్రూప్ క్రియేట్ చేయొచ్చు. ఒక్కొక్కరిని కాకుండా.. ఒకేసారి అందరితో కొత్త గ్రూప్ క్రియేట్ చేయొచ్చన్నమాట. పుట్టినరోజులు వంటి సందర్భాల్లో అందులో ఒక్క సభ్యుడిని మినహా మిగిలినవారంతా ఏదైనా సర్‌ప్రైజ్ ప్లాన్ చేయాలన్నప్పుడు ఈ సిమిలర్ గ్రూప్ పనికొస్తుంది.

## దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన

# ఎంప్లాయర్ బ్రాండ్‌గా గూగుల్

## తర్వాతీ స్థానాల్లో టాటా గ్రూప్, అమెజాన్




దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన ఎంప్లాయర్ బ్రాండ్‌గా గూగుల్ అవతరించింది. ఈ జాబితాలో టాటా గ్రూప్, అమెజాన్ తర్వాతి స్థానాలను దక్కించుకున్నాయి. ఈ మేరకు హెచ్‌ఆర్ సేవల సంస్థ రాండ్‌స్టడ్ ఎంప్లాయర్ బ్రాండ్ రీసెర్చ్-2026 నివేదిక వెల్లడించింది. వర్క్-లైఫ్ బ్యాలెన్స్, సమానత్వం, ఆకర్షణీయ వేతనం వంటి ఇతర ప్రయోజనాలను భారతీయ ఉద్యోగులు పరిగణనలోకి తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఆర్‌ఈబీఆర్-26 జాబితా ప్రకారం.. శాంసంగ్ ఇండియా 4, ఇన్ఫోసిస్ 5, రిలయన్స్ ఇండస్ట్రీస్ 6, ఐటీసీ గ్రూప్ 7, హిందూస్థాన్ యునిలీవర్ 8, మహీంద్రా అండ్ మహీంద్రా 9, డెల్ టెక్నాలజీస్ లిమిటెడ్ 10వ స్థానాలను ఆక్రమించాయి. ప్రపంచవ్యాప్తంగా 34 మార్కెట్లు కవర్ చేస్తూ.. దాదాపు 1.75 లక్షల మందిపై ర్యాండ్‌స్టాడ్ ఈ సర్వే నిర్వహించింది. భారత్ నుంచి 3,500 మందికిపైగా సర్వేలో పాల్గొన్నారు. ఇందులో 46 శాతం మంది ఆరునెలల్లో ఉద్యోగాలు మారనున్నారు.



# ఎయిరిండియా కొత్త సీఈఓగా టెవోల్డే గెబ్రెమరియం

టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియాకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ), మేనేజింగ్ డైరెక్టర్‌గా టెవోల్డే గెబ్రెమరియం నియమితులయ్యారు. సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ స్థానంలో ఇథియోపియాకు చెందిన టెవోల్డే బాధ్యతలు స్వీకరించనున్నారు. 2022 నుంచి సీఈఓగా వ్యవహరిస్తున్న క్యాంప్‌బెల్ విల్సన్ తన పదవికి ఈ ఏడాది ఏప్రిల్‌లో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానాన్ని గెబ్రెమారియం భర్తీ చేయనున్నారు. గతంలో ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ గ్రూప్‌నకు సీఈఓగా వ్యవహరించారు. కొత్త సీఈఓ నియామకానికి ప్రపంచవ్యాప్తంగా అనుభవజ్ఞులైన వ్యక్తులను పరిశీలించినట్లు ఎయిరిండియా ఓ ప్రకటనలో పేర్కొంది. టెవోల్డే గెబ్రెమరియం గతంలో ఇథియోపియన్ ఎయిర్‌లైన్‌ను ఆఫ్రికాలోనే అత్యంత లాభదాయక కంపెనీగా తీర్చిదిద్దినట్లు తెలిపింది. ఎప్పటి నుంచి బాధ్యతలు స్వీకరించేదీ త్వరలో వెల్లడిస్తామని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం ఆర్థిక నష్టాలను, కార్యాచరణ సవాళ్లను అధిగమించడానికి పూడ్చుకోవడానికి ఎయిరిండియా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో టెవోల్డే నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది.

# మహీంద్రా స్కార్పియో ఎన్ ఫేస్‌లిఫ్ట్ విడుదల




ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా అప్‌డేట్ చేసిన స్కార్పియో ఎన్‌ను దేశీయ మార్కెట్‌లోకి విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను రూ.13.69 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్) నిర్ణయించింది. టాప్ వేరియంట్ ధర రూ.25.49 లక్షలుగా పేర్కొంది. కొత్తగా పనోరమిక్ సన్‌రూఫ్, అతిపెద్ద ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఫుల్లీ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, సరౌండ్ వ్యూ కెమెరా వంటి ఫీచర్లను జోడించారు. మహీంద్రా స్కార్పియో ఎన్‌లో చూడటానికి దాదాపు పాత మోడల్‌నే పోలి ఉంటుంది. 18 అంగుళాల అల్లాయ్ వీల్స్‌తో డ్యూయల్ టోన్ ఫినిష్‌తో వస్తోంది. లోపల 12.29 అంగుళాల ఫ్రీ-ఫ్లోట్ ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్ ఇచ్చారు. 10.24 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంది. థార్ రాక్స్‌లోనూ ఇదే ఇన్ఫోటైన్‌మెంట్, డిజిటల్ క్లస్టర్‌ను గమనించొచ్చు. స్కార్పియో ఎన్‌లో బ్లైండ్ వ్యూ మానిటర్‌తో కూడిన 540 డిగ్రీల కెమెరా ఇచ్చారు. 12 స్పీకర్ సోనీ ఆడియో సిస్టమ్ ఉంది. వెంటిలేటెడ్ సీట్లు, ఆటో డిమ్మింగ్ ఐఆర్‌వీఎం, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, టైప్-సి ఛార్జర్, ఆరు ఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, లెవల్ 2 అడాస్ ఫీచర్లు వంటివి ఇందులో ఉన్నాయి. కొత్త స్కార్పియో 2.0 లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్, 2.2 లీటర్ల mHawk డీజిల్ ఇంజిన్ ఆప్షన్లతో లభిస్తోంది. సిక్స్‌స్పీడ్ మాన్యువల్ లేదా సిక్స్ స్పీడ్ ఆటోమెటిక్ గేర్ బాక్స్ ఆప్షన్లు ఉన్నాయి. వేరియంట్‌ను బట్టి రియర్ వీల్ డ్రైవ్, ఫోర్ వీల్ డ్రైవ్‌ను ఎంపిక చేసుకోవచ్చు.

## ఎలివేటెడ్ కారిడార్... భూ యజమానులకు చెక్కులు అందజేత



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 5 (నినాదం):** సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి ఇచ్చిన అల్వాల్ భూయజమానులకు చెక్కులు అందజేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్. బుధవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్లో సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి నిర్మాణానికి 2264 చదరపు గజాల స్థలాన్ని ఇచ్చిన అల్వాల్ భూయజమానులకు డిఆర్ఓ మాలతితో కలిసి అదనపు కలెక్టర్ 33 కోట్ల రూపాయల పరిహార నిధుల చెక్కును అందజేసారు. అనంతరం ప్రత్యేక భూసేకరణ అధికారి మాలతి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టులో భాగంగా అల్వాల్‌లోని స్థలానికి సంబంధించి ఇటీవల జరుగుతున్న అసత్య ప్రచారాలను మరియు తప్పుడు ఆరోపణలను వ్యతిరేకిస్తున్నానన్నారు. చట్టబద్ధమైన ప్రక్రియలు మరియు రికార్డులను పక్కనబెట్టి, సర్వే నంబరు 168 భూమి పై ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధార వార్తలను ప్రజలకు చేరవేయకూడదని స్పష్టం చేసారు.

## ఘనంగా సైబర్ జాగృక్త దివస్



**సిద్ధిపేట బ్యూరో, ఆగస్టు 05(నినాదం):** సైబర్ జాగృక్త దివస్ పురస్కరించుకొని సురక్షా కా తిరంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. మొదటగా విద్యార్థులతో డిగ్రీ కళాశాల నుండి ముస్తాబాద్ చౌరస్తా వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముస్తాబాద్ చౌరస్తా వద్ద విద్యార్థులందరితో కలిసి 'సైబర్ వారియర్ ప్రతిజ్ఞ చేయించడమే కాకుండా భారీ మానవహారం ఏర్పాటు చేశారు. అనంత రం డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సైబర్ క్రైమ్ ఏసీపీ రాజు మాట్లాడుతూ: సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేసే విధానాన్ని వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటీపీ ఫ్రాడ్స్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్ వంటి వివిధ రకాల సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ అవగాహనపై ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుషాల్కర్ మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల రైతులు సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు, పొరుగువారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటూ, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, సీవీవీ , బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ఎవరికీ షేర్ చేయకూడదని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ముందుగా సురక్షా కా తిరంగా' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైబర్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటం ద్వారా అరికట్టవచ్చునని చెప్పారు. స్ట్రాంగ్ పాస్‌వర్డ్‌లు పెట్టుకోవడం, ఆన్‌లైన్ పరిచయస్తుల డిజిటల్ అరెస్ట్ బెదిరింపులకు భయపడకపోవడం, ఏఐ డీప్ ఫేక్ నేరాల పట్ల జగరూకతతో ఉండాలన్నారు. విద్యార్థులు మనో ధైర్యంతో ఉండాలన్నారు. మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యల వంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోకూడదన్నారు. జీవితంలో పరీక్షలు వస్తూనే ఉంటాయి, ఎన్ని పరీక్షల్లో ఫెయిల్ అయినప్పటికీ నిరాశ చెందకుండా పట్టుదలతో ప్రయత్నించి గమ్యాన్ని సాధించాలన్నారు. ఇటీవల వచ్చిన అకాడమిక్ ఫలితాల్లో ఫెయిల్ అయ్యామని కుంగిపోవద్దు, జీవితంలో సాధించడానికి ఇంకా చాలా అవకాశాలు ఉంటాయి" అని తెలిపారు. ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, మాదకద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా డ్రగ్స్ బారిన పడితే పోలీసులకు సమాచారం అందించి సహాయం పొందాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరూ 'సైబర్ వారియర్' గా మారి తమ చుట్టూ ఉన్నవారికి అవగాహన కల్పించాలని సీపీ పిలుపునిచ్చారు.

## జలసిరిని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట బ్యూరో , ఆగస్టు 05(నినాదం):** భూగర్భ జలాల మట్టం క్రమంగా పడిపోతున్న పరిస్థితుల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టి భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించేందుకు జలసిరి కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. ఫార్మ్ పాండ్‌ల నిర్మాణం, భూగర్భ జలాల పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బుధవారం రోజున ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఎంలు, ఏపీఓలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జలసిరి, శానిటేషన్ డ్రైడే, పాఠశాల విద్యార్థుల యూనిఫార్ముల స్టిచింగ్, స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జలసిరి కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్టగడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫార్మ్ పాండ్‌లు, బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్లు, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, మ్యాజిక్ సోక్ పిట్లు, కమ్యూనిటీ సోక్ పిట్లు వంటి నీటి సంరక్షణ పనులను క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా పరిషత్ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో మండల అధికారులతొ సమన్వయ సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి లక్ష్య సాధనకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాల లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో నీటి సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. చెరువుల్లో కొత్త బోర్‌వెల్లు వేయకుండా చర్యలు తీసుకోవాలని, వర్షపు నీటిని భూమిలోకి ఇంకించే శాశ్వత నిర్మాణాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలం మొక్కల పెంపకానికి అత్యంత అనుకూల సమయమని పేర్కొన్న కలెక్టర్, హరితహారం లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన మొక్కలను వెంటనే నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సీజనల్ పరిస్థితులు, ప్లాంటేషన్ పనులు, నీటి సంరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని 818 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 62,433 మంది విద్యార్థులకు యూనిఫార్ములు అందించేందుకు 1,073 మంది మహిళా సంఘాల టైలర్ల ద్వారా స్టిచింగ్ పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు యూనిఫార్ములు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వికలాంగ విద్యార్థుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని. విద్యాశాఖ అధికారులు సదరం ధ్రువపత్రాల కోసం విద్యార్థులకు స్లాట్లు బుక్ చేస్తే, వారికి ప్రత్యేక సదరం శిబిరాన్ని నిర్వహించి ధ్రువపత్రాలు త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శానిటేషన్ డ్రైడే కార్యక్రమాలను ప్రతి గ్రామంలో సమర్థవంతంగా నిర్వహించి పరిశుభ్రతను తీర్చిదిద్దాలని, స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, అదనపు డీఆర్డీఓ సుధీర్, ఏపీడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి






**పటాన్చెరు, ఆగస్టు 05(నినాదం):** మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి యువతకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నషా ముక్తి భారత్ అభియాన్, బ్రాహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. పాఠశాల, కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..యువత దేశ భవిష్యత్తు అని, వారిని మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు, సామాజిక సంస్థలు, ప్రజలందరిపై ఉందని అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తు కూడా తీవ్రంగా దెబ్బతింటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం నేరాలు, హింస, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత చదువు, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల వైపు దృష్టి సారించి తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి కాలనీ, ప్రతి విద్యాసంస్థ డ్రగ్స్ రహిత ప్రాంతంగా మారాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. సమాజంలో అవగాహన పెంపొందించడం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్ కుమార్, బాల్ రెడ్డి, నర్రా బిక్షపతి, అశోక్, హనుమంత్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, పృథ్వీరాజ్, బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**వికారాబాద్, ఆగస్టు 5(నినాదం ):** ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం మోమిన్ పేట మండలంలో 75 వార్డుల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఇంటింటి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. కుటుంబంలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు ఎన్ని ఫరాలు ఇచ్చారు కుటుంబ సభ్యులు ఒకే పీఎస్ లో ఉన్నారా, లేదా అని కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. బి ఎల్ ఓ లు ఎన్నిమినరేషన్ ఫారాలు ప్రతి ఇంటికి తిరిగి అందించాలని, 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఉర్దూ భాష మాట్లాడే ప్రజలు నివాసం ఉన్నచోట వృద్ధ ఫలాలు వారికి అందజేయాలని, లాంటి పొరపాట్లు లేకుండా సర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, అర్థవంతంగా నిర్వహించాలని ఆయన బిఎల్ఓ లకు సూచించారు. రేషన్ ఫారంలో తప్పులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత బిఎల్ఓ లదేనని కలెక్టర్ అన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై తమ వివరాలను సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన వంటకాలను, కిచెన్ చెడు, ఆహార పదార్థాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన రుచిక రమైన భోజనాన్ని అందించాలని పాఠశాల పరిసరాలు, పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని . అధికారులకు కలెక్టర్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు వైద్యులు అందు బాటులో ఉండి, నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు వైద్యాధికారులు అంకిత భావంతో పనిచేయాలని, అలాగే ఆసుపత్రిలో మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి నిర్వహణ ఎలా ఉంది, సేవలు ఎలా ఉన్నాయని ఆసుపత్రికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది హాజరు పట్టిక ఇన్ పేషెంట్ వార్డు, వార్డు గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునీరుద్దీన్, సివిల్ సర్జన్ బుచ్చిబాబు, ఎంపీడీవో రాజ మల్లయ్య, సర్పంచ్ సంధ్యా సుభాష్ గౌడ్, బి ఎల్ వోలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పదవికంటే మంచితనమే గొప్పదని చాటిన స్పీకర్



**వికారాబాద్, ఆగస్టు 5(నినాదం ):** పదవి ఎంత పెద్దదైనా, మనిషి మంచితనం అంతకంటే గొప్పదని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాటారు. బుధవారం బంట్వారం మండలంలో పర్యటనలో భాగంగా ఆయన స్థానికంగా ఉన్న ఓ చాయ్ దుకాణాన్ని సందర్శించి, అక్కడ సాధారణ ప్రజల మధ్య కూర్చొని చాయ్ తాగుతూ కొంత సేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న వారు స్పీకర్‌కు ప్రత్యేక కుర్చీ ఏర్పాటు చేయాలని కోరగా, ఆయన చిరునవ్వుతో స్పందిస్తూ, నేను స్పీకర్ అయినా మీ వాడినే. మీ దగ్గరకు వచ్చినప్పుడు మీరు ఎలా ఉంటారో నేను కూడా మీతో అలానే ఉంటాను మీరు ఎక్కడ కూర్చుంటే నేను అక్కడే కూర్చుంటా అని చెప్పడంతో అక్కడున్న వారంతా హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధి అంటే ప్రజల మధ్య ఉండాలని, పదవితో దూరం కాకూడదనే సందేశాన్ని ఆయన తన ప్రవర్తనతో తెలియజేశారు. ఎలాంటి హడావుడి లేకుండా సాధారణ వ్యక్తిలా చాయ్ తాగిన స్పీకర్ విధానాన్ని అక్కడున్న వారిని ఆకట్టుకుంది. ఈ సంఘటనను చూసిన పలువురు పదవి ఉన్నా గర్వం లేదని ప్రశంశించారు. ప్రజలతో కలిసి మెలిసి ఉండే నాయకత్వం ఇదే అంటూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిరాడంబరతను కొనియాడారు.

## నెల రోజులు "సురక్షా కా తిరంగా" జాతీయ సైబర్ జాగ్రూకత అవగాహన

- సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన అదనపు ఎస్పీ
- సైబర్ నేరాలపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండండి
- అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి






**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 5 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్, ఐపీఎస్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బి ) డైరెక్టర్ శిఖా గోయల్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు నెలరోజుల పాటు "సురక్షా కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" పేరుతో సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. ఆగస్టు నెల తొలి బుధవారం నిర్వహించే జాతీయ సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ ఆంథోనీ డిగ్రీ కళాశాలలో నిర్వహించన "సురక్షా కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో ప్రజలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో సైబర్ నేరాలు ఒకటని అన్నారు. సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో విద్యావంతులే అధికంగా ఉండటం ఆందోళనకర విషయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క సంవత్సరంలోనే సైబర్ మోసాల కారణంగా సుమారు రూ. 1,300 కోట్ల మేర ప్రజలు ఆర్థికంగా నష్టపోయారని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో తెలియని వ్యక్తులు పంపే లింకులను ఓపెన్ చేయడం, నకిలీ పెట్టుబడి (స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్) ఆఫర్లు, వ్యాపార పెట్టుబడి పేరుతో వచ్చే మోసపూరిత సందేశాలను నమ్మడం వల్ల సైబర్ మోసాలకు గురవుతున్నారని చెప్పారు. సైబర్ నేరాలను నియంత్రించడంలో అప్రమత్తతే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. విద్యార్థులందరూ "సైబర్ అంబాసిడర్లుగా" వ్యవహరించి, తమ తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితుల్లో సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. "సురక్షా కా తిరంగా" సందేశంలోని మూడు రంగులు ప్రజలకు సైబర్ భద్రతపై మూడు ముఖ్యమైన సూచనలను అందిస్తున్నాయని అన్నారు.

- కాషాయం -- అప్రమత్తంగా ఉండండి
- సైబర్ మోసాలు, అనుమానాస్పద ఆన్‌లైన్ ఆఫర్ల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి
- తెలుపు -- అవగాహన పెంచుకోండి
- సైబర్ భద్రతపై అవగాహన పెంచుకుని బాధ్యతాయుత డిజిటల్ లావాదేవీలు చేయండి
- ఆకుపచ్చ -- సురక్షితంగా ఉండండి
- సురక్షితమైన సైబర్ విధానాలను పాటించి, డిజిటల్ భద్రతను కాపాడుకోవాలి.

ఆగస్టు నెల మొత్తం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పరిశ్రమలు తదితర ప్రాంతాల్లో డిజిటల్ అరెస్ట్, స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు మరియు ఇతర ఆన్‌లైన్ ఆర్థిక నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. అనంతరం సైబర్ సెల్ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ అరెస్ట్, స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు తదితర సైబర్ నేరాలపై షార్ట్ వీడియో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా www.cyber-crime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయడం ద్వారా ఆర్థిక నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందని వివరించారు. సైబర్ నేరాలపై అవగాహనే వాటి నివారణకు అత్యంత ప్రభావవంతమైన ఆయుధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, చైర్మన్ డా. సాల్మన్ రెడ్డి, డిగ్రీ కళాశాల డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ రామునాయుడు, సైబర్ సెల్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భౌరంపేట్ అభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టి

### ప్రజా సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద గారు స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, ట్రాఫిక్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి స్థానిక ప్రజలు, నాయకులు, గ్రామ పెద్దలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పూర్తిగా దెబ్బతిన్న రోడ్లు, సరిగా లేకపోయిన డ్రైనేజీ వ్యవస్థ, రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలపై అధికారులతో చర్చించి, వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్ల మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ కాలనీల ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక..

- పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన






**పటాన్చెరు, ఆగస్టు 05 (నినాదం):** పటాన్చెరు, ముత్తంగి డివిజన్ పరిధిలోని నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికా బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని నందన్ ప్యారడైజ్ కాలనీలో 67.5 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్లు, ముత్తంగి డివిజన్ పరిధిలోని డిఎన్ కాలనీలో 36.5 లక్షల రూపాయలతో చేపట్టనున్న పైపులైను నిర్మాణ పనులు, వెలిమల స్మశాన వాటికలో 36.08 లక్షల రూపాయలతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి కాలనీని అన్ని మౌలిక సదుపాయాలతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రజలకు అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, విజయ్ కుమార్, ఉపేందర్, దేవేందర్ యాదవ్, కొమరయ్య, శ్రీశైలం, ఉమేష్, నాగరాజు, రవీందర్ రెడ్డి, నర్రా బిక్షపతి, కుమార్ గౌడ్, ప్రభాకర్, మేరాజ్ ఖాన్ రామకృష్ణ వెంకటేష్, అశోక్, రాజ్ కుమార్, రామకృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ ప్రారంభం

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం) :** హైదరాబాద్‌లోని రాయదుర్గంలో గౌడ కులస్తులందరూ ఐక్యంగా కలిసి నిర్మించిన నూతన ఫంక్షన్ హాల్ ను ప్రారంభించడంతో పాటు వీరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గౌడ కులస్తులందరూ ఐకమత్యంతో ముందుకు సాగి, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితో ఫంక్షన్ హాల్ నిర్మించిన రాయదుర్గం గౌడ కులస్తులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, గౌడ కుల పెద్దలు పల్లె లక్ష్మణ్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్, నేమూరి రాములు గౌడ్ తదితర ప్రముఖులతో పాటు స్థానిక గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ హెచ్ఐఎల్ రాఘవేంద్ర కాలనీలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న మౌలిక సదుపాయాలు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కు స్థానికులు సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. అనంతరం పూర్ణ శ్రీశైలం గౌడ్ స్థానికులతో మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉషోదయ కాలనీ సంక్షేమ సంఘం ( వెల్ఫేర్ అసోసియేషన్) సభ్యులు కాలనీలోని పలు సమస్యలపై మర్యాదపూర్వకంగా కలిసి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్.. ప్రజల గుండెల్లో ప్రణవ్

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం: సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ప్రణవ్





**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం):** అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తామని, సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన పేద ప్రజలకు ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం రోజున హుజురాబాద్ జమ్మికుంట పట్టణ పరిధిలోని 02,03,04,05,06,07, 08,11, 10,24,14,28,15 వార్డుల్లో 22 మంది లబ్ధిదారులకు 08 లక్షల పై చిలుకు విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు భావోద్వేగానికి గురికాగా వారిని ఓదార్చి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ప్రతి గడపకు సంక్షేమం అందిం చడమే నా బాధ్యత అని,వార్డుల్లో తిరుగుతున్న క్రమంలో పలువురు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని జమ్మి కుంట మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు,జిల్లా అధికార ప్రతినిధులు,పట్టణ అధ్యక్షుడు రమేష్ మహిళా అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి సదయ్య సారంగపాణి దేశిని కోటి పొన్నగంటి మల్లయ్య, వార్డ్ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్,యువజన, సేవాదళ్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

### ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.రమేష్

**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం):** విద్యార్థులు ఇష్టపడి బాగా చదువుకోవాలని, భవిష్యత్తులో మంచి ప్రయోజకులుగా ఎదగాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ అన్నారు. బుధవారం కళాశాలలో సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ యాజమాన్యం డా.కె. తిరుపతి, డా. కె. స్వర్ణలత గార్ల సహకారంతో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్న భోజనం సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలను సాధించాలన్నారు. ఈ మధ్యాహ్న భోజన పథకం వరుసగా మూడవ సంవత్సరం కొనసాగించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గత రెండు సంవత్సరాలలో బచ్చు భాస్కర్, శ్రీరామా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం డా.రాము, డా. శ్రీవాణి, డా. శ్రీనివాస్, డా. రాణి ల సహకారం అందించారని, వారికి కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా క్లాసులలో హాజరు శాతం పెరిగిందనీ, అడ్మిషన్లు కూడా గణనీయంగా పెరిగాయని తెలిపారు. ఈ



కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్ . ఓదెలు కుమార్, అకడమిక్ కో–ఆర్డినేటర్ డా. కె. రాజేంద్రం డా.కె. గణేష్, డా. శామల, డా. కె. మాధవి, కె. ఉమాకిరణ్, వి. కిరణ్ కుమార్, ఎన్. మమత, పి.శ్రీనివాస్ రెడ్డి, ఎల్. రవిందర్, డా.పి. సుష్మ, డా.పి. రవిప్రకాశ్ రావు, డా. ఎన్.శ్రీనివాస్, ప్రశాంత్, రమేష్, శ్రీకాంత్, సాయికుమార్, అరుణ్ రాజ్, అనూష, డా.పి.స్వప్న, దీనా,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పారమితలో విద్యార్థి నాయకుల

## బాధ్యతల స్వీకార వేడుక

### ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాల పెంపుకే ఇటువంటి కార్యక్రమాలు: డా. ఇ. ప్రసాద్‌రావు



**కరీంనగర్, ఆగస్టు 5(నినాదం):** స్థానిక జ్యోతినగర్‌లోని పారమిత ఎక్స్‌ప్లోరికా పాఠశాలలో విద్యార్థి నాయకుల బాధ్యతల స్వీకార వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇట పద్న విజయం సాధించిన విద్యార్థి ప్రతినిధులు ఈ సందర్భంగా అధికారికంగా తమ బాధ్యతలు చేపట్టి విధేయతతో సేవలందిస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన విద్యార్థి నాయకుడు, ప్రధాన విద్యార్థిని, ఉప ప్రధాన విద్యార్థి నాయకుడు, ఉప ప్రధాన విద్యార్థిని బాధ్యతలతో పాటు పాఠశాల మండలి, క్రమశిక్షణ కమిటీ, కార్యక్రమాల మండలి, విద్యా మండలి నాయకత్వ బాధ్యతలను కూడా నూతన ప్రతినిధులు స్వీకరించారు. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లలు నాయకత్వ బాధ్యతలు చేపట్టడాన్ని ఆనందంగా వీక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సేవాభావం, బాధ్యతాయుతమైన ఆలోచన, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. నాయకత్వం అనేది పదవితో కాకుండా సేవాభావం, నిజాయితీ, బాధ్యతతో నిరూపించబడుతుందని విద్యార్థులకు సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యార్థి నాయకులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనుకర్ రావు, వి.యు.యం. ప్రసాద్, రశ్మిత, వినోద్ రావు, రాకేశ్, ప్రసూన, ప్రాచీ, ప్రధానోపాధ్యాయురాలు శర్మిష్ట, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రులతో నేడు అభివృద్ధిపై

## కీలక సమీక్షకు మేయర్

### ప్రత్యేక నిధులు, మౌలిక వసతుల విస్తరణపై సమగ్ర ప్రతిపాదనలు సమర్పించనున్న మేయర్



**కరీంనగర్, ఆగస్టు 5(నినాదం):** కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై ఆగస్టు 6న హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రులతో నిర్వహించనున్న ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొననున్నారు. సమావేశంలో నగర మౌలిక వసతుల విస్తరణ, రహదారుల అభివృద్ధి, ఆధునిక మురుగునీటి పారుదల వ్యవస్థ, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వరద నివారణ చర్యలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, పట్టణ సుందరీకరణ, ప్రజలకు మెరుగైన పౌర సేవల కల్పన వంటి అంశాలపై చర్చ జరగనుంది. నగర అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక నిధుల కేటాయింపు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద చేపట్టాల్సిన ప్రాజెక్టులు, కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర మంత్రులకు మేయర్ సమగ్ర నివేదిక సమర్పించనున్నారు. అలాగే నగర అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక నిధులు, పరిపాలనా సహకారం అందించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో కరీంనగర్‌ను ఆధునిక, సుందర, ప్రజానుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడమే ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని మేయర్ కార్యాలయం పేర్కొంది.

## యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తాం

### కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు
### యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి రోషిణి జైశ్వాల్



**కరీంనగర్, ఆగస్టు 5(నినాదం):** యూత్ కాంగ్రెస్ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు ఉంటుందని, త్వరలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి రోషిణి జైశ్వాల్ తెలిపారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దీపక్ ప్రజ్ఞ, థామస్, జిల్లా ఇన్‌చార్జి తేజస్విని, జోసెఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం వాసు, అసెంబ్లీ అధ్యక్షులు అట్లా అనిల్, కృపసాగర్, నగర అధ్యక్షుడు విశాల్‌తో పాటు ఫహద్, తల్లపెల్లి శ్రీకాంత్, తోర్తి అరవింద్, జక్కుల అఖిలేష్, బుర్ర రాహుల్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఆదిత్య ఆసుపత్రి సేవలు అభినందనీయం..బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం):** జమ్మికుంట మండలం మడిపల్లి, సైదాబాద్ గ్రామాల్లో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. జమ్మికుంట ఆదిత్య--అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, హనుమకొండ శ్రీలక్ష్మీనరసింహ లూమినస్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఈ శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు తిరుమల--వెంకటేష్, పుప్పాల రాజారం మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమనే భావనతో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, ప్రముఖ గైనకాలజిస్టులు డాక్టర్ గ్రీష్మ, డాక్టర్ తేజస్విని, డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి కారణంగా మానసిక ఒత్తిడి పెరిగి గుండెపోటు, మెదడు పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) వంటి ప్రాణాంతక వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ నడక, వ్యాయామం చేయడం, తగినంత మంచినీరు తాగడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. మహిళలు ఆరోగ్య విషయాల్లో మరింత అవగాహనతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరాల్లో 220 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ



చేశారు. జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ పోషకాలు అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 14 సెంటర్ల పరిధిలోని 180 గ్రామాల్లో నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, దాదాపు రూ. 2 కోట్ల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు కె. సుమలత, ఏ. స్వాతి, ఆసియా, ఉప సర్పంచులు కస్తూరి శ్రీనాథ్, ఉప్పేమల్ల తిరుపతి, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శులు అంజిరెడ్డి, అంకుస్, మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, పీఆర్‌వోలు రఫిక్, దుర్గాప్రసాద్, సంపత్ రెడ్డి, రమేష్, భిక్షపతి, రాజేష్, ఆస్పత్రి సిబ్బంది అనిల్ రావు, శ్రావణ్, రంజిత్, పూజ, సంతోషిని, అనూష, శృతి, భారతి, కృష్ణవేణి, ప్రసన్నతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# “సైబర్ క్రైమ్” పై విద్యార్థులకు అవగాహన సదస్సు

### తెలియని వ్యక్తులు ఓటిపి అడిగితే స్పందించవద్దు: ఎస్ఐ రవి



**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం):** సురక్ష కా తిరంగా – సైబర్ స్వతంత్ర తెలంగాణ' అనేది తెలంగాణ పోలీసులు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఆగస్టు నెలలో ప్రారంభించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమం బుధవారం రోజున స్థానిక జమ్మికుంట (బాలుర) ఉన్నత పాఠశాలలో జమ్మికుంట యస్. ఐ. రవి ఆధ్వర్యంలో ఈ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. రోజురోజుకూ పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ నకిలీ ట్రేడింగ్ యాప్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఆగస్టు నెల పొడవునా పాఠశాలలు, కళాశాలలు, బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ పట్ల అప్రమత్తత: పోలీసులు లేదా కేంద్ర సంస్థల పేరుతో వీడియో కాల్స్ చేసి భయపెట్టే డిజిటల్ అరెస్ట్ మోసాల గురించి ప్రత్యేక హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

**ట్రేడింగ్ మోసాలు..**

తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేసే నకిలీ ట్రేడింగ్ యాప్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మీరు మోసపోతే ఏమి చేయాలి? ఒకవేళ మీరు లేదా మీ పరిచయస్తులు ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, వెంటనే 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. సంఘటన జరిగిన వెంటనే (గోల్డెన్ హవర్) ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన డబ్బులు రికవరీ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ అవగాహన సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ఉపాధ్యాయులు రాం.రాజయ్య, కె.రవీందర్ రెడ్డి, యం. శ్రీనివాస్, యం.స్వామి, ప్రభాకర్, స్రవంతి, జ్యోతి, లక్మి, వనజ, పద్మ, హేమలత, శైలజ, త్రివేణి, డి. వరదరాజు, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌నగర్‌లో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు సన్నాహాలు

### 9న బోనాల శోభాయాత్ర, కరపత్రాల ఆవిష్కరణ
### బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు

**కరీంనగర్, ఆగస్టు5(నినాదం):** కరీంనగర్ నగరంలోని భగత్‌నగర్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 9న నిర్వహించనున్న పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల కరపత్రాలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బోనాల పండుగను భగత్‌నగర్ మున్నూరు కాపు సంఘం ఐకమత్యంగా నిర్వహించడం. అభినంద నీయమన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో భగత్‌నగర్‌తో పాటు కరీంనగర్ నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 9 ఉదయం 10 గంటలకు బోనాల శోభాయాత్ర ప్రారంభమై భగత్‌నగర్ సీడబ్ల్యూసీ గోదాంలోని పోచమ్మ దేవాలయానికి చేరుకుంటుందని తెలిపారు. అనంతరం పట్టం వేసి బోనాలు సమర్పించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



కార్యక్రమంలో మెంగనీ వెంకన్న, తోట వెంకట రాములు, రుద్ర ఆంజనేయులు, గంప ముండయ్య, వంగ సుధాకర్, కర్ర సత్యం, పెంట వీరయ్య, బరిగల తిరుపతి, వాసాల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డివి శిఖండి రాజకీయాలు

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడుల ఎర్రబెల్లి సంపత్ రావు



**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం)** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో శిఖండి రాజకీయాలు చేస్తున్నాడని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తీవ్రంగా దుయ్యబట్టాడు. హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. అనునిత్యం వార్తల్లో ఉండడం కోసం చూస్తాడు తప్ప నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని, ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదని వాటిపైన పోరాడడంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఘోరంగా వైఫల్యం చెందాడని సంపత్ రావు ఆరోపించారు. 2021 లో జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కోట్ల రూపాయలు పెట్టి నాయకులను కొనుగోలు చేసిందని, అదే పంతాను ఇప్పుడు కౌశిక్ రెడ్డి ఎంచుకుంటున్నాడని,కానీ ఆనాడు ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి ఏరకంగా బుద్ధి చెప్పారో కౌశిక్ రెడ్డి మర్చిపోయినట్టున్న దని సంపత్ రావు చురకంటించారు. ఈ మధ్యకాలంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కొన్ని సంస్థలు జరిపిన సర్వేలో కౌశిక్ రెడ్డి (బిఆర్ఎస్ పార్టీ)మూడవ స్థానానికి పడిపోయాడని,ఆ విషయం బిఆర్ఎస్ హైకమాండ్ కు తెలిసిందని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కౌశిక్ రెడ్డికి టికెట్ ఇవ్వడం కూడా కష్టమేనని ఆ విషయం కౌశిక్ రెడ్డికి తెలిసే ఇప్పటి నుండే ప్రత్యామ్నాయ మార్గం ఎన్నుకుంటున్నాడని, అందుకే కాంగ్రెస్ పార్టీ జోలికి వెళ్లడం లేదన్నారు. నియోజకవర్గ ప్రజలను కౌశిక్ రెడ్డి మర్చిపోయా దని ప్రజలు కూడా కౌశిక్ రెడ్డిని మర్చిపోయే రోజులు వస్తున్నాయని తెలిపారు. కౌశిక్ రెడ్డి రాజకీయాలు బంద్ చేసి ప్రజా సమస్యలపై పోరాడాలని సంపత్ రావు హితువు పలికారు. లేదంటే రాబోయే రోజుల్లో కౌశిక్ రెడ్డికి హుజురాబాద్ ప్రజలు రాజకీయ సమాధి కడతారని సంపత్ రావు హెచ్చరించారు.

# కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో గోరింటాకు ఉత్సవం

**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం)** జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు గోరింటాకు పండుగను ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకును ప్రతి మహిళ పెట్టుకుంటుందని ఆ సంస్కృతి మన పురాతన కాలం నుండి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గోరింటాకు తయారు చేసే విధానం దాని వలన కలిగే లాభాలను వివరిస్తూ ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. స్వచ్ఛమైన తాజా మైదాకు ను తీసుకొని వచ్చి పాత పద్ధతిలో రోట్లో వేసి దంచి విద్యార్థులు ఆ మైదాకు ను కాళ్లకు చేతులకు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. గోరింటాకు ఎంత ఎక్కువ ఎర్రటి రంగు పడితే




అంత సౌభాగ్యానికి సూచికగా భావిస్తారని సైన్స్ పరంగా యాషాడ మాసంలో వాతావరణం ఉడకపోతాను వేడిని తగ్గించడానికి ఈ గోరింటాకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయుర్వేద గ్రంథాలు ఈ విషయాన్ని తెలుపుతున్నాయని పేర్కొన్నారు. ఆషాడ మాసంలో అత్తా కోడలు కూడా తమ పుట్టింటికి వెళ్లిన సందర్భంగా అన్నా చెల్లెలు అక్క తమ్ముడు కలిసి ఈ గోరింటాకు వేడుకను తమ కుటుంబ సభ్యులతో ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవడానికి అవకాశం కల్పించినది అని అన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చుకొ ని ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య కార్యక్ర మాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయ బృందం పి రాజయ్య పి శ్రీనివాస్ ఏ నరహరి సి రవికాంత్ రాజ్ పి రాజు కే పద్మజ శ్రీను పి కుమారస్వామి పి.వి విజేందర్ రెడ్డి పి శ్రీమాన్ కార్యాలయ సిబ్బంది స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు నిండడంతో

## కాంగ్రెస్ సంబరాలు..

### కాంగ్రెస్ ప్రభుత్వాల దూరదృష్టి ఫలితంగానే జిల్లా సస్యశ్యామలమైందని వ్యాఖ్య,గంగమ్మ తల్లికి పూజలు చేసిన నగర కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్



**కరీంనగర్ , ఆగస్టు 5(నినాదం):** కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాగులమల్యాల గ్రామ శివారులోని కొత్తచెరువు నిండి అలుగు పారుతున్న సందర్భంగా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ నగర కాంగ్రెస్ కమిటీ (సీడీసీసీ) అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ గంగమ్మ తల్లికి పూలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్లంపల్లి--శ్రీపాద ప్రాజెక్టులకు వరద కాలువ ద్వారా నీటి సరఫరా ఆనాటి కాంగ్రెస్ నాయకుల దూరదృష్టి ఫలితమని పేర్కొన్నారు. మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు ఆలోచనలకు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కృషికి ఫలితంగానే ఈ ప్రాజెక్టులు నిర్మితమయ్యాయని అన్నారు. వాటి వల్లే నేడు కరీంనగర్ జిల్లా సస్యశ్యామలంగా మారి, కరువు పరిస్థితుల్లోనూ చెరువులు నిండుతున్నాయని తెలిపారు. కాళేశ్వరం నీటిపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని ఖండించిన ఆయన, ప్రజా ప్రభుత్వ హయాంలో చెరువులు నిండడం సంతోషకర పరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మడుపు మోహన్, కామారెడ్డి, రాంరెడ్డి, తిరుపతి, అమరిశెట్టి కనకయ్య, గుర్తూరి మురళి, మల్యాల రాజాగౌడ్, సుంకె రాజగోపాల్, నాంపల్లి రష్మయ్య, బండపల్లి చందు, పెంట శేఖర్, వెన్నం శ్రీనివాస్, కుమ్మరి నాగయ్య, దేవదాస్, శంకర్, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 15లోగా డివిజన్ కమిటీలు పూర్తి చేయాలి

### పార్టీ బలోపేతంతోపాటు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా పూర్తి చేయాలని పిలుపు
### నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్




**కరీంనగర్, ఆగస్టు 5(నినాదం):** కరీంనగర్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన డివిజన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి డివిజన్ అధ్యక్షుడు ఆగస్టు 15లోపు డివిజన్ కమిటీలను ఏర్పాటు చేసి నగర కాంగ్రెస్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. కమిటీల్లో 21 మంది సభ్యులు ఉండేలా, మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. అలాగే పది డివిజన్లకు ఇన్‌చార్జిలను నియమించి, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల మధ్య సమన్వయ బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. పార్టీ బలోపేతమే నాయకుల ఎదుగుదలకు పునాదని పేర్కొన్న ఆయన, పార్టీ తమకు ఏమిచ్చిందనే దానికంటే పార్టీ కోసం తాము ఏమి చేశామనే ఆలోచనతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా అందరూ ఐక్యంగా పనిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సూచించారు. డివిజన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు వరుసగా మూడు పార్టీ కార్యక్రమాలకు గైర్హాజరైతే పదవుల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. అలాగే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి, అర్హులైన ప్రతి ఓటరును నమోదు చేయడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వేంపేట్‌లో జీపీడీపీ గ్రామసభ..

## అభివృద్ధిపై ప్రజలకు దిశానిర్దేశం...

### వర్షాకాల జాగ్రత్తలు, సైబర్ నేరాల నివారణ, పరిశుభ్రతపై అధికారుల అవగాహన....



**మెట్‌పల్లి, ఆగస్టు 5 (నినాదం):** మెట్‌పల్లి మండలం వేంపేట్ గ్రామంలో బుధవారం జీపీడీపీ (గ్రామ పంచాయతీ అభి వృద్ధి ప్రణాళిక) గ్రామస భను ఘనంగా నిర్వహిం చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ సమావేశానికి మండల ఎంపీడీవో, మెట్‌పల్లి ఎస్సై కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏఈఓ మమత, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ వైద్యులు డా. నాగార్జున ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ మహిళలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. జలసిరి కార్యక్రమం, గ్రామ పరిశుభ్రత, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి నిర్వహించే విధానంపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎస్సై కిరణ్ కుమార్ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి సమర్థ వినియోగం వల్ల నేరాల నియంత్రణకు ఉపయోగపడుతుం దని తెలిపారు. వ్యవసాయ శాఖ ఏఈఓ మమత రైతులకు సాగు సంబంధిత సూచనలు అందించగా, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సేవలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ సహకరిస్తామని చెప్పారు. డా. నాగార్జున వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాకాల రాజు, ఉప సర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు చంద్రచారి, దశకంఠ రాజు, జిల్లా శ్రీనివాస్ యాదవ్, నల్ల రాజశేఖర్ రెడ్డి, గోరుమంతుల రఘు, మగిడి శైలజ, బక్కిసోని బిరుకుల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనిస్తున్నారు

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- రూ.80 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**హనుమకొండ, ఆగస్టు 5 (నినాదం):** దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట దర్గా రోడ్ నిర్మాణంలో భాగంగా రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం శంకు స్థాపన చేశారు. అనంతరం దర్గా ఉత్సవాల సమయంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాజీపేట దర్గా రోడ్ సమస్య దశాబ్దాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. బోడగుట్ట, కడిపికొండ, ఇందిరానగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే వేలాది మంది ప్రజలు ఈ రహదారిపై ఆధారపడి ఉన్నారని, గతంలో ఈ సమస్యపై అనేక ధర్నాలు, ఆందోళనలు, పోలీసు పికెటింగ్‌లు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. దర్గా పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో సమస్యకు పరిష్కారం లభించడం సంతోషకరమని అన్నారు. నెల రోజుల్లో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆర్ఈపీ రోడ్ నుంచి బయటకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి సుమారు రూ.20 కోట్ల విలువైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు ఆయన తెలిపారు. ఆ ప్రతిపాదనలు ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, ఎంపీ డాక్టర్ కావ్యతో పాటు సంబంధిత మంత్రులతో కూడా ఈ అంశంపై చర్చించినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పనతో ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయితే అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాము తీసుకొచ్చిన అభివృద్ధి పనులపై కూడా నిరాధార ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. దర్గా రోడ్, కాజీపేట బస్టాండ్, రైల్వే ఓవర్ బ్రిడ్జి వంటి దశాబ్దాల సమస్యలను పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న పనుల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిని కూడా కొందరు కావాలనే అడ్డుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజల సంక్షేమం కంటే రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్న ఇలాంటి అభివృద్ధి నిరోధకులను ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. వరంగల్ నగరం అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, గత రెండున్నర సంవత్సరాల్లో అనేక కీలక సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ముప్పై సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్న ప్రభుత్వం పనితీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకునే శక్తులను ప్రజలు తిరస్కరించి, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ పెరగడం స్థానికంగా బీజేపీ,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పు ద్రోవ పటించే విధంగా వ్యవహరిసున్నారని ఆయన విమర్శించారు. అనంతరం ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన పోతురెడ్డి శివకుమార్ కుటుంబానికి విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ. 5 లక్షల ఆర్థిక పరిహార చెక్కును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాజీపేట దర్గా పీఠాధిపతి,రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా,మాజీ కార్పొరేటర్లు సర్తాజ్ బేగం,అబూబకర్,జక్కుల రవీందర్,డివిజన్ అధ్యక్షులు రవి, నాయకులు అంకుష్,మట్టెడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై గ్రామస్తులకు అవగాహన




**కోదాడ,ఆగస్టు 5(నినాదం):** అనంతగిరి మండలంలోని పాలవరం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం--కోదాడ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక అక్షరా స్యత, పొదుపు అలవాట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకింగ్ సేవల వినియోగం, డిజిటల్ లావాదేవీలు, పొదుపు ప్రాముఖ్యత, బీమా, పెన్షన్ పథకాలు, రుణాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్ర త్తలు, సైబర్ మోసాల నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం ఆర్థిక ప్రణాళికతో ముందుకు సాగాలని, ప్రభుత్వ, బ్యాంకుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని వక్తలు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టపల్లి నరేష్, ఉప సర్పంచ్ బెల్లంకొండ అంజయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మట్టపల్లి రామకోటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మట్టపల్లి శ్రీదేవి, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇస్రోలో ఉద్యోగం సాధించిన శ్రీనాథ్‌కు సన్మానం



**భూపాలపల్లి ఆగస్టు 5 ( నినాదం):** భూపాలపల్లి మండలం ఆజాంనగర్ గ్రామానికి చెందిన కోరవేణి శ్రీనాథ్ ఇస్రోలో ఎలక్ట్రికల్ విభాగానికి సంబంధించిన పోటీ పరీక్షల్లో విజయం సాధించాడు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ బుధవారం శ్రీనాద్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రవి పటేల్ బుధవారం శ్రీనాద్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. రవి పటేల్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష రంగంలో ఎన్నో అద్భుతమైన విజయాలు సాధిస్తూ, దేశ ప్రతిష్టతను ప్రపంచ స్థాయిలో చాటుతున్న ఇస్రో వంటి ప్రతిష్టాత్మక సంస్థలో శ్రీనాథ్ ఉద్యోగం సాధించడం అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు ప్రతిభతో ఇస్రోలో ఉద్యోగం సాధించడం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి జిల్లా, రాష్ట్రం,దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## అమ్మ పేరిట ప్రతిఒక్కరూ మొక్కను నాటాలి

ప్రిన్సిపాల్ వెంకటేషులు




**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం):** వాతావరణ సమతుల్యత పర్యావరణ పరిరక్షణ కొరకు అమ్మ పేరుమీద ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. వెంకటేశులు అన్నారు. బుధవారం కళాశాలలో అమ్మ పేరిట ఒక మొక్కను నాటే కార్యక్రమంలో భాగంగా సిటిఓ నాగు నాయక్ ఎన్సిసి విద్యార్థుల తో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు ఖాళీ ప్రదేశాలలో మొక్కలను నాటాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు పచ్చని వాతావరణం అందించాలని పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు అనంతరం మొక్కను నాటి నీరు పోశారు.

## ఘనంగా "పీపుల్స్ ఫిజియోథెరపీ" క్లినిక్ 10వ వార్షికోత్సవ వేడుకలు



**మిర్యాలగూడ, ఆగస్టు 5 (నినాదం):** పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న పీపుల్స్ ఫిజియోథెరపీ క్లినిక్ 10వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లినిక్ వ్యవస్థాపకులు డా. ఎస్. రాజేష్ (ఎం.పీ.టీ -- న్యూరో), సీనియర్ ఫిజియోథెరపిస్ట్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా వెన్నునొప్పి, మెడనొప్పి, కీళ్ల నొప్పులు, పక్షవాతం (స్ట్రోక్), నరాల సంబంధిత సమస్యలు, స్పోర్ట్స్ గాయాలు, శస్త్రచికిత్స అనంతర పునరావాసం వంటి అనేక సమస్యలకు ఆధునిక ఫిజియోథెరపీ చికిత్సలను అందిస్తూ, వేలాది మంది రోగులకు సేవలందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా క్లినిక్‌పై విశ్వాసం ఉంచి సహకరించిన రోగులు, వైద్యులు, శ్రేయోభిలాషులు మరియు ప్రజలకు డా. రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా నాణ్యమైన, ఆధునిక ఫిజియోథెరపీ సేవలను మరింత విస్తృతంగా అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బి. ప్రభుదాస్, డి. హరిబాబు, ఏ. చాంప్లా, కే. సుజాత, బి. తిరుపా, జి. మరియన్, ఎస్ఐ ఎస్. శ్రీనివాస్, కే. తిరుమలేశ్, ఎం.డి. శుభానాలీ, సి. హెచ్. లక్ష్మయ్య తదితరులు పాల్గొని, క్లినిక్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట

- గౌరాయిపల్లిలో పర్యటించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య
- అభివృద్ధి పనుల ప్రారంభం..
- ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష



**ఆలేరు, ఆగస్టు 5(నినాదం):** గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో బుధవారం ఆయన విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఉదయం గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహించిన అయిలయ్య ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులే నిజమైన సేవకులని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆలేరు నియోజకవర్గానికి అత్యధిక ఇళ్ల మంజూరు జరిగేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామాల్లో రహదారులు, తాగునీటి సౌకర్యం, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. తదుపరి గ్రామ చేనేత సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చేనేత రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, చేనేత కార్మికుల అభ్యున్నతికి అన్ని విధాలా అండగా నిలుస్తామని చెప్పారు. గౌరాయిపల్లి గ్రామంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అయిలయ్య తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలోని చెరువులను నీటితో నింపేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటోందని, గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గాన్ని తెలంగాణలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఆలేరు నియోజకవర్గానికి ప్రాధాన్యం కల్పించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే గండ్రను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు



**భూపాలపల్లి ఆగస్టు 5 (నినాదం) :** భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు అన్నారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో పట్టణ అధ్యక్షుడు దేవాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థాయిని మించి మాట్లాడుతున్నారు అని అన్నారు గతంలో వాళ్ల పార్టీ మాజీ ఎమ్మెల్యే పెట్రోల్ ట్యాంకర్లు అక్రమంగా కల్త్ర వ్యాపారం చేసి జైలుకు వెళ్లి రావడం కూడా జరిగింది భూములను కబ్జా చేసి వందల ఎకరాలు సంపాదించిన నాయకుడు వారి పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కావున ఇతర నాయకులు అలాంటి తప్పులు చేస్తారని మా పార్టీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అప్పం కిషన్ కురిమిళ్ళ శ్రీనివాసు సహదేవు దుర్గం రాధ కో ఆప్షన్ సభ్యులు హాఫీస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో పడకేసిన క్లోరోస్కోప్ కిట్లు.!

నాణ్యత లేని తాగునీరే ప్రజలకు దిక్కు
జ్వరాల బారిన పడుతున్న ప్రజలు
పట్టించుకోని అధికారులు



**హన్మకొండ ,ఆగస్టు5, (నినాదం):** మిషన్ భగీరథ జలాల నాణ్యతను పరీక్షించడంలో భాగంగా ప్రభుత్వం పంచాయతీలకు క్లోరోస్కోప్ కిట్లను అందించింది. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి రోజు ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు వీటి ఉపయోగ బాధ్యత పంచాయితీ కార్యదర్శుల పర్యవేక్షణతో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు నీటి నాణ్యత ను పరీక్షించాల్సిన బాధ్యత ఉంది. ఈ క్రమంలోనే ప్రతి పంచాయతీకి ఒక క్లోరోస్కోప్ కిట్టును పంపిణీ చేశారు. వీటి పనితీరు వాడే విధానంపై మిషన్ భగీరథ అధికారులు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా అవసరమే.కానీ కొన్ని చోట్ల నామమాత్రంగా వినియోగిస్తుండగా మరి కొన్నిగ్రామాల్లోనీ పంచాయతీలకు కిట్ల జాడ లేదనీ స్పష్టమౌతుంది. ఉన్న పంచాయితీలలో ఉపయోగం లేకుండా పోయాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రధానంగా తాగునీటి ట్యాంకులు, చేతిపంపులు బోరు బావులకు చెందిన నీటి నాణ్యత పరీక్షల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. నిబంధనల మేరకు క్లోరోస్కోప్ కిట్ తో ప్రతిరోజు ట్యాంకు వద్ద,ట్యాంకు నుంచి గ్రామానికి సరఫరా చేసే పైపులైన్ల మధ్యలో చివరి ఇండ్ల వద్ద మరోచోట మొత్తం మూడు చోట్ల రెండు చొప్పున ఆరు నీటి నమూనాలు స్వీకరించి పరీక్షించాల్సి ఉంటుంది. అందులో వచ్చిన ఫలితం ఆధారంగా తాగేందుకు నీరు పనికొస్తుందా లేదా అనేది నిర్ధారించాల్సి ఉంది. అయితే జిల్లాలో ఎక్కడ అమలు కావడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. ట్యాంకులు అపరిశుభ్రత పైపు లైన్ల లీకేజీలతో గ్రామాల్లో తాగునీరు కలుషిత మౌతుంది. తాగు నీటిని నేరుగా సరఫరా చేసే చోట నాణ్యత ఉండటం లేదు. నెలలో మూడు సార్లు ట్యాంకులు శుభ్రం చేయాల్సి ఉండగా ఎక్కడ పాటించడం లేదు. ప్రతిరోజు ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ కలిపిన తర్వాతే నీటిని సరఫరా చేయాలి. క్లోరోస్కోప్ కిట్ల వినియోగంలో మిషన్ భగీరథ, పంచాయితీ అధికారుల మధ్య సంబంధం లోపిస్తుందనే విమర్శలు కూడా లేకపోలేదు. కిట్లను వాడకపోవడంతో అందులోని రసాయనాలు, ద్రావణాలు కరిగిపోయి ఉపయోగం లేకుండా పోయాయని తెలుస్తుంది. నీటిని పరీక్షించిన తర్వాత లోపాన్ని గుర్తించి అధికారులకు సమాచారం ఇస్తే సరిచేసే అవకాశం ఉంది.

**హెచ్చుతగ్గులతో అనర్థాలు..**

నీటిలో క్లోరిన్ శాతం హెచ్చుతగ్గులతో అనర్థాలు ఎదురవుతున్నాయనీ ఆరోపణ వినవస్తున్నాయి. పదివేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకులు 45 గ్రాముల బ్లీచింగ్ పౌడర్ ను నీటిలో కలిపి సరఫరా చేయాలి. లీటర్ నీటిలో 0.2 మిల్లీ గ్రాముల నుంచి 1.5 మిల్లీగ్రాముల లోపు క్లోరిన్ ఉండాలి. భగీరథ జలాల శుద్ధి చేసిన తర్వాతే వదులుతున్న తాగు నీరు పైపైన్ లీకేజీలతో క్లోరిన్ శాతం పెరగడం,తగ్గడం జరుగుతుంది. వర్షాకాలం నేపథ్యంలో అతిసారం వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉందనీ పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 210 గ్రామపంచాయతీలకు క్లోరోస్కోప్ కిట్లను అందచేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా వర్షాకాలం నేపథ్యంలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు క్లోరోస్కోప్ కిట్లను ఉపయోగించి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## వివాదాలకు రాజీమార్గమే శాశ్వత పరిష్కారం

గ్రామాల్లో విస్తృత న్యాయ అవగాహన సదస్సులు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 5 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కొంపెల్లి, తండా, గొర్లవీడు, ఆన్ సాన్‌పల్లి గ్రామాల్లో మొబైల్ న్యాయ అవగాహన వ్యాన్ ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామీణ ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడంతో పాటు వివాదాలను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ మాట్లాడుతూ, కోర్టు కేసుల్లో చిక్కుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలు, న్యాయ సహాయం పొందలేని నిస్సహాయులు, కుటుంబ, సివిల్, ప్రామిసరీ నోట్ తదితర వివాదాల్లో ఉన్నవారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. అలాగే జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పిస్తూ, టోల్‌ఫ్రీ నంబర్ 15100 ద్వారా కూడా సేవలు పొందవచ్చని వివరించారు. సూపరింటెండెంట్ రఘురామ్ మాట్లాడుతూ, చిన్నచిన్న వివాదాలను కోర్టుల వరకు తీసుకెళ్లకుండా రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో సోదరభావంతో కలిసిమెలిసి జీవించడం వల్ల సామాజిక ఐక్యత బలోపేతమవుతుందని అన్నారు. కార్యక్రమంలో కొంపెల్లి సర్పంచ్ సదాలా శ్రీకాంత్, ఉపసర్పంచ్ మగ్గి శ్రీనివాస్, తండా సర్పంచ్ పాల్తీయా నిర్మల--సతీష్, ఉపసర్పంచ్ గుగులోత్ వాలు నాయక్, గొర్లవీడు సర్పంచ్ లావణ్య సాగర్ రెడ్డి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది అంబాల దేవేందర్, కె. వెంకటేష్, ఎం. రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి హక్కు తొలి సహజ టీకా

- ఐసీడీఎస్ ఆలేరు ప్రాజెక్టు కార్యాలయంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**ఆలేరు, ఆగస్టు 5(నినాదం):** తల్లిపాలే ప్రతి శిశువుకు తొలి హక్కు, సంపూర్ణ పోషకాహారం, తొలి సహజ టీకా అని ఐసీడీఎస్ ఆలేరు ప్రాజెక్టు సీడీపీఓ స్వరాజ్యం రేఖల పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం ఆలేరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో గర్భిణులు, బాలింతలు, వారి భర్తల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి శిశువుకు ప్రసవం జరిగిన తొలి గంటలోపే తల్లిపాలను ప్రారంభించడం అత్యంత కీలకమని చెప్పారు. పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) శిశువుకు తొలి సహజ టీకా వంటివని, ఇవి శిశువులో రోగనిరోధక శక్తిని పెంచి అనేక అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని వివరించారు. మొదటి ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని, ఈ కాలంలో నీరు, జంతుపాలు లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు. అనంతరం వయస్సుకు తగిన అనుబంధ పోషకాహారాన్ని ప్రారంభిస్తూ రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం వరకు తల్లిపాలను కొనసాగించడం శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఎంతో అవసరమన్నారు. తల్లిపాలు శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను అందించడమే కాకుండా మెదడు అభివృద్ధి, శారీరక ఎదుగుదల, రోగనిరోధక శక్తి పెంపునకు దోహదపడతాయని తెలిపారు. అలాగే తల్లులకు కూడా రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. తల్లి--శిశు మధ్య ఆప్యాయత, భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేయడంలో కూడా తల్లిపాల ప్రాధాన్యం ఎంతో ఉందన్నారు. ప్రతి కుటుంబం తల్లిపాలను ప్రోత్సహించే వాతావరణాన్ని కల్పించాలని, గర్భిణులు, బాలింతలకు కుటుంబ సభ్యులు అన్ని విధాలా సహకరించాలని పిలుపునిచ్చారు. తల్లిపాలే ప్రతి బిడ్డకు తొలి హక్కు, ప్రతి తల్లికి మద్దతు ఇవ్వడం కుటుంబం, సమాజం బాధ్యత. ఆరోగ్యవంతమైన, పోషకాహార లోపం లేని తెలంగాణ నిర్మాణానికి అందరూ కలిసి కృషి చేయాలి" అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. శిశువు పుట్టిన గంటలోపు తల్లిపాలు ప్రారంభించడం, తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వడం, అనంతరం అనుబంధ పోషకాహారంతో పాటు తల్లిపాలను కొనసాగించడం వంటి అంశాలను వివరించారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ ఎఫ్ హెచ్ ఎస్) గణాంకాల ప్రకారం, పుట్టిన గంటలోపు తల్లిపాలు ప్రారంభించే శాతం గత సర్వేతో పోలిస్తే పెరిగినప్పటికీ, తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు ఇచ్చే విషయంలో ఇంకా మరింత అవగాహన, కుటుంబ సహకారం అవసరమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు దివ్య, ఉమా రాణి, అండాలు, నజమున్నిసా, జ్యోతి, మనోహర, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ప్రతికంఠం రత్నం రాజు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ

- పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కర్

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 5 (నినాదం):** పోలీసు సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్, రాంకీ ఫౌండేషన్ అధ్యక్షుడు రామ్ రెడ్డి లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి.మధుకర్ స్వామి (డీసీపీ) సారథ్యంలో రాష్ట్ర పోలీసు శాఖలో సబ్-ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్, లైన్స్‌క్లబ్ ఆఫ్ గ్రీన్ ల్యాండ్స్ ఆఫ్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు అర్హులైన అభ్యర్థులు నేటినుండి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తులు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఫేస్‌బుక్ పేజీ, యూట్యూబ్ ఛానల్, టెలిగ్రామ్ గ్రూప్ లేదా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ లేదా లింక్ ద్వారా సమర్పించవచ్చన్నారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఆగస్టు 12వ తేదీ రాత్రి 9:00 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపిక కోసం ఆగస్టు 16వ తేదీ ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10 పరీక్షా కేంద్రాలలో అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభ్యర్థులకు వనపర్తి పరీక్షా కేంద్రంగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హత పరీక్షలో మెరిట్ ఆధారంగా ఎంపికైన 300 మంది అభ్యర్థులకు నాగర్‌కర్నూల్ జిల్లా వట్టెంలోని పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ క్యాంపస్‌లో పూర్తిగా ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ శిక్షణ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే పోలీసు నియామక ప్రక్రియలోని మెయిన్ పరీక్ష వరకు నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్-9542433427కు సంప్రదించాలని కోరారు.

## సైబర్ నేరాలకు అప్రమత్తతే అస్త్రం

మోసానికి 1930కు ఫిర్యాదు చేయండి
కేటీపీపీ ఉద్యోగులకు సైబర్‌పై సూచనలు
జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 5 (నినాదం):** డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు కొత్త రూపాల్లో విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పిలుపునిచ్చారు. భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనపూర్ మండలం చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు (కేటీపీపీ)లో "సురక్షా కా తిరంగా" కార్యక్రమం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన సైబర్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్, కేవైసీ అప్‌డేట్, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, లోన్ యాప్స్, క్రిప్టో కరెన్సీ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రత్యేక అప్రమత్తత అవసరమన్నారు. సైబర్ మోసానికి గురైన వెంటనే తొలి గంట (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమని, ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడం లేదా షషష.ఎఎఎవతీఎతీఱఅఎవ.స్త్రశీజ.ఱఅలో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. తక్షణ చర్యలతో మోసపోయిన నగదును నిలిపివేసి తిరిగి పొందే అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. లోన్ యాప్స్ ద్వారా రుణాలు తీసుకోవద్దని, బ్యాంకుల ద్వారానే రుణాలు పొందాలని, అధిక లాభాల పేరుతో పెట్టుబడులు పెట్టాలని ప్రలోభపెట్టే వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో ఇన్‌చార్జి సీఈ కోటేశ్వరరావు, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, ఘనపూర్ సీఐ కర్ణాకర్ రావు, కేటీపీపీ అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశే ఆసరాగా సైబర్ మోసగాళ్లు

**అప్రమత్తతే మన ఏకైక రక్షణ**

**కొమురం భీం జిల్లా ఎస్పీ నితిక పంత్**




**కాగజ్ నగర్, ఆగస్టు 5 (నినాదం ) :** కాగజ్‌నగర్ కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం కాగజ్‌నగర్‌లోని హెచ్‌ఆర్‌డీ భవనంలో సైబర్ జాగృత దివాస్ – సురక్షకా తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ ముఖ్య అతిథిగా హాజరై సైబర్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలొస్తాయనే ఆశతోనే చాలామంది సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు తెలంగాణలో రోజుకు రూ. 5 కోట్లు దేశవ్యాప్తంగా రూ. 70 కోట్ల వరకు ప్రజలు సైబర్ మోసాల వల్ల నష్టపోతున్నారని తెలిపారు .గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులు,ఏపీకే ఫైళ్లను ఓపెన్ చేయవద్దు. బ్యాంకింగ్ వివరాలు పాస్‌వర్డ్‌లు ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దు. సైబర్ నేరం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్ లైన్‌కు గానీ సమీప పోలీసు స్టేషన్‌లో గానీ ఫిర్యాదు చేయాలి అన్నారు. అనంతరం బాధితులు తమ అనుభవాలను పంచుకోగా, సైబర్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, సీఐలు ప్రేమ్‌కుమార్, కుమారస్వామి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రవీందర్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రూ.450 కోట్ల ఆరోపణలు అవాస్తవం..

# ఆధారాలతో నిరూపిస్తా

**తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై లీగల్ యాక్షన్**

**ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు హెచ్చరిక**



**మంచిర్యాల, ఆగస్టు 5 (నినాదం):** తనపై ఇటీవల వచ్చిన అవినీతి ఆరోపణలను మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తీవ్రంగా ఖండించారు. తనపై ప్రచారంలో ఉన్న కథనాలు పూర్తిగా అవాస్తవమని, రాజకీయ కుట్రలో భాగంగానే కొందరు ప్రజా ప్రతినిధులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిం చారు. తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, రూ. 450 కోట్ల రుణానికి సంబంధించిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు. 2009–10లో బ్యాంకు రుణం మంజూరైందని, ఆ తర్వాత కంపెనీ లావాదేవీలు, చెల్లింపులు, ఎన్‌పీఏ వివరాలన్నీ అధికారిక రికార్డుల్లో ఉన్నాయని తెలిపారు. నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేస్తే అన్ని ఆధారాలు సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో పదేళ్లు ప్రతిపక్షంలో ఉండి పార్టీ కోసం పోరాడానని, అధికారంలో ఉన్న సమయంలో కూడా సాండ్, ల్యాండ్ మాఫియాలకు పాల్పడలేదని చెప్పారు. తనపై అసత్య ప్రచారం చేస్తున్న వ్యక్తులు, పత్రికలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. మంత్రి పదవి చర్చకు వచ్చిన ప్రతిసారి తనపై ఇలాంటి ఆరోపణలు వస్తున్నాయని, తనపై వచ్చిన ప్రతి ఆరోపణపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమేనని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాలకు అడ్డుకట్ట వేయండి

**లక్షెట్టిపేట పోలీసింగ పై డీసీపీ సంతృప్తి**




**మంచిర్యాల, ఆగస్టు 5 (నినాదం):** జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌ను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న పరిపాలనా విధులు, కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, వివిధ రికార్డుల నిర్వహణ, నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. లక్షెట్టిపేట మీదుగా జాతీయ రహదారి వెళ్లే నేపథ్యంలో తరచూ చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీసీపీ ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో పెరుగుతున్న సివిల్ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులను చట్టబద్ధంగా, నిబంధనల మేరకు పరిష్కరించాలని తెలిపారు. భూ హక్కులకు సంబంధించిన వివాదాల్లో రెవెన్యూ శాఖ అధికారుల అభిప్రాయం తీసుకున్న అనంతరమే తదుపరి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో అత్యంత సున్నితంగా వ్యవహరించాలని, బాధితులకు తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ రిసెప్షన్‌లో ప్రజలకు పారదర్శకంగా, మరింత మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తనిఖీ అనంతరం లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ పనితీరుపై డీసీపీ సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని అభినందిస్తూ, ఇదే పనితీరును కొనసాగించాలని సూచించారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

**ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీసిటీ స్కాన్, ఎక్స్‌రే సమస్యలపై అసహనం.**

**రూ.25 కోట్ల క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభం**

**ఆసుపత్రిలో రికార్డుల పరిశీలన**





**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 05 (నినాదం):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించాలని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల తీరును సమీక్షించారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది పనితీరు, ఇతర సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. రోజురోజుకు రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ సిటీ స్కాన్ యంత్రం పనిచేయకపోవడం, ఎక్స్‌రే ఫిలింల కొరత ఉండడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యలను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సిటీ స్కాన్ మరమ్మతులు చేపట్టడంతో పాటు ఎక్స్‌రే ఫిలింల కొరత లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ. 25 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనం పూర్తయిందని, ప్రారంభోత్సవం అనంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. దీంతో జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు. ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌ను ఆదేశించారు. ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు రోగులతో ఆప్యాయంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్థానిక కౌన్సిలర్ గంజి రాజు, కౌన్సిలర్లు జింక సూరి, శ్రీరామోజు నరేష్, ఈశ్వర్, అర్జున్, విఠల్, సూరజ్, సాత్విక్, దీజేవీ జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, బీజేపీ నాయకులు జుట్టు దినేష్, జాప ప్రసాద్, కందుల హరీష్, అచ్యుత్ రావు, తో పాటు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ పైప్‌లైన్.. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

**మేయర్ మధుకర్**



**మంచిర్యాల, ఆగస్టు 5 (నినాదం):** భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ మరమ్మతు పనులు మంచిర్యాలలో యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. పట్టణ ప్రజలకు వీలైనంత త్వరగా తాగునీటిని అందించాలనే లక్ష్యంతో అధికారులు, సాంకేతిక సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తెలిపారు. గత నాలుగు రోజులుగా ఎలాంటి విరామం లేకుండా మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు. బుధవారం మేయర్ తో పాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు తూముల నరేష్, కార్పొరేటర్లు, మున్సి పల్ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి మరమ్మతు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన సూచనలు చేశారు. ఎక్కడా ఆలస్యం జరగకుండా అన్ని వనరులను వినియోగించి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహం కారణంగా పనులకు తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నప్పటికీ, ఆధునిక యంత్రాలు, ప్రత్యేక పరికరాలతో పైప్‌లైన్ మరమ్మతులను వేగవంతం చేస్తున్నామని మేయర్ తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ సిబ్బంది ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తిస్తున్నారని, పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా పునరుద్ధరణే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం పట్టణంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిచిపోవ డంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఈ సాయంత్రంలోగా నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటు న్నామని, ప్రజలు మరికొంత సమయం సహనం పాటించి మున్సిపల్ కార్పొరేషన్‌కు సహకరించాల ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యు లు, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, డీఈ రాజేందర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నవోదయ విద్య దేశానికి బలమైన పునాది

**ఎమ్మెల్సీ దండే విఠల్**






**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 5(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని జవహర్ నవోదయ విద్యాలయంలో 39వ నవోదయ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ దేశ నిర్మాణంలో నవోదయ విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్సీ దండే విఠల్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీజీఎస్ పిడిసిఎల్ నూతన ఎస్ఈఏ రమేష్

**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు05 ( నినాదం ):**
జిల్లాకు బదిలీపై వచ్చిన విద్యుత్ శాఖ (టిజిఎన్ పిడిసిఎల్) నూతన ఎస్ఈ ఎ. రమేష్ బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతగా పని చేసి శాఖకు జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఎస్ఈ ఎ. రమేష్ కు ఈ సందర్భంగా జిల్లా అధికారులు స్వాగతం పలికారు. శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఇక్కడ ఎస్ ఈ గా పనిచేసిన సుభాష్ అదిలాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు.






# ఎస్ఎస్‌పీ 1 గని.. అర్ధశతాబ్దపు అద్భుత ప్రస్థానానికి ముస్తాబు..!

**జీఎం శ్రీనివాస్**

**మంచిర్యాల, ఆగస్టు 5 (నినాదం):** శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ ఆర్పీ –1 భూగర్భ గని చరిత్రలో మరో అరుదైన ఘట్టానికి చేరువైంది. వేలాది మంది కార్మిక కుటుంబాల కు ఉపాధి, జీవనాధారాన్ని అందిస్తూ ఐదు దశాబ్దాలుగా సింగరేణి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఈ గని సెప్టెంబర్ 2తో 50 వసంతాలు పూర్తి చేసుకోనుంది. ఈ స్వర్ణోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు శ్రీరాం పూర్ ఏరియా యాజమాన్యం ఇప్పటికే ఏర్పా ట్లు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో బుధ వారం శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ గని ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని విభాగాల అధికారులతో కలిసి గని పరిసరాలను పరిశీలించిన ఆయన, గోల్డెన్ జూబ్లీ వేడుకలకు తగిన విధంగా గని ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ప్రతి కార్యక్రమం చారిత్రాత్మకంగా నిలిచేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. 1976 సెప్టెంబర్ 2న అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా ప్రారంభ మైన గని, సింగరేణి చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఉత్పత్తి, ఉత్పాదకతలో ఎన్నో రికార్డులు సృష్టించడమే కాకుండా, వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించి అనేక కుటుంబాల్లో వెలుగులు నింపింది. ఈ గని ఎదుగుదల వెనుక కార్మికుల కష్టం, అధికారుల సేవలు, వారి కుటుంబాల త్యాగం ఉందని జీఎం పేర్కొన్నారు. “ఒక భూగర్భ గని అర్ధశతాబ్దం పూర్తి చేసుకోవడం సాధారణ విషయం కాదు. ఇది సింగరేణి కుటుంబం మొత్తానికి గర్వకారణం. ప్రస్తుత ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, విశ్రాంత అధికారులు అందరూ ఒకే వేదికపై కలిసేలా గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం అని జీఎం తెలిపారు. ఎస్‌వోటూ జీఎం కృష్ణప్రసాద్, గ్రూప్ ఏజెంట్ రవికుమార్, ఆర్కె గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, ఏరియా ఇంజనీర్ సురేష్, మేనేజర్ ఆత్మారాం సహాని, డీజీఎంలు అనిల్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పింఛన్ డబ్బుల కోసం కన్నతండ్రినే కిరాతకంగా హత్య

**24 గంటల్లోనే నిందితుడి అరెస్ట్...**

**సుల్తానాబాద్ సీఐ పొన్న మనేని రంజిత్ రావు**




**సుల్తానాబాద్, ఆగస్టు 5 (నినాదం):**
సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని ఓదెల మండలం మడక గ్రామం లో రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి మేకల (వేపచెట్టు) మాధయ్య (70) హత్య కేసును పోలీ సులు వేగంగా ఛేదించారు. మద్యం కోసం డబ్బు లు ఇవ్వలేదన్న ఆగ్రహంతో సొంత తండ్రినే రాయి తో కొట్టి హత్య చేసిన చిన్న కుమారుడు వేపచెట్టు బాబురావు (36)ను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపర్చినట్లు సీఐ పి. రంజిత్‌రావు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, పిం ఛన్ డబ్బులు వై ద్య ఖర్చులకు వినియోగించడంతో తండ్రి వద్ద డబ్బులు లేవని చెప్పడం తో నిందితుడు ఆగ్రహిం చి ఇం ట్లో ఉన్న పెద్ద రాయితో తల, ఛాతీపై దాడి చేసి హత్య చేశాడు. అనంతరం తప్పించుకునేందుకు తన చేతిని తానే కోసుకుని ఆసుపత్రిలో చేరి పోలీసులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశాడు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అనంతరం మ డక బస్ స్టాప్ వద్దకు రాగా పోలీసులు అదుపు లోకి తీసుకుని జ్యుడీ షియల్ రిమాండ్‌కు తరలిం చారు. కేసును పొత్కపల్లి ఎస్ఐ సనత్‌కుమార్ నమోదు చేయగా, సీఐ రంజిత్‌రావు దర్యాప్తు చేపట్టారు.

# శివాలయంలో ఆధ్యాత్మిక శోభ..






**సుల్తానాబాద్, ఆగస్టు 5 (నినాదం):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ శివాలయం లో శ్రీ లలితా సహస్రనామ పారాయణ సహిత లక్ష కుంకుమార్చ న కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘ నంగా నిర్వహించారు. ఏడాది కాలంగా ప్రతి నెల ఒక మంగళవారం నిర్వహిస్తు న్న ఈ ఆధ్యాత్మిక మహో త్సవం విజయవంతంగా ఏడో నెలను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన మహి ళలు, శివాలయ నిత్య భక్తబృందం పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లలితా సహస్రనామ పారాయణంతో పాటు కుంకుమార్చన నిర్వ హించారు. లోకకళ్యా ణం, రాష్ట్రందేశం సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, ప్రజల కష్టాలు, ఈతి బాధలు తొలగిపోవాలని ప్రత్యేక సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు ఆలయ అర్చకులు వల్లకొండ మఠం రమేష్ తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనే మహిళలకు ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం, ఐశ్వర్యం, అభివృద్ధి కలుగుతాయని, తద్వారా సమాజంలో శాంతి, సుభిక్షం నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ పారా యణ సహిత లక్ష కుంకుమార్చన కార్యక్రమం వచ్చే ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని వెల్లడిం చారు. కార్యక్రమానికి హాజరైన మహిళా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు అల్పా హారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అ ర్చకులు వల్లకొండ మఠం మహేష్, ధూపం శివ ప్రసాద్ (జగిత్యాల), ఆలయ నిత్య భక్తబృందం, సేవకులు, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

# సాగునీరు, ఎరువుల విషయంలో ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**అధిక యూరియా, డీఏపీ వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి..**

**రైతులకు శాస్త్రీయ సాగు విధానాలపై విస్తృత అవగాహన కల్పించాలి**

**ఎస్సారెస్పీ కాలువలకు వెంటనే బుష్ క్లియరెన్స్ పనులు చేపట్టాలి**

**మహారాష్ట్ర ప్రాజెక్టులు 80 శాతం నిండాయి**

**త్వరలోనే ఎస్సారెస్పీ కాలువల్లో నీటి విడుదల**



**సుల్తానాబాద్, ఆగస్టు 05 ( నినాదం ) :** రైతులకు సాగునీరు, ఎరువుల సరఫరా విషయం లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ విప్ శా సనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావే శం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడు తూ, రై తులు అవసరానికి మించి యూరియా, డీఏపీ ఎరువులను వినియోగించడం వల్ల భూముల సారవంతత క్రమంగా తగ్గిపోతుందని అన్నారు. గతంలో ఎకరానికి అర బస్తా యూరి యా కూడా వినియోగించేవారు కాదని, ప్రస్తుతం అధిక ది గుబడుల ఆశతో విచక్షణారహితంగా ఎరువులు వాడడం భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తుందని తెలిపారు. గ్రామాల్లో సర్పంచులు, వ్యవసాయ అధికారులు రైతు లకు సమతుల్య ఎరువుల వినియోగం, భూసార పరిరక్షణపై వి స్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

**సేంద్రియ వ్యవసాయం – శాస్త్రీయ సాగుకు ప్రాధాన్యం...**

సేంద్రియ వ్యవసాయ పద్ధతులను రైతులు మ రింతగా అనుసరించాలని ప్రభుత్వ విప్ కోరారు. రైతు వేదికల ద్వారా ఆధునిక సాగు విధానాలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, శాస్త్రీయ వ్యవసా య పద్ధతులపై వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిరం తరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత యాసంగి సీజన్‌లో యాప్ ఆధా రిత యూరియా సరఫరా విధానం అమలు చే యడంతో ఎరువుల వినియోగం క్రమబద్ధీకరించబడిందని, భూముల సారం మెరుగుపడి ఎకరా నికి 30 నుంచి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి న మోదైందని గుర్తు చేశారు.

**త్వరలోనే కాలువల్లో నీటి విడుదల...**

ప్రస్తుతం కరువు పరిస్థితులు ఉన్నప్పటికీ ఎస్సా రెస్పీకి నీరు క్రమంగా చేరుతోందని తెలిపారు. మ హారాష్ట్రలోని ప్రాజెక్టులు ఇప్పటికే 80 శాతానికి పైగా నిండాయని, తెలంగాణకు సాగునీటి విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే ఎస్సారెస్పీ కాలువల్లో నీటి విడుదల జరిగేలా చర్యలు తీసు కుంటామని, ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందేలా తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**కాలువల బుష్ క్లియరెన్స్ వెంటనే పూర్తి చేయాలి..**

ఎస్సారెస్పీ ప్రధాన, ఉప కాలువల్లో నీటి ప్రవాహాని కి ఆటంకం లేకుండా అన్ని కాలువలకు వెంటనే బుష్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటి విడుదలకు ముందే కాలువలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు.

**రైతులకు ఎల్లప్పుడూ ప్రభుత్వం అండగా ఉంటుంది..**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడ టం ప్రభుత్వ బాధ్యత అని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సలహాలు, సేవలు అందించాలని సూచించారు.

ఇటీవల కురుస్తున్న వర్షాలతో పాటు గతంలో కాలువల ద్వారా చెరువులు నింపడం వల్ల భూ గర్భ జలాల పరిస్థితి మెరుగుపడిందని తెలిపారు. రాబోయే యాసంగి సీజన్‌కు కూడా సమృద్ధిగా సాగునీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చే శారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఎస్సారెస్పీ ప్రధాన, ఉప కాలువల్లో నీటి ప్రవాహా నికి ఎలాంటి ఆటంకాలు లేకుండా వెంటనే బుష్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాలువల శుభ్రత పనులపై సాగునీటి శాఖ అధికారులతో తక్షణమే సమన్వయ సమా వేశం నిర్వహించి, పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. నీటి విడుదలకు ముందే అన్ని కాలువలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి రైతులకు సాగునీరు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటే వెం టనే వాటిని మార్చాలని, రైతులు, గృహ విని యోగదారులు, పరిశ్రమలకు నాణ్యమైన, నిరం తరాయ విద్యుత్ సరఫరా అందేలా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, ఎం పీడీవో దివ్య దర్శన్ రావు, తహసిల్దార్ బషీరు ద్దీన్, డి.ఎల్.పి. ఓ.దేవకీదేవి, మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, మురళీధర్ రావు, భాస్కర్ రెడ్డి, సర్పంచుల మండల ఫోరం అధ్య క్షుడు నామని రాజిరెడ్డి, మండల స్థాయి అధి కారులు సంబంధిత శాఖల అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

# బుజ్జగింపు దావత్...
# అసంతృప్తి ఫైట్

బుజ్జగింపు దావత్‌లో ప్రజాప్రతినిధుల తన్నులాట ఘటన స్థానికంగా చర్చానీయాంశమైంది.ముఖ్యంగా అక్కడి సోషల్ మీడియా వేదికలపై పొట్టు పొట్టు చక్కర్లు కొట్టింది. ఆ దావత్ అసలు ఉద్దేశ్యం గంగపాలయ్యింది.

## తన్నుకున్న ఇద్దరు ప్రజాప్రతినిధులు



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 5 (నినాదం):**
పెద్దపల్లి జిల్లాలోని ఓ స్థానిక సంస్థకు చెందిన ముఖ్య ప్రతినిధి సహచర ప్రతినిధులందరికీ బుధవారం బసంత్ నగర్ సమీపంలోని ఓ ఆలయం వద్ద ఓ బుజ్జగింపు దావత్ ఏర్పాటు చేసాడు. దానికి ఎవరి దిష్టీ తగలకుండా సంబంధిత వ్యక్తులను సైతం ఆహ్వానించాడు. మొత్తానికి వాళ్లొకచోట వీళ్లొక చోటా చక్కగాదావత్ అయితే చేసుకున్నారు. ఇక్కడి వరకు బానే ఉన్నా చివరికి ఏమైందో గానీ అందులోని ఇద్దరు ప్రజాప్రతినిధులు తన్నులాటకు దిగారు. కాగా పక్కనేఉన్నకొందరు ఆ ఇద్దరినీ నిలు వరించటంతో మొత్తానికి గొడవసద్దుమనిగింది. ఆపై ఎటు వాళ్లు అటు జారుకున్నారట.

### అన్నీ అన్నకే అయితే మన సంగతేంటి?

ఎన్నికల కోసం చేసిన ఖర్చులు, అప్పులు, వడ్డీల భారం కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని,తమ పరిధిలోని ఫలాలు సైతం అన్నే తింటే మరి తమసంగతేంటని కొందరు ప్రజాప్రతి నిధులు సన్నిహితుల వద్ద తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ప్రచారం ఉంది. ఆనోటా ఈనోటా విషయం అక్కడి ముఖ్య ప్రజాప్రతినిధి దృష్టికి వెళ్లటంతో అక్కడి ఆస్థాన శిష్యున్ని ఆదేశించాడట. దాంతో అన్న ఆదేశాలమేరకు అసంతృప్తవాదుల బాస్ ఈ దావత్ ప్లాన్ చేసాడట. కాగా చివరిదాకా సవ్యంగా సాగిన దావత్ చివరకు తన్నులాటతో ముగిసేసరికి వేసుకున్న ప్లాన్ గురుశిష్యుల్లో వాచారాన్ని మిగిల్చినట్లయింది. ఏది ఏమైనా ఈ పరిణామాల నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత గెలిచిన సభ్యుల మధ్య నెలకొన్న ఈ అసంతృప్తి, అంతర్గత విభేదాలు అక్కడి రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.



## టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండగ

### ముఖ్య అతిధిగా పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 5 (నినాదం) :**
జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనమెత్తి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ప్రతి ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ పాల్గొని భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో సందడి చేశారు. అనంతరం టీఎన్జీవోస్ ప్రతినిధులు మహేష్ కుమార్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, శేఖర్ గౌడ్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, రామకృష్ణ, దయాకర్ గౌడ్, టీఎన్జీవోస్ అధ్యక్షులు సుమన్ కుమార్, కార్యదర్శి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు,టీఎన్జీవో ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన పెంచాలి


### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపిఎస్

**హన్మకొండ, ఆగస్టు 5, (నినాదం):**
సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని వరంగల్ పోలీస్ కమినషర్ ఎన్.శ్వేత,ఐపిఎస్ సూచించారు. సురక్షా కా తిరంగా కార్యక్రమములో భాగంగా సెంట్రల్ పోలీసుల అధ్వర్యంలో బాల సముద్రంలోని కాళోజీ కళా క్షేత్రంలో సైబర్ నేరాలపై ప్రభుత్వ పాఠాశాల ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమములో సైబర్ విభాగం అధికారులు ముందుగా సైబర్ నేరగాళ్ళు నేరాలు పాల్పడే తీరుతో ఏవిధంగా అప్రమత్తంగా ఉండాలని వివరించడంతో పాటు పోలీస్ జాగృతి కళాబృందం సభ్యులు సంస్కృతి కార్యక్రమాల ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్నో సైబర్ నేరగాళ్ళు నేరాలకు పాల్పడుతూ ప్రజల





సొమ్మును దొచుకుంటున్నారన్నారు. ఇలాంటి సంఘటలు వింటున్న, ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన ఉన్నపటికీ ప్రజలు అత్యాశతో సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడి మోసపోతున్నారన్నారు. సెల్ ఫోన్ల వినియోగంలో గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లు, ఫోటోలపై క్లిక్ చేయడం చాలా ప్రమాదమని పేర్కొన్నారు. ప్రతి సెల్‌ఫోన్ వినియోగదారుడు తప్పని సరిగా ప్రైవెయిట్ సెట్టింగ్‌ల్లో మార్పు చేసుకోవడం శ్రేయస్కరమని. అలాగే పిల్లలకు ప్రైవెయిట్ లైఫ్, పబ్లిక్ లైఫ్‌ల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఎంతో మంది తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఫోటోలను సమాచారాన్ని సోషల్ మీడియాల ద్వారా పంచుకోవడంతో ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయనీ తెలిపారు. అనంతరం ఉపాధ్యాయుల చేత పోలీస్ అధికారులు సైబర్ నేరాలపై పట్ల అప్రమత్తంగా వుంటామంటూ ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన పోస్టర్లను పోలీస్ కమిషనర్ అవిష్కరించారు. కార్యక్రమములో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, విద్యాశాఖ సి.యం.ఓ సుమ, హన్మకొండ, సైబర్ క్రైమ్, ఎస్.బి ఎసిపిలు నర్సింహరావు, వెంకటరమణ, జాన్ నర్సింహులు, ఇన్స్‌స్పెక్టర్లు రజింత్, శివకుమార్, రవికుమార్,అశోక్, ప్రవీణ్ కుమార్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆదిపురుష్‌తో రామాయణను పోల్చవద్దు

**రామాయణ విజయం సాధించాలన్న మనోజ్**

బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. ఈ సినిమా ట్రైలర్ విడుదలైన నాటి నుంచి వార్తల్లో నిలుస్తోంది. గతంలో వచ్చిన 'ఆదిపురుష్'తో ఈ చిత్రాన్ని పోలుస్తూ కొందరు పోస్టులు పెడుతున్నారు. తాజాగా ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో 'ఆదిపురుష్' రచయిత మనోజ్ దీనిపై మాట్లాడారు. 'రామాయణ'లో రావణుడి పాత్ర పోషించిన యశ్‌పై ప్రశంసలు కురిపించారు. యశ్ చాలా మంచి నటుడు. అందులో ఎలాంటి సందేహం లేదు. మన భారతీయ ఇతిహాసాన్ని ప్రపంచ వేదికపైకి తీసుకెళ్లే ఏ సినిమాకైనా నా పూర్తి మద్దతు ఉంటుంది. 'రామాయణ' మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఈ చిత్రాన్ని 'ఆదిపురుష్'తో పోల్చొద్దు. అది ప్రేక్షకుల అంచనాలను అందుకోలేపోయింది. ఆ సినిమా కోసం ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడ్డారు. అయితే, 'ఆదిపురుష్' సంగీతం మంచి ఆదరణ సొంతం చేసుకుంది. ఇప్పుడు రామాయణ మ్యూజిక కూడా హిట్ కావడం నాకు చాలా ఆనందంగా ఉంది' అని మనోజ్ తెలిపారు. రణ్‌బీర్ కపూర్ రాముడిగా కనిపించనున్న రామాయణ చిత్రం రెండు భాగాలుగా రానుంది. ఇప్పటికే రెండో భాగం కూడా 50 శాతం షుటింగ్ పూర్తయినట్లు రణ్‌బీర్ తెలిపారు. రామాయణ లాంటి గొప్ప కథను 10 భాగాలు తీయొచ్చని రెండు భాగాల్లోనే నితీశ్ తివారీ అద్భుతంగా తెరకెక్కిస్తున్నారని ప్రశంసించారు. దీపావళికి ఈ సినిమా మొదటి భాగం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

NINADAM CINEMA

## సందీప్ కిషన్ సరికొత్త చిత్రం కరికాల

యంగ్ హీరో సందీప్ కిషన్ తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టను ప్రకటించారు. విభిన్న కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన, ఇప్పుడు పీరియాడిక యాక్షన్ జానర్‌లోకి అడుగుపెడుతున్నారు. తాజాగా 'కరికాల' అనే భారీ చిత్రాన్ని అధికారికంగా ప్రకటిస్తూ మేకర్స్ ఫస్ట్ లుక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారి సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇటీవలి కాలంలో పీరియాడిక కథలు, రాజుల చరిత్ర, యుద్ధ నేపథ్యంతో రూపొందుతున్న సినిమాలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. అదే తరహాలో ఇప్పుడు సందీప్ కిషన్ కూడా ఓ భారీ పీరియాడిక కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. 'శంబాల' చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. విడుదల చేసిన ఫస్ట్ లుక పోస్టర్‌లో సందీప్ కిషన్ శక్తివంతమైన యోధుడి పాత్రలో కనిపిస్తున్నారు. చేతిలో కత్తి పట్టుకుని గుర్రంపై యుద్ధానికి దూసుకెళ్తున్న ఆయన లుక ఆకట్టుకుంటోంది. పోస్టర్‌లో ఆయన పక్కనే ఓ సింహం కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యుద్ధభూమి వాతావరణం, భారీ విజువల్స్, పవర్‌ఫుల్ లుక సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. పోస్టర్‌ను బట్టి చూస్తే, ఇది కేవలం యాక్షన్ సినిమా మాత్రమే కాకుండా చారిత్రక నేపథ్యంతో కూడిన ఎమోషనల్ సాగా కూడా కావచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ప్రాజెక్టను రెండు భాగాలుగా తెరకెక్కించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. విడుదల



తేదీలను కూడా అధికారికంగా వెల్లడించారు. 'కరికాల చాప్టర్ 1' : 2027 జూలై 2, 'కరికాల చాప్టర్ 2' : 2027 అక్టోబర్ 28 అంటే కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే రెండు భాగాలను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేయడం విశేషం. ఇప్పటివరకు సందీప్ కిషన్ ఎక్కువగా యాక్షన్, థ్రిల్లర్, కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాల్లో కనిపించారు.


## ప్యారడైజ్‌తో పోటీ పడనున్న డోరతి మూవీ





న్యాచురల్ స్టార్ నాని హీరోగా, కయాదు లోహర్ హీరోయిన్‌గా మాస్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న భారీ చిత్రం 'ది ప్యారడైజ్'. 'దసరా' వంటి బ్లాకబేస్టర్ విజయం తర్వాత ఈ క్రేజీ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే, సరిగ్గా అదే తేదీన నానితో పోటీ పడేందుకు ఆయన 'దసరా' సహనటి కీర్తి సురేష్ సిద్ధమవుతుండటం ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపికగామారింది. ప్రముఖ కోలీవుడ్ దర్శకుడు కార్తీక సుబ్బరాజ్ తెరకెక్కిస్తున్న 'డోరతి' చిత్రంలో కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. సంగీత మాంత్రికుడు ఇళయరాజా సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ఇప్పటికే ప్రకటించింది. ప్రస్తుతానికి ఈ రిలీజ్ డేట్‌ను తమిళ వెర్షన్ కోసం లాక చేసినప్పటికీ, తెలుగులోనూ ఇదే తేదీకి వస్తే బాక్సాఫీస్ వద్ద నాని సినిమాతో కీర్తి సురేష్ నేరుగా పోటీ పడాల్సి వస్తుంది.

## విడుదలకు సిద్ధమవుతున్న కొరియన్ కనకరాజు





మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటించిన ఇండో-కొరియన్ హారర్ కామెడీ 'కొరియన్ కనకరాజు' విడుదలకు సిద్ధమైంది. దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కించిన ఈ చిత్రంలో రితికా నాయక హీరోయిన్‌గా నటించగా, ప్రముఖ కమెడియన్ సత్య కీలక పాత్ర పోషించారు. ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో సినిమా చూసిన వారి ఒపీనియన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తికరంగా మారాయి. ముఖ్యంగా కామెడీ, వరుణ్ తేజ్ నటన, థమన్ సంగీతం సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయని టాక వినిపిస్తోంది. 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్', 'ఎక్స్‌ప్రెస్ రాజా' వంటి విజయవంతమైన కామెడీ చిత్రాలను తెరకెక్కించిన మేర్లపాక గాంధీ, మరోసారి తన మార్క్ కామెడీని ఈ చిత్రంలో చూపించినట్లు సమాచారం. సినిమా తొలి భాగం నుంచి రెండో భాగం వరకు పలు కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాయని సెన్సార్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఇంటర్వెల్ ముందు, తర్వాత వచ్చే ఎపిసోడ్లు బాగా వర్కవుట్ అయ్యాయని అంటున్నారు. అలాగే వరుణ్ తేజ్, సత్య మధ్య వచ్చే కామెడీ ట్రాకతో పాటు బుల్లిరాజు పాత్ర చుట్టూ తిరిగే సన్నివేశాలు కూడా మంచి వినోదాన్ని అందిస్తాయని సమాచారం. సినిమాలో వరుణ్ తేజ్ రెండు విభిన్న కోణాలు ఉన్న పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. అనంతపురం జిల్లా పెనుగొండకు చెందిన సాధారణ యువకుడు కనకరాజు పాత్రలో ఒకవైపు కనిపిస్తే, మరోవైపు కొరియన్ గ్యాంగ్‌స్టర్ ఆత్మ ఆవహించిన తర్వాత పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్వంతో కనిపించనున్నారని టాక.ఈ రెండు పాత్రల మధ్య బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ, స్టైల్ పరంగా వరుణ్ తేజ్ మంచి వేరియేషన్ చూపించారని సినిమా చూసిన వారు చెబుతున్నారు.

## మిస్సింగ్ మేఘన.. ఫస్ట్ లుక్ విడుదల



రామ్ కార్తీక హీరోగా, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా సస్పెన్స్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రం 'మిస్సింగ్ మేఘన'. ఫస్ట్ కాపీ మూవీస్ మరియు కేడి అండ్ కో బ్యానర్లపై పంచుమర్తి నరేష్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి వాచస్పతి దర్శకత్వం వహిస్తున్నారు. గోపరాజు రమణ, వెంప కాశి, కౌశిక, మహిపాల్, రుచిత, నళిని, శ్రీనివాస్, అజీమ్, పండు తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక మరియు టైటిల్ రివీలింగ్ పోస్టర్ లాంచ్ కార్యక్రమం టాలీవుడ్ ప్రముఖ టెక్నీషియన్లు, సినీ ప్రముఖుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at RAHNUMA-E-DECCAN PRESS, H.No.12-2-837/A/3, Asifnagar, Hyderabad., Telangana-500028
Published at 6-3-439, Kisannagar, Karimnagar-505001(TS) Editor: B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787